


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

3-8-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 184, పేజీలు : 10+4 వెల : 6.50



పింగళి పేరిట పోస్టల్ స్టాంపు విడుదల 2లో

మంకీ పాక్స్‌కు త్వరలో వ్యాక్సిన్ 5లో




మంగళవారం సీఎం క్యాంపు కార్యాలయంలో పింగళి వెంకయ్య విగ్రహానికి నివాళి అర్పిస్తున్న సీఎం జగన్

## జాతీయ పతాక నిర్మాత పింగళి వెంకయ్యకు సిఎం జగన్ నివాళి

### 146వ జయంతి ఉత్సవాలను ప్రారంభించిన సిఎం

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** పింగళి వెంకయ్య జాతీయ పతాకాన్ని రూపొందించి తెలుగు ప్రజలంతా గర్వపడే విధంగా చేసారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి శ్లాఘించారు. తెలుగుబిడ్డగా అత్యున్నత భావజాలంతో దేశ సమగ్రత.సమైక్యతను సూచించే విధంగా పింగళి జాతీయ పతాకాన్ని తీర్చిదిద్దారన్నారు. వెంకయ్య దేశం ప్రజలందరు ఇది మా జెండా అని గర్వంగా చెప్పుకునే త్రివర్ణ కేతనానికి రూప కల్పన చేసారన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా సీఎం జగన్ క్యాంప్ కార్యాలయంలో భారత జాతీయపతాక నిర్మాత ≫2

## ప్రతి మండల కేంద్రంలో శాశ్వత సంచార న్యాయశాలలు

### భూవివాదాల పరిష్కారానికి సిఎం జగన్ సంచలన నిర్ణయం

### వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష ,సమగ్ర భూసర్వే పథకంపై సమీక్షను నిర్వహించిన సిఎం జగన్

### రీసర్వేలో సంతృప్తి చెందిన వారికి శాశ్వత భూహక్కు కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ కార్డు

### 2023 సెప్టెంబరు నెలాఖరు నాటికి సమగ్ర సర్వే పూర్తి




**విజయవాడ,ఆగస్టు 2ప్రభాతవార్తప్రతినిధి:** భూవివాదాల పరిష్కారం కోసం సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. సమగ్ర భూసర్వే సందర్భంలో ఎక్కడా చిన్న వివాదం తలెత్తకూడదనే ఉద్దేశంతో ప్రతి మండల కేంద్రంలో సంచార న్యాయశాలలు(మొబైల్ ట్రైబ్యునల్స్ )ను తక్షణం అమలులోకి తీసుకుని రావాలని అధికారులను ఆదేశించారు.వీటిని శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు.వైఎస్సాఆర్ జగనన్న శాశ్వత భూహక్కు,భూరక్ష ,సమగ్రభూసర్వే పథకంపై సమీక్షను నిర్వహించారు, ఈ సందర్భంగా సమగ్ర సర్వే పురోగతిపై అధికారుల నుంచి నివేదికలను సీఎం జగన్ తీసుకున్నారు.సర్వేకి సంబంధించి న్రపతి అంశానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.పైలెట్ ప్రాజెక్ట్ పూర్తి,సంచార న్యాయశాలలు,గ్రామాల సచివాలయాల్లోనే అందుబాటులో రిజిస్ట్రేషన్లు తదితరంశాలపై అధికారులనుంచి సమగ్ర సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలు పూర్తయిన సంచార న్యాయస్ధానాలుంటే భూవివాదాల పరిష్కారానికి వీలు చిక్కుతుందన్నారు.దీని వలన న్యాయపరంగా దక్కే హక్కులను వీలైనంత త్వరగా పొందేందుకు వీలు ఉంటుందన్నారు. సర్వే సందర్భంగా తలెత్తే వివాదాల్లో ప్రభుత్వపరమైనవి.వ్యక్తిగతమైన వాటిని వేరుగా గుర్తించాలన్నారు.సర్వేనంబర్ల జాబితాలో ఈ వివాదాలను స్పష్టంగా పేర్కోనాలన్నారు.దీని వల్ల కొనగోలుదారులకు ఈ భూమి లీగల్‌గా క్లియర్‌గా ఉందా? లేదా? అన్నది తెలుస్తోందన్నారు. సర్వే ప్రక్రియలో నాణ్యత అనే అంశం కీలకమన్నారు.వివాదాల పరిష్కారంలో కుడా అలాంటి క్వాలిటీతో కూడిన ప్రక్రియలన్ని ఉండాలన్నారు. సమగ్ర సర్వే థర్డ్ పార్టీ పర్యవేక్షణ ఉండాల్సిందేనన్నారు.దీని వలన పక్షపాతం,వివక్ష, అవినీతికి ఆస్కారం లేకుండా ఉంటుందన్నారు. సిబ్బందిలో జవాబుదారీ తనం కుడా వస్తోందన్నారు.సర్వేలో ఏరియల్ ఫ్లైయింగ్, డ్రోన్ ఫ్లైయింగ్ నెలవారీ లక్ష్యాలను పెంచాలన్నారు.ఈ సమావేశంలో అధికారులు మాట్లాడుతూ మొత్తంగా భూసర్వే కోసం 154 డ్రోన్లు సర్వేపనుల్లో వినియోగిస్తామన్నారు.ఇప్పటి వరకు సుమారు 1500లపైగా గ్రామాల్లో డ్రోన్ సర్వేపూర్తయినట్లు తెలిపారు,వర్షాకాలం వచ్చేనాటికి వీలైనంత మేర డ్రోన్ సర్వే నిర్వహించడానికి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.రెవెన్యూ విలేజీ చొప్పున సర్వే చేసుకుంటూ ముందుకు వెళ్తున్నట్లు వివరించారు.పైలెట్ ప్రాజెక్ట్ కింద చేపట్టిన 51 గ్రామాల్లో సర్వే పూర్తయిందని వివరించారు. ఇప్పటికే,మండలానికి ఒక గ్రామం చొప్పున ఈ 650 గ్రామాల్లో సర్వే పూర్తి చేసామన్నారు.తొలి దశలో ప్రతి జిల్లాలో ఒక గ్రామం చొప్పున 13 గ్రామాలు,తరువాత ప్రతి డివిజన్ 1 గ్రామం చొప్పున 51 గ్రామాలు ప్రతి మండలానికి ఒక గ్రామం చొప్పున 650 గ్రామాల్లో సర్వే ప్రక్రియ చేపట్టినట్లు వివరించారు.అన్ని గ్రామాలో డ్రోన్లతో సర్వే పూర్తి చేసామన్నారు.ఆ మేరకు ఛాయా చిత్రాలు సేకరించామన్నారు. వ్యవసాయ భూములు,ఆవాస ప్రాంతాలకు సంబంధించి 2693 ఛాయాచిత్రాలు తీసామన్నారు.ఏప్రిల్ 2023 నాటికి ఆ తరువాత ఈ దశలోనే రెండో విడతగా మండలానికి ఒకటి చొప్పున 650 గ్రామాల్లో సర్వే మొదలు పెట్టి వచ్చే ఏడాది జనవరి నాటికి పూర్తి చేస్తామన్నారు. మూడో దశ వచ్చే ఏడాది నవంబరులో మొదలు పెట్టి ఏప్రిల్ 23నాటికి పూర్తి ≫2



## 8 మంకీపాక్స్ కేసులు

### కేంద్రమంత్రి మాండవీయ

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** భారత్‌లో మంకీపాక్స్ కేసులు ఎనిమిదికి పెరిగాయి. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్సుక్ మాండవీయ గణాంకాలను పార్లమెంటులో ప్రకటించారు. మంకీపాక్స్ కట్టడికోసం జాతీయ స్థాయిలో ఒక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటుచేసామని, వ్యాక్సిన్లు, చికిత్సకు సంబంధించి ఈ టాస్క్‌ఫోర్స్ పర్యవేక్షిస్తుందని మాండవీయ తెలిపారు. రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి మాట్లాడుతూ ఈ వైరస్ కట్టడికి మరింతగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. టెస్టింగ్ కిట్లు, వ్యాక్సిన్ల అభివృద్ధికి భారీ స్థాయిలో కృషిచేస్తున్నట్లు తెలిపారు,. ఇప్పటివరకూ దేశంలో ఎనిమిదికేసులు వెలుగులోకి వచ్చాయని, వీటిలో ఐదు కేసుల్లో విదేశీ ప్రయాణాలుచేసినవి కూడా ఉన్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. భారతీయ వైద్యపరిశోధనమామండలి ఇటీవలే మంకీపాక్స్ వైరస్‌ను నిర్వీర్యం చేయవచ్చని ప్రకటించిందని, పరిశోధనా సంస్థల నుంచి ఆసక్తినికోరుతూ నోటిఫికేషన్ కూడా జారీ చేసినట్లు మంత్రి వివరించారు. వ్యాక్సిన్, చికిత్స కిట్ల తయారీ ఉత్పత్తిదారులనుంచి కూడా బిడ్లు ఆహ్వానించినట్లు తెలిపారు. దేశంలో మంకీపాక్స్‌కు వ్యాక్సిన్‌ను కూడా తయారీచేస్తున్నట్లు వివరించారు. ఎయిర్‌పోర్టు, పోర్టు ఆరోగ్యశాఖల అధికారులు మరింతగా నిఘా పెంచాలని, అంతర్జాతీయ ప్రయాణీకులు భారత్‌లోకి వచ్చేవారిని సమగ్ర తనిఖీలు చేయాలని సూచించినట్లు తెలిపారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ఆధ్వర్యంలో ఐసిఎంఆర్ ఒక ప్రయోగశాలను ఏర్పాటు చేస్తోందని, అనుమానిత కేసులను పరీక్షించేందుకు ఈల్యాబ్‌పని చేస్తుందన్నారు. వీటికి అదనంగా మరో 15 ఐసిఎంఆర్ విఆర్‌డిఎల్ లాబొరేటరీలు కూడా పనిచేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రాల్లో ఈకేసులను గుర్తించిన వెంటనే వాటి కట్టడికి చికిత్స పర్యవేక్షణకోసం కేంద్ర బృందాలను కూడా పంపిస్తున్నట్లుతెలిపారు. కొవిడ్ మహమ్మారిని ≫2



### కరోనా సమాచారం

| | |
|---|---|
| **ప్రపంచంలో** | |
| మొత్తం బాధితులు | 58.33 కోట్లు |
| మరణాలు | 64.22 లక్షలు |
| **దేశంలో** | |
| తాజా కేసులు | 13,734 |
| మరణాలు | 34 |
| **తెలంగాణలో** | |
| తాజా కేసులు | 1054 |
| మృతులు | 0 |

## ఎన్నికలకు ఎదురు సన్నాహం!

### పార్టీ బలోపేతంపై సిఎం జగన్ ఫోకస్

### అసంతృప్త నేతలతో పాటు నేతల మధ్య వర్గపోరుపై దృష్టి

### 4 నుంచి నియోజకవర్గాల వారీగా కార్యకర్తలతో సమావేశం

**ప్రభాతవార్త-విశాఖపట్నం:** సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు ఎప్పటికప్పుడు మారుపోతున్నాయి. మరోపక్క గడిచిన మూడేళ్ళ కాలంలో సంక్షేమం, అభివృద్ధి బాట పట్టించిన సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ బలోపేతంపై దృష్టిసారించారు. ఎన్నికలకు దాదాపు 22 నెలల సమయమున్నా.. రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ముందస్తుగా కూడా ఎన్నికలు జరిగే అవకాశమున్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో.. అత్యధిక సమయం పార్టీపై ఫోకస్ పెట్టాలనే యోచనలో సీఎం జగనో మ్రహన్‌రెడ్డి వున్నట్టు తెలుసో్ంది. నిత్యం పరిపాలనపరమైన అంశాలతో పాటు వివిధ శాఖల సమీక్షలతో బీజీబీజీగా వుండే జగన్... ఇక మీదుట పార్టీపై అత్యధిక సమయాన్ని వెచ్చించాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఇటీవల జరిగిన పార్టీ ప్లీనరీ తరువాత జగన్ మరింత దూకుడు పెంచినట్టు తెలుస్తోంది. ఓ పక్క అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పార్టీ కార్యక్రమాలపై కూడా పూర్తి స్థాయిలో దృష్టిసారించినట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకోవడమే ధ్యేయంగా ఆయన కార్యాచరణ రూపొందించినట్లు తెలుస్తోంది. ముందుగా పార్టీపరంగా వుండే లోటుపాట్లుపై ఆరా తీస్తూనే... పార్టీని మరింత బలోపేతం చేయడంపై ప్రధానంగా దృష్టిసారించినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు ప్రభుత్వం పరంగా సంక్షేమ కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో అందించడంపై దృష్టిసారించిన జగన్మోహన్‌రెడ్డి ఇకపై పార్టీపై దృష్టిసారిస్తూ... ఆయా జిల్లాల నేతలతో సమీక్షా సమావేశాలను నిర్వహిస్తూ, మరిన్ని సమీక్షలు చేయాలనే యోచనలో వున్నట్టు తెలుస్తోంది. వివిధ సంస్థలు జరిపే సర్వే నివేదికలతో పాటు ఇంటెలిజెన్సీ నివేదికలను సైతం పరిగణనలోకి తీసుకొని... పార్టీ బలోపేతం పలు నిర్ణయాలను తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. కీలకంగా వ్యవహరించే ముఖ్యనేతలతో నిత్యం సమీక్షలను నిర్వహిస్తూ... ఆ సమీక్షల్లో చర్చించిన అంశాలను ఎంతమేర కార్యరూపం దాల్చుతున్నాయనే అంశంపైన కూడా ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది. మరోపక్క వివిధ నియోజకవర్గాల్లో స్థానికంగా వుండే ప్రధాన సమస్యలపైన కూడా సీఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టిసారించినట్టు తెలుస్తోంది. ఏడాది లోపు పరిష్కరించే ఆయా ప్రధాన సమస్యలపై ప్రధానంగా దృష్టిసారిస్తున్నట్టు తెలుస్తోంది.

**ఎమ్మెల్యేలు, నేతల పనితీరుపై దృష్టి**

పార్టీ బలోపేతంలో భాగంగా కార్యకలాపాలతో పాటు నేతల పనితీరుపైన కూడా సీఎం జగన్మోహన్‌రెడ్డి డేగ కన్ను వేసినట్టు తెలుస్తోంది. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ఏ మేరకు క్షేత్రస్థాయికి వెళ్లాయో తెలుసుకోవడంతో పాటు ఇటీవల చేపట్టిన 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంపై స్పందన ఎలా వుందనే అంశంపై కూడా ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న ఈ కార్యక్రమంపై జిల్లాల వారీగా చేపడుతున్న ఈ కార్యక్రమం నివేదికలను తెప్పించుకుంటూ.. అయా ప్రాంతాల్లో జరుగుతున్న ఈ కార్యక్రమానికి స్పందన ఏ విధంగా వస్తున్నదనేది పరిశీలన చేస్తున్నట్టు తెలుస్తోంది. అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు క్షేత్ర స్థాయి ప్రజల చెంతకు వెళ్లి... ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వారికి వివరిస్తున్నారా? లేదా? అనేది కూడా ఎప్పటికప్పుడు ఆయన తెలుసుకుంటున్నట్టు తెలుస్తోంది. మొక్కుబడిగా 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొనే ఎమ్మెల్యేలకు ఇప్పటికే సుతిమెత్తగా హెచ్చరికలు జారీచేసిన ఆయన.. రానున్న వర్క్‌షాపు నిర్వహించే నాటికి ఆయా ఎమ్మెల్యేల పనితీరులో మార్పు ఏ మేర వచ్చిందనే అంశంపై ఆయన ఆరా తీస్తున్నట్టు తెలుసో్ంది.

**పలువురు నేతల మధ్య వర్గపోరుపై దృష్టి**

రానున్న సాధరణ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలోని కొన్ని నియోజకవర్గాల్లో కొందరు నేతల మధ్య వర్గపోరు కొనసాగుతోంది. వివిధ సర్వే నివేదికల ద్వారా వర్గపోరు కొనసాగిస్తున్న నేతలకు సంబంధించి వివరాలను సేకరిస్తూ... వారి మధ్య సయోధ్య కుదిర్చే ఏర్పాట్లుపైన కూడా సీఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టిసారించినట్టు తెలుస్తోంది. ఎన్నికల్లో 175 స్థానాల్లో ఘన విజయం సాధించాలంటే.. ముఖ్యంగా పార్టీని మరింత బలోపేతం చేయాల్సి వుంది. దీనిలో భాగంగా నేతల మధ్య ఉన్న విభేదాలను పరిష్కరిస్తూ... పార్టీ అసంతృప్తులపైన కూడా ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఓ పక్క పార్టీ అసంతృప్తులపై దృష్టిసారిస్తూ.. ఆ నేతలకు భరోసా కల్పిస్తూ.. పార్టీలో చురుకుగా వ్యవహరించే అంశంపై దృష్టిసారించినట్టు తెలుస్తోంది. వివిధ ఎన్నికల్లో పార్టీపరంగా వెన్నుపోటుపొడిచిన నేతల పట్ల అప్రమత్తంగా వుండాలని ఇప్పటికే ఆయా జిల్లాల ముఖ్యనేతలకు సీఎం జగన్మోహన్‌రెడ్డి సూచించినట్టు తెలుస్తోంది.

**4 నుంచి కార్యకర్తలతో జగన్ ముఖాముఖి**

ఈనెల 4వ తేదీ నుంచి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా 50 మంది కార్యకర్తలతో సమావేశం కావాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించారు. వాలంటరీ వ్యవస్థను తీసుకొచ్చి నేపథ్యంలో తమను పట్టించుకోవడం లేదనే యోచనలో కార్యకర్తలున్నారు. వీటితోపాటు ఆయా నియోజక ≫2



## బాగా తగ్గిన కరోనా కేసులు

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** భారత్‌లో కరోనా కేసులు ఒక్కసారిగా తగ్గుముఖం పట్టాయి. వ్యాక్సినేషన్‌తోపాటు కరోనా నిబంధనలు కఠినంగా అమలుచేయడంతో కేసులు తగ్గుతున్నట్లు కేంద్రం వెల్లడ ఇంచింది. గడచిన 24 గంటల్లో 13,734 మందికి వైరస్‌సోకి వారిలో 34 మంది చనిపోయారు. అయితే క్రియాశీలకేసులు కూడా 4197వరకూ నమోదయ్యాయి. దీనితో మొత్తం క్రియాశీలకేసులు 1,39,792కి చేరాయి. రికవరీలు గడచిన 24 గంటల్లో 17,897 మందివరకూ ఉన్నారు. మొత్తం రికవరీలు 4,33,83,787కాగా మొత్తంమృతులసంఖ్యకూడా 5,26,430కి చేరింది. రాష్ట్రాలవారీగాచూస్తే మహారాష్ట్రలో 830 మందికి సోకి ఒకరుచనిపోగా కేరళలో 1321 మందికిసోకి ఏడుగురుచనిపోయారు. కర్ణాటకలో 1287 మందికిసోకి ఇద్దరు చనిపోయారు. తమిళనాడులో 1359మందికిసోకితే ఉత్తరప్రదేశ్‌లో 324 మందికిసోకింది. పశ్చిమ బెంగాల్‌లో 436 మందికిసోకితే ఢిల్లీలో 822 మందికిసోకింది. ఒడిశాలో 797, రాజస్థాన్‌లో 298, గుజరాత్‌లో 606, ఛత్తీస్‌ఘర్‌లో 518, మధ్యప్రదేశ్‌లో 186, హర్యానాలో 600 మందికి కరోనా సోకినట్లు ఆయా రాష్ట్రప్రభు ≫2



మంగళవారం పింగళి వెంకయ్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

### గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** మన జాతీయ పతాకం స్వేచ్ఛా,స్వాతంత్ర్య భారత దేశ స్ఫూర్తికి పర్యాయపదంగా నిలిచిందని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు.అంతటి మహా గొప్ప పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య జాతి మరువలేని మహనీయులన్నారు. నిస్వార్ధ స్వాతంత్ర సమరయోధునిగా వెంకయ్య దేశం కోసం తన జీవితాన్ని అర్పించారన్నారు. సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో విజయవాడ సిద్ధార్ధ కళాశాల ఆవరణలో పింగళి వెంకయ్య 146వ జయంతి ఉత్సవాలు జరిగాయి,ఈ సందర్భంగా పింగళి వెంకయ్య చిత్రపటానికి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ నివాళి అర్పించారు. అనంతరం "జాతీయ సమైఖ్యతలో మువ్వన్నెల జెండా.భారతీయ భాషా సాహిత్యంలో త్రివర్ణ పతాక ప్రతిఫలనాలు" అనే అంశంపై నిర్వహించిన సదస్సులో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ మాట్లాడుతూ విజయవాడలో 1921 మార్చిలో విజయవాడలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో పింగళి వెంకయ్య ≫2

## అల్ జవహారి హతం

### అల్‌కాయిదా చీఫ్‌ను ఆరు నెలలు మాటువేసి మట్టుబెట్టిన అమెరికా

### ఇంటి బాల్కనీలో నిలబడిన జవహరిపై డ్రోన్‌లతో దాడి

### క్షిప ప్రయోగంతో హతమార్చినట్లు ప్రకటించిన బైడెన్

### లాడెన్ తర్వాత అల్‌కాయిదాకు నాయకత్వం వహించిన జవహరి



**కాబూల్,ఆగస్టు 2:** అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థ అల్‌ఖైదా చీఫ్ ఆయ్‌మన్ అల్‌జవహరిని అమెరికా సిఐఎ మాటువేసి మట్టుబెట్టింది. శనివారం రాత్రి 9.48 గంటలప్రాంతంలో అల్‌జవహరి కాబూల్‌లోని షేర్పూర్‌ప్రాంతంలో ఉన్న తన ఇంటి బాల్కనీలో నిలుచుని ఉన్న సమయంలోనే సిఐఎ దళాలు డ్రోన్లసాయంతో ఆతడినిమట్టుపెట్టాయి. ఆల్ జవహరి మినహా మరెవ్వరికీ ఎలాంటిప్రాణహాని లేకుండా సిఐఎ జాగ్రత్తలుతీసుకుంది. ఆరునెలలపాటు జవహరి రాకపోకలు, ఆనుపాన్లపై నిఘా ఉంచిన సిఐఎ చివరకు కాబూల్‌లోని షేర్పూర్‌ప్రాంతంలో ఉంటున్నట్లు గుర్తించి అమెరికాకు నివేదికలు ఇచ్చింది. 9/11 దాడుల వ్యూహకర్తలుగాశనివారం రాత్రి అమెరికా కాలమానం ప్రకారం 9.48 గంటలకు అల్‌ఖైదా జవహరిపై రెండు క్షిపణులతో దాడిచేసి హతమార్చినట్లు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ అధికారికంగా ప్రకటించారు. ఉన్న ఉగ్రనేతలను కట్టుదిట్టమైన ప్రణాళికలతో మట్టుబడెతున్న సిఐఎ తాజాగా అల్‌జవహరిని మట్టుబెట్టింది. అత్యంత భారీ రక్షణవలయంలో ఉన్నప్పటికీ ఒంటరిగా ఇంట్లోనే సిఐఎకు చిక్కన జవహిరిని మాటువేసి హతమార్చిందనే చెప్పాలి. బాల్కనీలోకి వచ్చి నిలబడిచూస్తున్నసమయంలో రహస్య ఆయుధంతో దాడిచేసింది. ఏంజరిగిందో కూడా తాలిబన్లు తెలుసుకునే సమయానికే అక్కడినుంచి డ్రోన్లు అదృశ్యం అయ్యాయి. ఈక్షణంకోసమే అమెరికా సుమారు 20 ఏళ్లనుంచి ఎదురుచూస్తోంది. బిన్‌లాడెన్‌ను మట్టుబెట్టిన 11 ఏళ్లకు జవహరినీ అంతమొందించింది. లాడెన్‌తర్వాత అల్‌ఖైదా పగ్గాలను జవహరీ స్వీకరించాడు. తర్వాత కొన్ని నెలలకు ఆతడి కుటుంబం మధ్యప్రాచ్యంలోని ఒక సురక్షితప్రాంతానికివెళ్లినట్లు సిఐఎ గుర్తించింది. కచ్చితంగా ప్రదేశం తెలియక పోవడంతో అప్పటినుంచి వేచిచూస్తోంది. 2020 లోనే జవహిరి అనారోగ్యంతో మరణించినట్లు ప్రచారం జరిగింది. అయితే తర్వాత 9/11 దాడు లకు 20 ఏళ్లపూర్తయిన సందర్భంగా జవహరి మాట్లాడే విడియోబయటకు రావడంతో నిఘా సంస్థలు మళ్లీ తమ దర్యాప్తు వేగంచేసాయి. జెరూసలెంను ఎట్టి పరిస్థితుల్లో యూదులకు దక్కనీయమని విడియోలో చెప్పాడు. అదే సమయంలో ట్విన్‌టవర్స్ దాడులను విడియోలో ప్రశంసించాడు. అయితే ఆ విడియో ఎక్కడినుంచి వచ్చిందో తెలుసుకోవడం చాలా కష్టం అయింది. ఆ తర్వాత ఏడునెలలకు అమెరికా నిఘా సంస్థలకు జవహరి ఆధారాలు లభించాయి. ఆతడు ఆతనిభార్య కుమార్తెలు ≫2



హైకోర్టు నూతన న్యాయమూర్తులుగా బాధ్యతలు స్వీకరించనున్న ఎవి రవీంద్రబాబు,డాక్టర్ విఆర్‌కె కృపాసాగర్,బండారు శ్యాంసుందర్, ఉటుకూరు శ్రీనివాస్, వరహచక్రవర్తి, మల్లిఖార్జునరావు, డి.వెంకటరమణ

## హైకోర్టుకు ఏడుగురు కొత్త జడ్జీలు

### కొలీజియం సిఫార్సులను ఆమోదించిన రాష్ట్రపతి

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టుకు కొత్తగా ఏడుగురు న్యాయమూర్తులను భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియ ≫2



పింగళి వెంకయ్య చిత్రపటాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

# అల్ జవహరి హాతం

కాబూల్‌లోని ఒకివనంలో ఉంటున్నట్లు కీలక సమాచారం లభించింది. ఆ ఇంట్లో ఉంటున్నది జవహరే అని నిర్ధారించిన తర్వాత ఆలాంటి ఇంటిమోడల్‌ను అమెరికాలోతయారుచేసారు. తర్వాత శ్వేతసౌధంలోని సిచ్యువేషన్‌రూమ్‌కు తీసుకొచ్చారు. ఆ ఇంటిపైద దాడిచేయాలని అప్పుడప్పుడు బాల్కనీలో కూర్చుంటాడని గుర్తించారు. ఆతడిపై దాడి సంబంధించిన ప్రణాళిక మొత్తం అత్యున్నత అధికారుల్లో అతితక్కువ మందికి మాత్రమే తెలుసు.గతనెల 31వ తేదీ కాబూల్‌లోని భవనంలో జవహరి ఒంటరిగా బాల్కనీలో నిలబడి ఉన్నాడు. బాల్కనీలో ఉన్నది ఆతడేనని ప్రత్యేక అధికారి నిర్ధారించారు. వెంటనే అమెరికా సిఐఏకు చెందిన డ్రోన్,రెండుహెల్‌ఫైర్ క్షిపణులను ప్రయోగించింది.ఆదాడిలోనే అల్‌జవహరి హతుడయ్యాడు.

**జవహరి ఒక్కడే లక్ష్యం...!:** దాడికి కొద్దిరోజులముందు బైడెన్ నిఘా సంస్థల కేబినెట్ అధికారులు సెక్యూరిటీ ఏజెన్సీలతో కీలక సమావేశాలునిర్వహించారు. కేవలం జవహరిని మాత్రమే టార్గెట్‌చేయాలని అమెరికా నిర్ణయించింది. మరెవ్వరికీ దాడిలో హాని జరక్కూడదని హెచ్చరించింది. జులై ఒకటవ తేదీ సిచ్యువేషన్‌రూమ్‌లో బైడెన్ ఈ ప్లాన్‌మొత్తం విన్నారు. ఆ తర్వాత గురువారం ఆపరేషన్‌కు తుది విడత అనుమతులు మంజూరుచేసారు. జవహరిపై మొత్తం 25 మిలియన్‌డాలర్ల రివార్డుకూడా ఉంది. అలాగే జవహరిని అంతంచేసేందుకు అవసరమైన ఆయుధం ఎంపికలోనూ జాగ్రత్తలుతీసుకున్నారు. భారీ పేలుళ్లు జరక్కుండా ప్రత్యేక హెల్‌ఫైర్ ఆర్9 ఎక్స్ మోడల్ క్షిపణిని ఎంపికచేసింది. వందపౌండ్ల బరువుండే క్షిపణిలో వార్‌హెడ్‌ప్రత్యేకించి ఉండదు. అత్యంతశక్తివంతమైన ఆరుబ్లేడులు ఉంటాయి. ప్రత్యేకించి పేలుడులేకుండా లక్ష్యాన్ని ఈ బ్లేళ్లు తునాతునకలుచేస్తాయి. ప్రస్తుతం జవహరిని ఈ బ్లేళ్లే ముక్కలుచేసాయని అంచనా. 2017లో తొలిసారిఈ ఆయుధం సీనియర్‌నాయకుడు అబూ ఖాకర్ అల్‌ఖయర్ తీవ్రసిపై వినియోగించారు. మస్జీ సిరియాలోని ఒకచోటులో కారులో వెళుతున్న సమయంలో కారుమధ్యభాగంలో మాత్రమే రంధ్రం ఉంది తర్వాతా మనిషి మట్టు బెట్టారు. 2019లో జమాల్ అల్ బద్వీనికి ఉగ్ర వాదినికూడా ఇదే ఆయుధంతో చంపేసారు. 2000వ సంవత్సరంలో అమెరికా నౌక యుఎస్ఎస్ కోలెపై బాంబింగ్‌చేసారు. వీటిని నింజా బాంబులుగాను ఫ్లయంగ్ జిన్సు అని పిలుస్తారు. ఒబామా హయాంలో సాధారణ పౌరులు మృతిచెందకుండా ఆపరేషన్లు నిర్వహించేందుకు వీటిని వృద్ధిచేసారు.

**అల్‌జవహరి నివాసం హక్కానీ నేతదే..!**

అల్‌ఖైదా అధినేత నివసిస్తున్న ప్రస్తుత కాబూల్ నివాసం హక్కానీ నెట్‌వర్క్ కీలకనేత సిరాజుద్దీన్ హక్కానీదని తేలింది. ఆఫ్ఘనిస్తాన్‌లో భారత్, అమెరికాలక్ష్యాలపై దాడుల్లో హక్కానీ నెట్‌వర్క్‌దే కీలకపాత్ర. ప్రస్తుతం సిరాజుద్దీన్ హక్కానీ తాలిబన్ ఇంటీరియర్ మంత్రిగాపనిచేస్తున్నారు. దాడిజరిగిన వెంటనే హక్కానీ నెట్‌వర్క్ సభ్యులు ఆ ప్రాంతాన్ని సీల్‌చేసారు. జవహరి కుటుంబసభ్యులను మరో ప్రాంతానికి తరలించారు. ప్రస్తుతం ఆ ఇంటిపైదాడి జరిగినప్రదేశాన్ని కవర్లతో కప్పేసారు. ఈ దాడి జరిగిన ఇల్లు ఆఫ్ఘనిస్తాన్‌లో అత్యంత భద్రతా పూరకమైన షేర్పూర్ ప్రాంతంలో ఉంది. ఇక్కడే తాలిబన్ కీలక నేతలందరూ నివసిస్తున్నారు.

# శాశ్వత సంచార న్యాయశాలలు

చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్న అధికారులు, నర్సీపట్నంలోనికి రుడా సంప్రదాయానికి సర్వే,అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సాఫ్ట్‌వేర్ శిక్షణ ఇచ్చినట్లు వివరించారు.ఇందులో ఇప్పటికే 51 గ్రామాలకు సంబంధించి సమగ్ర సమాచారం సేకరణ పూర్తవుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 17,461 రెవెన్యూ గ్రామాలు, 47,861 నివాసిత ప్రాంతాలు, 110పట్టణ, నగరాభివృద్ధి సంస్థల పరిధిలోని భూములు, స్థలాలు, ఇండ్ల సర్వేచేసి హద్దులు నిర్ణయించి యజమానులకు హక్కుపత్రాలు ఇవ్వాలనే దిశగా ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని చేపట్టిందని వివరించారు. మూడు దశలుగా రీసర్వేను 2023 నాటికి పూర్తిచేయాలని ప్రభుత్వం సంకల్పించామన్నారు.ఈసర్వే నిమిత్తం గ్రామ,వార్డు సచివాలయాల్లో నియమించిన దాదాపు 14 వేల మంది సర్వేయర్లకు సర్వే విధివిధానాలపై శిక్షణ ఇచ్చినట్లు వివరించారు. రీసర్వేలో భాగంగా ప్రతి గ్రామానికి ఇద్దరు సర్వేయర్లు, ఒక వీఆర్ఓ, ఒక వీఆర్ఏలతో కూడిన బృందాలను ఏర్పాటుచేశామన్నారు. రీసర్వేలో సంతృప్తి చెందిన వారికి శాశ్వత భూహక్కు కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ కార్డు జారీచేయటం జరుగుతుందన్నారు. ఆధార్ తరహాలోనే ఈకార్డుకు కూడా 14 నెంబర్లతో యూనిక్ ఐడెంటిఫికేషన్ సంఖ్యను కేటాయిస్తామన్నారు. ఈ కార్డులో యజమాని పేరు, ఫోటో, వారసుల వివరాలతోపాటు యు ఐడి నెంబర్‌తో పాటు భూమి కొలతలు, సరిహద్దులు అన్నీ పొందుపరుస్తామన్నారు. కాబట్టి కేంద్రం నుంచి ల్యాండ్ టైట్లింగ్ చట్టానికి ఆమోదం పొందేలా చూడాలన్నారు. ప్రతి గ్రామ సచివాలయంలో సబ్ రిజిస్ట్రార్‌ను అందుబాటులో ఉంచుతామన్నారు.

గ్రామాలు, ఆవాసాలు, పట్టణాలు, నగరాలతో కలిపి అటవీ ప్రాంతాలు మినహా 1.26 లక్షల చదరపు కిలోమీటర్ల మేర సర్వే, 17,460 గ్రామాల్లో సర్వే మొదటి విడతలో 5వేలు, రెండో విడతలో 6,500, మూడో విడతలో 5,500 గ్రామాల్లో సర్వే పట్టణాలు, నగరాల్లోని 3343.93 చదరపు కిలోమీటర్ల పరిధిలో సర్వే జరుగుతుందని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.26లక్షల కిలో మీటర్ల ఏరియా రాష్ట్రంలో 17,460 గ్రామాలు,47,861 ఆవాసాల (హ్యాబిటేషన్స్)కు సంబంధించి సమగ్ర సర్వేకు ప్రామాణిక యాజమాన్య విధానం(ఎస్ఓపీ)ని రూపొందించినట్లు అధికారులు ఇచ్చిన సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్ వెల్లడించారు.సమగ్ర భూసర్వే విషయంలో ఎటువంటి పొరపాట్లు చోటు చేసుకోకూడదన్నారు. ఇప్పటికి 600 గ్రామాల వరకు డ్రోన్‌తో సర్వే పూర్తి చేసామన్నారు.ఆ మేరకు ఛాయా చిత్రాలు సేకరించామన్నారు.సర్వే కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు. ఇందన శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సీఎస్ సమీర్‌శర్మ, ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు అజేయ్ కల్లాం, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జీ.సాయి ప్రసాద్, పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, రెవెన్యూశాఖ ఎస్ సీఎస్ రజత్ భార్గవ్, గ్రామ,వార్డు సచివాలయాల శాఖ ఎస్ఎస్ఎస్ అజయ్‌జైన్, భూవివాదాల పరిష్కారాలశాఖ కమిషనర్ సిద్దార్థ్ జైన్, సీసీఎల్ఏ కార్యదర్శి అహ్మద్‌బాబు, పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

స్వరాజ్య జెండా రూపకల్పన గావించి మహాత్మాగాంధీజీకి అందించారన్నారు.ఈ నెల 13వ తేది నుంచి 15వ తేది వరకు తిరంగాను ఇంటికి తీనుకుని వచ్చి ప్రతి నివాసంపైన పతాకావిష్కరణ చేయాలని ప్రధాని నరేంద్రమోదీ ఇచ్చిన పిలుపును ఆదరించాలన్నారు. ఇంటింట జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడమే పింగళి వెంకయ్యకు నిజమైన నివాళి అన్నారు.శాసన సభ మాజీ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్,ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు ఆర్.నరసాయమ్మ, సాహిత్య అకాడమీ ప్రతినిధులు శివారెడ్డి, డాక్టర్ కె.శ్రీనివాసరావు, రాజ్‌భవన్ సంయుక్త కార్యదర్శి సూర్య ప్రకాశ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హైకోర్టుకు ఏడుగురు కొత్త జడ్జీలు

అమరావతి,సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ నేతృత్వంలో జరిగిన సమావేశంలో ఏడుగురు న్యాయాధికారులకు పదోన్నతిని కల్పించి హైకోర్టు జడ్జీలుగా నియమించాలని నిర్ణయించారు. ఆ మేరకు కొలిజీయం రాష్ట్రపతికి సిఫార్సును పంపించారు.అందుకు రాష్ట్రపతి ద్రౌపది ఆమోదం తెలిపారు.కొలిజీయం పదోన్నతి కల్పించిన న్యాయాధికారుల్లో అడుసుమిల్లి వెంకట రవీంద్రబాబు, వక్కలగడ్డ రాధాకృష్ణ, కృపాసాగర్, బండారు శ్యాంసుందర్, ఊటుకూరు శ్రీనివాస్.బొప్పన వరాహ లక్ష్మీనరసింహ చక్రవర్తి,తల్లప్రగడ మల్లిఖార్జునరావు, దుప్పల వెంకటరమణలు ఉన్నారు. కొలిజీయం పంపిన సిఫార్సులను రాష్ట్రపతి ఆమోదించిన నేపథ్యంలో వారంతా ఏపీ హైకోర్టులో నూతన న్యాయమూర్తులుగా బాధ్యతలు స్వీకరించనున్నారు.


## బాగా తగ్గిన కరోనా కేసులు

త్రాలు ప్రకటించాయి. ఇక బీహార్‌లో 125, తెలంగాణలో 771, పంజాబ్‌లో 272, అస్సాంలో 508, జమ్ముకాశ్మీర్‌లో 397, ఉత్తరాఖండ్‌లో 275,జార్ఖండ్‌లో 140, హిమాచల్‌ప్రదేశ్‌లో 859, మిజోరామ్‌లో 337, త్రిపురలో 178మందికి కరోనాసోకింది. రోజువారి పాజిటివిటీరేటు 3.34 శాతంగా ఉంటే వారం ప్రాతిపదికనచూస్తే 4.79శాతంగా ఉంది. జాతీయ స్థాయిలో రికవరీరేటు 98.48శాతం కాగా మరణాలరేటు 1.20శాతంగా ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. దేశం మొత్తంగా ఇప్పటివరకూ 204.6 కోట్లమందికి కరోనా టీకాడోసులు వేసినట్లు కేంద్రం వెల్లడించింది.



# పింగళి పేరిట పోస్టల్‌స్టాంపు విడుదల

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** జాతీయ జెండా రూపకర్త, తెలుగుతేజం పింగళి వెంకయ్య జయంతి ఉత్సవాల సందర్భంగా ఢిల్లీలో ఘనంగా ఘర్‌ఘర్‌తిరంగా ఉత్సవ్ వేడుకలుజ.రిగాయి. ఈ సందర్భంగా జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్యకు ఈ కార్యక్రమంలో కేంద్రం నివాళి అర్పించింది. ఢిల్లీలోని ఇందిరాగాంధీ స్టేడియంలో మంగళవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో పింగళిపేరుతో పోస్టల్‌స్టాంపును విడుదలచేసారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలో ఈ స్టాంపును విడుదలచేయడంతోపాటు హార్‌ఘర్‌తిరంగా పాటను కూడా ఈసందర్భంగా ఇదే వేదికపై విడుదల చేసారు.



టెక్ మహీంద్ర ఎండీ.సీఈవో సీపీ గుర్నానికి జ్ఞాపిక అందజేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి

## సిఎం జగన్‌ను కలిసిన టెక్ మహీంద్ర ఎండీ.సీఈవో సీపీ గుర్నాని

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని టెక్ మహీంద్ర ఎండీ.సీఈవో సీపీ గుర్నాని మంగళవారం కలుసుకున్నారు.ఈ సందర్భంలో ముందుగా సీఎం జగన్మోహనరెడ్డిని టెక్ మహీంద్ర ఎండీ.సీఈవో సీపీ గుర్నాని సత్కరించారు.జ్ఞాపికను అందజేసారు.ఏపీ ప్రభుత్వం తరఫున టెక్ మహీంద్ర ఎండీ.సీఈవో సీపీ గుర్నానిని సీఎం జగన్ సన్మానించారు.రాష్ట్రంలో టెక్ మహీంద్ర పెట్టుబడులు.పారిశ్రామిక దిశలో రాష్ట్రానికి వచ్చే వారికి ప్రభుత్వం అందించే సహకారం తదితరఅంశాలను సీఎం జగన్ టెక్ మహీంద్ర ఎండీ.సీఈవో సీపీ గుర్నానికి వివరించారు.పెట్టుబడులు.స్థానికులకు ఉపాధి కల్పన తదితరంశాల్లో టెక్ మహీంద్ర ఏపీ సహకరిస్తోందని ఆ సంస్థ ఎండీ.సీఈవో సీపీ గుర్నాని స్పష్టం చేసారు.

# పింగళి వెంకయ్యకు సిఎం జగన్ నివాళి

పింగళి వెంకయ్య 146జయంతి ఉత్సవాలను ప్రారంభించారు.త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఆయన విగ్రహానికి ఘన నివాళిని అర్పించారు.పింగళి వెంకయ్య జీవిత చరిత్రపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ తిలకించారు.భారత సాంస్కృతిక శాఖ డైరెక్టర్ రేగుళ్ళ మల్లిఖార్జునరావు స్వయంగా చిత్రించిన పింగళి వెంకయ్య చిత్రపటాన్ని సీఎం జగన్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ విజయవాడ నగరంలో పింగళి వెంకయ్య జాతీయ పతాకాన్ని రూపొందించి స్వయంగా జాతిపిత మహాత్మాగాంధీకి అందించారన్నారు.ఆయన రూపొందించిన జాతీయ పతాకం మన దేశ ఖ్యాతిని విశ్వవిఖ్యాతం చేసిందన్నారు.తెలుగువారి దూరదృష్టికి, సంఘీభావతకు,సమన్వయతకు,సమైక్యతకు వెంకయ్య ఆలోచనా విధానం అద్దం పట్టిందన్నారు,ఆయన చేసిన సేవలను ఈ దేశం ఎన్నటికీ మరువదన్నారు,..ఆ మహనీయుని స్ఫూర్తికి నివాళి అని వ్యాఖ్యానించారు. తెలుగుబిడ్డగా వెంకయ్యను చరిత్ర ఎన్నటికీ మరువదన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్తు. అటవీ, పర్యావరణశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ప్రభుత్వ సలహాదారులు(ప్రజావ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ప్రభుత్వ కమ్యూనికేషన్స్ సలహాదారులు జీవీడీ కృష్ణమోహన్, శాసనమండలి తలశిల రఘురామ్, ఎంఎల్సీ మొండితోక అరుణ్‌కుమార్, చీఫ్ సెక్రటరీ డాక్టర్ సమీర్‌శర్మ, రెవెన్యూ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ,సమాచార శాఖ కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డి, సీఎంవో అధికారులు.పోలీసు అధికారులు పాల్గొన్నారు. ట్విటరు వేదికగాను ముఖ్యమంత్రి జగన్ స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలో వెంకయ్య పాత్రను కొనియాడారు.

## మంకీపాక్స్ కేసులు

నియంత్రించిన విధానంతో భారత్‌కు అనుభవం పెరిగిందని,మరే ఇతర వైరస్ వ్యాప్తిని అయినా ముందస్తు వ్యూహంతో కట్టడిచేయగలమని మాండవీయ తెలిపారు. మొట్టమొదటిమంకీపాక్స్ కేసు మేనెలలో గుర్తించారని, అప్పటినుంచే వైరస్ కట్టడికి కార్యాచరణ ప్రారంభించినట్లుతెలిపారు. కేరళలో జులై14వ తేదీ మంకీపాక్స్ కేసు వచ్చిందని, అంతకుముందు మే ఒకటవ తేదీ కూడా అన్ని రాష్ట్రాలకు మార్గదర్శకాలు జారీచేసిందన్నారు. మంకీపాక్స్ లక్షణాలు, వైరస్ ఉధృతిపై అవగాహన కల్పించినిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ వివరాలప్రకారం మొత్తం 18వేలకుపైగా మంకీపాక్స్ కేసులు ప్రపంచంలో ఉన్నాయని, మొత్తం 78 దేశాలకు ఈ వైరస్ విస్తరించిందని, గతనెల 27వ తేదీనాటికి ప్రపంచ వ్యాప్తంగా ఐదుగురు చనిపోయినట్లు వెల్లడించిన అంశాన్ని కేంద్ర మంత్రి స్పష్టం చేసారు.

## ఎన్నికలకు ఎదురు సన్నాహం!

వర్గాల ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు కూడా తమను పట్టించుకోవడం లేదంటూ కొందరు కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా తమ అభిప్రాయాలను బహిర్గతం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి నేరుగా కార్యకర్తలతో సమావేశం కావాలని నిర్ణయించిన అంశం తెలిసిందే. అయితే... ఆ 50 మంది కూడా ప్రస్తుత ఎమ్మెల్యే అనుచరులో లేదా సమన్వయకర్తలకు చెందిన అనుచరులకే అవకాశం వుంటుంది కానీ... పార్టీలో చిత్తుశుద్ధితో పనిచేసే కార్యకర్తలకు అవకాశముండదనే వాదన వినిపిస్తోంది. పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా పార్టీపై కార్యకర్తల మనోగతం తెలుసుకోవాలనే యోచనలో సీఎం వున్నట్టు తెలుస్తోంది. పట్టున్న కార్యకర్తలతో పాటు పార్టీ పట్ల చిత్తశుద్ధి వున్న కార్యకర్తలు, కష్టాల్లో వున్నప్పుడు పార్టీతో నడిచిన కార్యకర్తలతో సమావేశం కావాలని సీఎం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ కార్యకర్తల ఎంపికను కూడా ఆచితూచి చేపడు తున్నట్టు సమాచారం.

## మరో 2వేల కోట్ల అప్పు

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రిజర్వ్ బ్యాంకు దగ్గర సెక్యూరిటీ బాండ్లు వేలం వేసి రూ.రెండు వేల కోట్లు అప్పు తీసుకుంది.అందులో రూ.1000 కోట్లు 12 ఏళ్ళకు 7.72 శాతం వడ్డీకి తీసుకుంది.మరో రూ.1000 కోట్లు 20 ఏళ్ళకు 7.82శాతం వడ్డీకి రుణంగా తీసుకుంది.ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం గత మూడు నెలల్లో రూ.20వేల కోట్లు రుణంగా తీసుకుని వచ్చింది.ఇది అధిక మొత్తమేనని ఆర్ధిక నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు.ఈ ఏడాది ఎఫ్ఆర్‌బీఎం పరిధిలో ఏపీ ప్రభుత్వానికి ఇంకా రూ. 20వేల కోట్లు మాత్రమే బాండ్ల వేలం ద్వారా సమీకరించే అవకాశం ఉంది.ఇలా చేయడం వలన రాష్ట్ర ప్రభుత్వంపై అధికవడ్డీతో కూడిన రుణ భారం పెరుగుతుందని నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు.

**వారం - వర్జ్యం**

3-8-2022 బుధవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె ఆశ్లేష
షష్ఠి రా.1-42; హస్త మ.3-52
వర్జ్యం రా.11-49 ల 1-24
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

**వార్తాఫలం**

**మేషం:** శుభ వార్తలు వింటారు. నూతన వస్త్రాభరణాలు కొనుగోలు చేస్తారు.

**వృషభం:** అన్ని రంగాల్లోని వారికి బాగుంటుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**మిథునం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పెట్టుబడులు లాభిస్తాయి.

**కర్కాటకం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. నూతన వాహన యోగం.

**సింహం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. స్వగృహ ఆలోచనలు ఫలించే సూచన.

**కన్య:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యాంకు రుణాలు మంజూరు.

**తుల:** శత్రువులు మిత్రులవుతారు. వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

**వృశ్చికం:** వాక్చాతుర్యంతో ముఖ్యమైన పనులు చక్కబెట్టుకుంటారు.

**ధనుస్సు:** ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి. చర్చలు వాయిదా.

**మకరం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

**కుంభం:** సాహితీ మిత్రులను కలుసుకుంటారు. వృధా ఖర్చులుంటాయి.

**మీనం:** మొండి బకాయిలు వసూలు. వివాదాలకు దూరంగా ఉండటం మంచిది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



పింగళి వెంకయ్య చిత్రాల ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న సిఎం జగన్ తదితరులు

# తెలంగాణలో కొత్తగా 1054 పాజిటీవ్ కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు2:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ భారీగా పెరుగుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 1054 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,21,671పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 44,202మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,65,87,821మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,11,568మంది కోలుకోగా (98.77శాతం)మంగళవారం 795మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 5992కు చేరింది.మంగళవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 396 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో9,భద్రాద్రి కొత్తగూడెంలో6,జగిత్యాలలో5, జనగామ్‌లో17, జయశంకర్ భూపాలపల్లిలో3,జోగులాంబ గద్వాలలో9,కామారెడ్డిలో6, కరీంనగర్‌లో46, ఖమ్మంలో 35,కొమురంభీమ్ ఆసిఫాబాద్‌లో3,మహబూబ్‌నగర్‌లో24, మహబూబాబాద్‌లో26, మంచిర్యాలలో 31,మెదక్‌లో13,మేడ్చల్ మల్కాజిగిరిలో60,ములుగులో9,నాగర్‌కర్నూలులో7, నల్లగొండలో49, నారాయణ్‌పేటలో2,నిర్మల్‌లో1,నిజామాబాద్‌లో21,పెద్దపల్లిలో35, రాజన్నసిరిసిల్లలో36, రంగారెడ్డిలో60, సంగారెడ్డిలో29, సిద్దిపేటలో30,సూర్యపేటలో19,వికారాబాద్‌లో9,వనపర్తిలో3,వరంగల్ రూరల్‌లో8, హన్మకొండలో27, యాదాద్రి భువనగిరిలో20 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:02/08/22

DAY - SINGAM SERIES Dr No:146
1st Prize Rs.100000/- 352426
2nd Prize Rs.7000/- 30247
3rd Prize Rs.3500/-
06555 12471 20792 26411 72111
76378 78147 80311 84041 98883
4th Prize Rs.200/-
2919 4354 5395 5751 6209 6269 6854
7396 8901 9483
5th Prize Rs.100/-
0067 1869 3655 4367 4884 5991 6921
7897 8082 9496
6th Prize Rs.50/-
0106 1606 2736 4355 5828 7017 8315
0153 1610 2981 4361 5871 7127 8586
0160 1637 3017 4409 5909 7155 8960
0352 1684 3047 4478 5953 7234 8994
0454 1741 3114 4569 5983 7247 9081
0466 1776 3121 4677 6094 7259 9203
0515 1913 3177 4919 6135 7354 9270
0773 2015 3219 4974 6200 7487 9375
1006 2323 3227 5051 6294 7575 9524
1076 2337 3273 5223 6754 7693 9904
1116 2436 3391 5353 6830 7935
1143 2479 3423 5383 6849 7965
1211 2486 3788 5385 6851 8139
1292 2591 4145 5558 6909 8145
1493 2669 4245 5743 6977 8240

DAY - KUIL SERIES Dr No:146
1st Prize Rs.100000/- 967982
2nd Prize Rs.7000/- 71246
3rd Prize Rs.3500/-
01173 07444 10942 25397 39063
47139 49296 65783 80464 91421
4th Prize Rs.200/-
2806 3087 3316 4224 4296 5508 5750
6751 7142 8944
5th Prize Rs.100/-
0743 1683 2212 2441 2475 6837 6890
7656 8286 8903
6th Prize Rs.50/-
0045 2142 3876 5359 6409 7786 9471
0078 2611 4032 5401 6441 7993 9497
0177 2679 4070 5519 6505 8338 9515
0240 2702 4097 5521 6508 8410 9536
0485 2765 4178 5524 6595 8704 9600
0634 2839 4244 5656 6929 8750 9608
0643 2979 4387 5770 6930 8879 9623
0853 3036 4519 5780 7061 8910 9646
0904 3133 4646 5964 7108 8981 9854
0985 3190 4755 6046 7242 9004 9865
1170 3210 4942 6085 7277 9005
1239 3236 5047 6214 7362 9017
1250 3433 5189 6236 7413 9081
1798 3449 5228 6373 7458 9171
2045 3614 5294 6399 7543 9318

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:02/08/22

DAY - ROSA SERIES Dr No:146
1st Prize Rs.100000/- 162439
2nd Prize Rs.7000/- 58403
3rd Prize Rs.3500/-
14725 27773 35257 52598 54343
54804 57264 63340 64429 93271
4th Prize Rs.200/-
1103 1249 2809 3951 4669 6192 6423
7851 8813 9460
5th Prize Rs.100/-
1002 1234 1380 2136 2468 3895 4809
6260 8098 9161
6th Prize Rs.50/-
0005 1796 2992 4097 6018 7263 8605
0328 1851 3106 4495 6141 7437 8716
0532 1857 3199 4591 6302 7447 8868
0533 1957 3260 4642 6421 7552 8965
0556 2193 3274 4746 6435 7568 9089
0592 2445 3297 4796 6441 7583 9372
0621 2503 3308 5114 6449 7789 9374
0759 2563 3396 5130 6583 7890 9531
0919 2599 3417 5358 6629 7891 9598
1175 2635 3476 5709 6732 7972 9817
1226 2680 3563 5717 6757 7994
1486 2717 3640 5835 7026 8004
1540 2845 3647 5840 7076 8097
1591 2866 3931 5846 7124 8128
1679 2947 4053 5919 7194 8370

DAY - DEER SERIES Dr No:146
1st Prize Rs.100000/- 878753
2nd Prize Rs.7000/- 26875
3rd Prize Rs.3500/-
00077 08863 15624 22935 26802
27769 32764 79948 82858 96208
4th Prize Rs.200/-
0305 0426 1424 2012 4481 5200 5443
5687 8523 9284
5th Prize Rs.100/-
1287 3228 3368 3703 4194 4975 5414
5712 8588 8736
6th Prize Rs.50/-
0017 1331 3016 4376 6343 7707 9232
0168 1573 3068 4453 6377 7775 9256
0213 1605 3088 4659 6416 8009 9374
0333 1625 3139 4863 6485 8016 9450
0342 1629 3143 4986 6598 8068 9497
0600 1669 3167 5193 6717 8259 9744
0664 2039 3439 5244 6806 8277 9751
0781 2463 3547 5531 6904 8304 9808
0835 2605 3559 5592 7239 8378 9941
0937 2632 3646 5705 7246 8724 9983
0973 2665 3801 5731 7287 8859
1007 2689 3880 5976 7361 8916
1104 2696 4021 6007 7410 8973
1122 2913 4147 6245 7540 9060
1224 2920 4218 6248 7697 9177

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:02/08/22

DAY - THANGAM SERIES Dr No:146
1st Prize Rs.100000/- 525471
2nd Prize Rs.7000/- 62837
3rd Prize Rs.3500/-
08251 08942 11887 18830 19160
55835 68822 69813 85506 98542
4th Prize Rs.200/-
1215 1763 5254 5577 5906 6661 7758
7926 8528 8650
5th Prize Rs.100/-
0573 1158 2010 2058 3818 5277 6470
7315 8623 9713
6th Prize Rs.50/-
0073 1484 2522 3924 5788 7829 9327
0105 1676 2704 4022 5822 7902 9483
0125 1757 2791 4128 5885 7962 9500
0190 1773 2805 4322 5958 8073 9529
0248 1801 2817 4579 6131 8167 9625
0250 1975 2923 4663 6237 8182 9770
0391 2030 2935 4675 6271 8675 9856
0453 2068 2944 4854 6363 8714 9928
0715 2080 3077 4940 6558 8746 9929
0959 2113 3237 4960 6706 8790 9933
0965 2240 3280 5253 6760 8842
1123 2260 3314 5320 6786 8869
1316 2345 3335 5564 7335 9096
1327 2354 3694 5683 7612 9141
1358 2501 3834 5759 7685 9158

DAY - VAIRAM SERIES Dr No:5
1st Prize Rs.50000/- 759285
2nd Prize Rs.7000/- 03895
3rd Prize Rs.3500/-
12193 17955 46064 47225 52612
69420 75076 75284 82337 91795
4th Prize Rs.200/-
1023 1931 2448 3744 4558 5250 8532
8755 9196 9671
5th Prize Rs.100/-
0383 1784 2218 2418 3261 4872 4904
5890 5955 7261
6th Prize Rs.50/-
0044 1325 2971 4411 6238 7682 9243
0084 1392 3410 4422 6251 7729 9297
0091 1501 3534 4730 6268 7950 9353
0214 1718 3629 4789 6342 7968 9423
0289 1761 3660 4800 6525 8296 9580
0370 1791 3667 5430 6538 8529 9609
0570 1849 3714 5478 6863 8718 9622
0650 1885 3993 5515 6999 8727 9638
0661 2018 4060 5542 7063 8734 9733
0843 2190 4119 5569 7332 8821 9828
0967 2220 4207 5704 7399 8952
1089 2487 4279 5842 7481 8981
1198 2591 4335 6131 7503 9037
1235 2672 4377 6179 7588 9069
1247 2910 4384 6200 7601 9126

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:02/08/22

DAY - NALLANERAM SERIES Dr No:146
1st Prize Rs.50000/- 485137
2nd Prize Rs.7000/- 71178
3rd Prize Rs.3500/-
01437 02341 23076 41368 48065
50852 50973 78762 79996 95222
4th Prize Rs.200/-
0462 0805 1908 2933 3577 3785 3982
6223 7600 8219
5th Prize Rs.100/-
0863 2542 2687 2993 5612 6619 7173
8498 8862 9913
6th Prize Rs.50/-
0135 1329 2822 4943 6057 7482 8934
0141 1351 2959 5155 6157 7505 9238
0155 1536 3051 5323 6214 7587 9290
0191 1606 3149 5327 6274 7660 9348
0207 1646 3236 5406 6344 7669 9528
0244 1666 3386 5435 6481 7940 9538
0379 1812 3730 5491 6605 8069 9577
0389 1846 3833 5495 6631 8073 9587
0589 1965 4155 5568 6636 8201 9624
0593 2102 4656 5618 6974 8296 9696
0607 2301 4664 5657 7120 8425
0830 2426 4714 5695 7215 8601
1064 2539 4749 5809 7222 8764
1126 2588 4865 5815 7269 8840
1286 2731 4897 5978 7328 8876

DAY - MANI SERIES Dr No:5
1st Prize Rs.50000/- 568396
2nd Prize Rs.7000/- 14614
3rd Prize Rs.3500/-
17416 19459 19824 30360 44492
48776 76840 77510 87282 96670
4th Prize Rs.200/-
2371 2788 3702 4172 4282 4785 5130
6121 8233 9240
5th Prize Rs.100/-
1603 4298 4810 5321 5759 6063 6305
7027 8117 9244
6th Prize Rs.50/-
0089 1267 3033 4967 6227 7495 9215
0174 1384 3049 4973 6326 7658 9300
0372 1457 3179 5029 6340 7695 9400
0660 1913 3253 5064 6434 7704 9485
0663 1946 3254 5256 6624 7786 9505
0675 2117 3580 5270 6664 7855 9527
0689 2136 3844 5402 6781 7920 9657
0752 2228 3902 5574 6908 8028 9795
0894 2397 4089 5665 7074 8449 9807
0949 2451 4170 5866 7101 8501 9833
0976 2528 4227 5892 7139 8732
0998 2533 4288 5899 7146 8939
1099 2565 4684 5904 7160 9051
1159 2695 4832 5906 7439 9166
1202 2841 4932 6025 7462 9205

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:02/08/22

DAY - KUMARAN SERIES Dr No:146
1st Prize Rs.50000/- 546178
2nd Prize Rs.7000/- 32219
3rd Prize Rs.3500/-
05547 08848 12138 17665 29747
59786 74120 79198 79893 93948
4th Prize Rs.200/-
0317 1072 1383 1771 2296 4074 4098
6620 8514 9756
5th Prize Rs.100/-
1522 2702 3094 3314 4226 4490 5338
6138 6899 7415
6th Prize Rs.50/-
0010 0991 2974 5190 6093 7232 8879
0282 1048 3104 5222 6175 7275 9050
0285 1167 3249 5279 6207 7390 9174
0293 1312 3336 5426 6267 7603 9193
0303 1458 3417 5432 6311 7736 9214
0469 1577 3455 5512 6312 7846 9305
0518 1681 4034 5629 6331 8085 9652
0573 1682 4188 5644 6407 8304 9710
0574 1735 4329 5675 6649 8363 9835
0580 1821 4480 5754 6688 8373 9909
0625 2024 4528 5842 6707 8565
0653 2150 4666 5853 6973 8650
0676 2322 4716 5864 7133 8711
0763 2462 4804 6048 7167 8780
0890 2700 5056 6073 7207 8867

DAY - VISHNU SERIES Dr No:146
1st Prize Rs.50000/- 758284
2nd Prize Rs.7000/- 52389
3rd Prize Rs.3500/-
04138 11297 12790 33721 38081
45369 70095 71348 79730 88056
4th Prize Rs.200/-
0091 0285 0393 2156 2914 4818 5051
7263 8290 9697
5th Prize Rs.100/-
0143 1219 1913 3475 3853 4475 6196
6689 7513 8264
6th Prize Rs.50/-
0114 1346 2923 4358 6003 7101 9061
0123 1440 2988 4610 6061 7111 9084
0133 1509 3016 4661 6215 7426 9152
0160 1763 3246 4819 6241 7500 9199
0284 1807 3580 4858 6383 7631 9587
0445 1888 3581 4929 6539 7643 9715
0522 1931 3663 4953 6561 7674 9840
0640 1980 3680 5091 6581 7678 9875
0658 2015 3745 5217 6597 8211 9880
0947 2138 3792 5485 6613 8225 9984
1051 2239 3997 5601 6630 8360
1157 2412 4048 5644 6812 8477
1170 2494 4230 5647 6920 8626
1268 2810 4303 5688 6967 8659
1338 2838 4319 5719 7023 8920

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:02/08/22

SWARNALAXMI SERIES Dr No:146
1st Prize Rs.50000/- 153876
2nd Prize Rs.7000/- 75903
3rd Prize Rs.3500/-
18482 29447 31611 42349 42940
53534 64419 75341 86934 97725
4th Prize Rs.200/-
0248 0301 0375 0378 1530 2341 3477
4954 5172 5926
5th Prize Rs.100/-
1101 1640 2593 4464 5879 7475 7722
8879 8941 9398
6th Prize Rs.50/-
0061 1799 2976 4003 5018 7207 9148
0169 1889 3022 4018 5023 7215 9230
0285 2042 3118 4129 5859 7338 9306
0442 2055 3149 4164 5898 7416 9332
0444 2136 3367 4171 6154 7610 9334
0456 2247 3387 4567 6218 7858 9491
0460 2304 3570 4690 6429 7861 9654
0735 2421 3605 4763 6563 7877 9766
0813 2560 3667 4775 6625 8075 9828
0863 2687 3676 4826 6639 8195 9996
1013 2691 3710 4889 6719 8288
1068 2725 3759 4902 6792 8414
1493 2771 3806 4945 6868 8596
1656 2856 3825 4977 6966 8627
1702 2858 3854 5016 7087 8806

DAY - LION SERIES Dr No:5
1st Prize Rs.50000/- 241706
2nd Prize Rs.7000/- 63963
3rd Prize Rs.3500/-
17533 28607 39877 41516 52276
63452 74731 85120 85967 96460
4th Prize Rs.200/-
0982 1976 2887 3126 3444 4100 5805
7005 7483 9759
5th Prize Rs.100/-
0158 0264 1070 1830 2715 3326 4129
4348 6636 9545
6th Prize Rs.50/-
0122 1270 2885 4049 5635 7232 8683
0195 1506 2933 4097 5815 7426 8712
0216 1645 2934 4269 6049 7579 8766
0258 1693 3168 4287 6071 7793 8815
0639 1744 3242 4323 6136 7825 8987
0666 2085 3250 4600 6141 7986 9213
0682 2090 3395 4736 6458 8011 9485
0697 2278 3479 4841 6557 8018 9631
0768 2516 3558 4865 6607 8070 9682
0784 2535 3747 4889 6762 8175 9767
0868 2553 3822 4969 6836 8366
0967 2689 3928 5070 6983 8386
1137 2702 4016 5195 7012 8488
1202 2753 4022 5238 7024 8645
1262 2807 4035 5335 7115 8660



# 'స్వచ్ఛ తిరుమల'లక్ష్యం!

## బాలాజీనగర్‌లో చెత్తాచెదారం తొలగింపు

**తిరుమల,ఆగస్టు 2ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే అత్యంత సుందరమైన పవిత్ర క్షేత్రంగా, స్వచ్ఛతిరుమలగా పేరుగడించిన చోట మరింత స్వచ్ఛతను పాటించేలా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు స్థానికులు నివాసముండే ప్రాంతాన్ని పరిశుభ్రం చేశారు. శ్రమదానం పేరుతో మంగళవారం ఉదయం 6గంటల నుంచి 11గంటల వరకు ఏకంగా ఐదుగంటలపైగానే తిరుమల బాలాజీనగర్ ప్రాంతాన్ని స్వచ్ఛందంగా పరిశుభ్రం చేసి అక్కడ పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని, నిరుపయోగంగా పడివున్న వస్తువులును తొలగించారు. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి కార్యక్రమాన్ని అమలుచేశారు. ఇందుకు టిటిడిలోని ఆరోగ్యవిభాగం, పారిశుధ్యవిభాగంతోబాటు ఇంజనీరింగ్, స్థానికప్రజలు కూడా వాలంటరీగా ముందుకు కదిలారు. సుమారు 200మందితో తిరుమల బాలాజీనగర్ ప్రాంతాన్ని మరింత శుభ్రం చేశారు. నివాసముంటున్న ఇళ్ళ ముందు మురికికాలువల శుభ్రం, నిరుపయోగంగా ఇంటి పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం వస్తువులను తొలగించారు. వీటన్నిటినీ ఓ వాహనంలో వేసి తరలించారు. సాధారణంగా టిటిడిలో, తిరుమలలో విధులు నిర్వహించే అధికారులు ఎవరూ కూడా బాలాజీనగర్‌వైపు కన్నెత్తిచూడరు. ఒకవేళ ఏదేని కార్యక్రమాలకు హాజరైనా నామమాత్రంగా వెళ్ళిపోయేవారు. అయితే తాజా ఇఓ ధర్మారెడ్డి స్థానికులుంటున్న ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించారు. స్వచ్ఛతిరుమల లక్ష్యంగా బాలాజీనగర్‌లో ప్రతి ఇంటి ముందు శుభ్రం చేయించారు. బాలాజీనగర్ మరింత స్వచ్ఛతగా తయారైంది. ఈ కార్యక్రమంలో టిటిడి ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఆరోగ్యఅధికారిణి డాక్టర్ శ్రీదేవి, ఎస్టేట్‌విభాగం అధికారి మల్లిఖార్జున, విజిఓ బాలిరెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

# రాయలసీమలో సాగు,తాగునీటి ఉద్యమం

## బిజెపి నేత విష్ణువర్ధన్‌రెడ్డి



**తిరుమల, ఆగస్టు 2ప్రభాతవార్త ప్రతినిధి:** రాయలసీమ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సాగు, తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం త్వరలోనే ప్రజా ఉద్యమం చేపడతామని బిజెపి నేత విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. 75సంవత్సరాల స్వాతంత్ర్య వేడుకలను దేశవ్యాప్తంగా కేంద్రప్రభుత్వం నిర్వహిస్తోందని, రాష్ట్రంలో కూడా ప్రతి ఇంటిపై త్రివర్ణపతాక జెండా ఎగురవేయాలని కోరారు. ఇందుకు బిజెపి నేతలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. కేంద్రప్రభుత్వం తరహాలో రాష్ట్రప్రభు త్వం కూడా మహనీయుల చరిత్రను భావితరాలకు గుర్తుచేసేలా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అజాది కా అమృతోత్సవ్ పేరుతో ఉత్సవాలను జరుపు కుంటున్నామన్నారు. లోన్ యాప్‌కు వ్యతిరేకంగా రాష్ట్రప్రభుత్వం కఠిన చట్టాలను తీసుకురావాలని విష్ణువర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం ఆయన బిజెపి యువమోర్చా అధ్యక్షుడు తేజస్వి సూర్యతో కలసి తిరుమలకు చేరుకున్నారు. ఆలయంలో విఐపిబ్రేక్ సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకుముందు టిటిడిఇఓ ధర్మారెడ్డిని కలసి వీరు ఛత్రపతి శివాజీని అవమానపరచకుండా చూడాలని కోరారు.




# ప్రత్యేక రాకెట్ ప్రయోగ వీక్షణకు సందర్శకులకు అనుమతి

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 2 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి ఈ నెల 7న ఉదయం జరగనున్న ఎస్ఎస్ఎల్వీ రాకెట్ ప్రయోగ వీక్షణకు సందర్శకులకు అనుమతి ఇస్తున్నారు. ఇస్రో, షార్ అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభించారు. ఆ రోజు ఉదయం 9.18 గంటలకు షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో మొదటి రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఆజాది కీ అమృత్ మహోత్సవంలో భాగంగా 75 ఏళ్ల స్వాతంత్ర్య సంబరాల నడుమ ఈ రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. భారతీయ భూ పరిశీలన ఉపగ్రహం మైక్రో శాట్ 2ఎతో పాటు స్టుడెంట్ శాటిలైట్ ఆజాది శాట్‌ను కూడా అంతరిక్షంలోకి చేర్చనున్నారు. ఈ సందర్భంగా శ్రీహరికోటలో గార్డెన్ లాంచ్ యు గ్యాలరీ, స్పేస్ మ్యూజియంలను సిద్ధం చేస్తున్నారు. గార్డెన్‌లో పిల్లలు, పెద్దలు విహరించడానికి, అంతరిక్ష విజ్ఞానం గురించి తెలుసుకోవడానికి అవసరమైన ఫోటోలు, సమాచారం ఏర్పాట్లు చేస్తున్నారు. గత రాకెట్ ప్రయోగ సమయంలోనే వీక్షకులు తిలకించేందుకు లాంచ్ యు గ్యాలరీని సిద్ధం చేసిన షార్ అధికారులు ఇప్పుడు మరింత మందిని ఇక్కడికి రప్పించేలా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇస్రో చరిత్రలో మినీ రాకెట్ల నుంచి ఎస్ఎల్వీ, ఎఎస్ఎల్వీ, పీఎస్ఎల్వీ, జిఎస్ఎల్వీ, మార్క్3, ప్రస్తుత ఎస్ఎస్ఎల్వీ సిరీస్‌లకు సంబంధించిన రాకెట్ల నమూనాలు, వివిధ కీలక ఉపగ్రహాల ఛాయాచిత్రాలను స్పేస్ మ్యూజియంలో ఉంచుతున్నారు. భారతీయ అంతరిక్ష కార్యక్రమాల ప్రగతిని వివరిస్తూ ఆరు అంశాల మీద అవగాహన కల్పించే విధంగా స్పేస్ మ్యూజియంలో ఏర్పాటు చేస్తున్నారు. ఎక్కువ మందిని రాకెట్ ప్రయోగ వీక్షణ కోసం గ్యాలరీకి రప్పించి అక్కడ విసుగు లేకుండా కార్యక్రమాలు చేపడతారు. వీక్షకులకు అవసరమైనంత వినోద కార్యక్రమాలు, ఆహార సరఫరా కూడా సిద్ధమవుతున్నాయి.

# ద.మ.రైల్వే ట్రాఫిక్ అధికారులకు పదోన్నతులు..స్థాన చలనం

## విజయవాడ సీనియర్ డిఎస్ఓగా వెంకటేశ్వర్లుకుపదోన్నతి

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 2 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే ట్రాఫిక్ ట్రాన్స్‌పోర్టేషన్, వాణిజ్య విభాగాలలో వివిధ హోదాల్లో పనిచేస్తున్న పలువురు అధికారులకు పదోన్నతి కల్పించడంతోపాటు ఖాళీల ప్రాతిపదికన వారికి బదిలీలు చేస్తూ సంబంధిత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం విజయవాడ సీనియర్ డిఎస్ఓగా పనిచేస్తున్న పివిఎన్ రవికుమార్‌ను జోనల్ ప్రధాన కేంద్రాల్లో ట్రాఫిక్ విభాగం డిప్యూటీ సిఎస్ఓగా నియమించారు. ఆయన స్థానంలో ప్రస్తుతం గుంతకల్లు డిఓఎంగా సీనియర్‌స్కేల్‌లో పనిచేస్తున్న టి.వెంకటేశ్వర్లకు జెఎ గ్రేడ్ పదోన్నతి కల్పించి, విజయవాడ, సీనియర్ డిఎస్ఓగా బదిలీ చేశారు. జోనల్ వాణిజ్య విభాగంలో ఎస్‌సిఎంగా పనిచేస్తున్న జె.సుఖేష్‌దీపక్‌ను జెఎ గ్రేడ్ పదోన్నతి కల్పించి పాసింజర్ మార్కెటింగ్ విభాగం డిప్యూటీ, సిసిఎంగా సర్దుబాటు చేశారు.

# ప్రైవేటు బస్సు బోల్తా: ఆరుగురికి గాయాలు

**దొరవారిసత్రం, ఆగస్టు 2 ప్రభాతవార్త:** దొరవారిసత్రం మండలం కృష్ణాపురం గ్రామ సమీపంలో మంగళవారం జాతీయ రహదారిపై ప్రైవేటు బస్సు బోల్తా పడి ఆరుగురికి గాయాలయ్యాయి. స్థానికపోలీసుల కథనం మేరకు హైదరాబాద్ నుంచి చెన్నైకి వెళుతున్న షమసర్దార్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు లారీని ఓవర్ టేక్ చేస్తూ అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఆరుగురికి గాయాలయ్యాయి. బస్సులో 26 మంది ప్రయాణికులు ఉండగా, ఒక్కసారిగా అదుపుతప్పి ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో గాయపడిన ఆరుగురిని నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం చెన్నై, నెల్లూరులకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. నాయుడుపేట సీఐ సోమయ్య సంఘటన స్థలానికి చేరుకొని బోల్తా పడినబస్సును పరిశీలించారు. అనంతరం రోడ్డుకు అడ్డుగాపడి ఉన్న బస్సును క్రేన్ సహాయంతో తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.



# రైతుల అభ్యున్నతే ధ్యేయం కావాలి

## రాష్ట్ర హోంశాఖమంత్రి తానేటి వనిత

**కొవ్వూరు (నరసాపురం) - ప్రభాతవార్త:** రైతుల సంక్షేమం అభ్యున్నతితోనే వ్యవసాయ పరపతి సంఘాలు పనిచేయాలని రాష్ట్ర హోంశాఖమంత్రి తానేటి వనిత అన్నారు. మంగళవారం కొవ్వూరు మండలం దొమ్మేరులో జరిగిన సొసైటీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మంత్రి తానేటి వనిత ఆధ్వర్యంలో సొసైటీ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేసారు. ఛైర్మన్ ముదునూరి నాగరాజు (బాబి) ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పరపతి సంఘాలు కేవలం రుణాలివ్వడం కాకుండా రైతుల అభ్యున్నతికి సొసైటీ పురోగతికి కృషిచేయాలని కోరారు. ఆదాయ వనరులను పెంచుకోవాలన్నారు. ఎమ్మెల్యే రాజా మాట్లాడుతూ నూతన ఛైర్మన్ నాగరాజు రైతులకు అండగా నిలవాలన్నారు. తనకు లభించిన పదవి ద్వారా సొసైటీకి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలన్నారు.



**ఉత్సాహంగా జెండావందనం:** ఆజాది కా అమృత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మంత్రి తానేటి వనిత కొవ్వూరులో ఆర్డీవో కార్యాలయం వద్ద తిరంగ పండుగలో పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ప్రతి ఒక్కరిలో జాతీయ స్ఫూర్తి కలిగివుండాలన్నారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్యను స్మరిస్తూ ఆయన రూపొందించిన జెండా కింద దేశం ఈ 72 ఏళ్లల్లో ఎన్నో మైలురాళ్లను దాటిందన్నారు. వెంకయ్య కృషిని అభినందించారు.

# పెద్దాసుపత్రిలో సిబ్బంది నిర్లక్ష్యం

## హెచ్‌డిఎస్ కమిటీ తనిఖీలు: నిర్లక్ష్యంపై కమిటీ ఆగ్రహం



పెద్దాసుపత్రిలో తనిఖీలు చేస్తున్న దృశ్యం

**నెల్లూరు ఆగస్టు 2, ప్రభాతవార్త-వైద్యం:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రంలోని దర్గామిట్ట ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (పెద్దాసుపత్రి)లో సేవలు సకాలంలో అందడం లేదంటూ పలు ఫిర్యాదులు వస్తుండడంతో హాస్పిటల్ సిబ్బంది డెవలప్‌మెంటు కమిటీ కోఆర్డినేటర్ కాకుటూరు.లక్ష్మీసునంద ఆధ్వర్యంలో సభ్యులు మంగళవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో ఉదయం 9గంటలకు రావాల్సిన పలువురు సిబ్బంది, కొంతమంది వైద్యులు 9.45 గంటలయినా విధులకు రావడం లేదు. అలాగే రోగులకు కేటాయించిన కుర్చీలు సైతం ఖాళీ గదుల్లో దర్శనమిస్తున్నాయి. అంతే కాకుండా ఆ ఖాళీ గదుల్లో పలువురు సిబ్బంది డ్యూటీ సమయంలో విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలిసింది. దీంతో ఆగ్రహించిన హెచ్‌డిఎస్ కోఆర్డినేటర్ కాకుటూరు.లక్ష్మీసునంద రోగులకు ఉండాల్సిన కుర్చీలు ఖాళీగా గదుల్లోకి ఎందుకు తీసుకువెళ్ళారంటూ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ కుర్చీలన్నింటినీ ఓపీల వెలుపల రోగులు కూర్చునేందుకు వేయించారు. ఫైలేరియా ఓపీలో కేవలం రోజుకి ఒకరిద్దరు మాత్రమే ఓపీ సేవలు వినియోగించుకుంటున్నట్లు వెల్లడైంది. అయితే డాక్టర్‌తోపాటు ముగ్గురు సిబ్బంది పని చేస్తున్నారు. అలాగే ల్యాబోరేటరీ సేవలను పరిశీలించారు. పలువురు రోగులు మాట్లాడుతూ కొంతమంది డాక్టర్లు రక్తపరీక్షలు రాసిస్తారని రిపోర్టులు తెచ్చేలోపు రాసిన డాక్టర్లు వెళ్ళిపోతున్నారని తెలిపారు. ఆసుపత్రిలో విషయాలన్నింటినీ పరిశీలించిన హెచ్‌డిఎస్ కోఆర్డినేటర్ లక్ష్మీసునంద మాట్లాడుతూ రోగులకు మెరుగైన సేవలందించేందుకవే ఆకస్మిక తనిఖీలు చేస్తున్నామన్నారు. డాక్టర్లు సమయపాలన పాటించేలా తగు చర్యలు చేపట్టామన్నారు. తమ తనిఖీల్లో పలు లోపాలను గుర్తించామని వాటన్నింటిని సరిచేస్తామని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కమిటి సభ్యులు శ్రీనివాసులు, బ్రహ్మానందరెడ్డి, పెద్దాసుపత్రి సూపరింటెండెంట్ రాధాకృష్ణరాజు, ఆర్ఎంఓ కళారాణి, డాక్టర్ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్ సంస్థల సాయం భేష్: ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు

**నరసాపురం - ప్రభాతవార్త :** వరద ముంపును సమిష్టి కృషితో ఎదుర్కొని వందేళ్లల్లో ఏనాడు రానంత వరదను సైతం ఎదురొడ్డి ఒక్క ప్రాణనష్టం కూడా లేకుండా ప్రజలను కాపాడిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదని రాష్ట్రప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజుఅన్నారు. మండలంలోని కొత్త నవరసపురం గ్రామంలో మంగళవారం ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ 30 రకాల నిత్యావసర వస్తువులను హెల్త్ కిట్స్‌ను 80 కుటుంబాలకు పంపిణీచేసిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రకృతి వైపరీత్యాలకు విపత్తులకు జరిగే నష్టంలో తానువున్నానంటూ బాధితుల తరపున ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ ఆ కష్టంలో పాలువంచుకోవడం అభినందనీయమన్నారు. రెడ్‌క్రాస్ సంస్థకు దేశం లోపల బయట కూడా గొప్ప సేవాసంస్థగా పేరువుందన్నారు. 1986 వరదలను మించి ఈ సారి వరదలు వచ్చాయని రాబోయే రోజుల్లో ఈ స్థాయి వరదను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తుందన్నారు. వరద సమయంలో పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేసి ప్రతి ఒక్కరిని ఆదుకోవడం జరిగిందన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికి కుటుంబానికి రూ.2 వేల రూపాయలు అందించామన్నారు. వరద నీరు తగ్గగానే యుద్ధప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేయించామన్నారు. రూ.5 వేలు విలువ చేసే కిట్స్‌ను రెడ్‌క్రాస్ సంస్థ 80 కుటుంబాలకు అందించడం వారి ఉదారతకు నిదర్శనమన్నారు. తహశీల్దారు ఎస్.కె. పాజిల్, ఎంపిడివో ఎన్.వి.ఎస్ ప్రసాద్ యాదవ్, మండల పరిషత్ ఛైర్మన్ మైలాబత్తుల సోని, జెడ్పీటిసి ఛైర్మన్ బొక్కా రాధాకృష్ణ, గ్రామ సర్పంచ్ జగజ్జీవనరామ్, రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధులు ఛైర్మన్ ఎం.ఎస్.వి. శివరామారాజు, వైస్ ఛైర్మన్ కృష్ణ, కోఆర్డినేటర్ ఎస్. మల్లేశ్వరరావు, ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.



రెడ్‌క్రాస్ కిట్స్ అందిస్తున్న ప్రసాదరాజు

# సెప్టెంబర్ 5న దుర్గమ్మ ఆలయ కుంభాభిషేకం

## బాలాలయ ఏర్పాట్లు పరిశీలించిన ఛైర్మెన్

**శ్రీకాళహస్తి,ఆగస్టు 2 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న కనకాచలంపై వెలసి దుర్గమ్మ ఆలయ మహాకుంభాభిషేకం సెప్టెంబర్ 5న నిర్వహించుటకు ఖరారు చేసినట్లు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. ఇక్కడ బాలాలయ స్థాపన ఏర్పాట్లును ఆలయ అధికారులతో కలసి పరిశీలించారు. ధర్మకర్తల మండలి నియామకం తరువాత ధార్మికత కలిగిన ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివా సులు ఆలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న అనుబంధ ఆలయాల అభివృద్ధి కుంభాభిషేకాలు నిర్వహణకు పరిశీలిస్తున్నారు. 1994లో కుంభాభిషేకం జరిపిన కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయంలో ధ్వజస్థంభాన్ని మార్చారు. తరువాత కుంభాభిషేకం నిర్వహించి ఇటీవల అంగరంగవైభవంగా ఇక్కడ ఆడికృత్తిక మహోత్సవాలు జరిపించారు. ప్రస్తుతం మరో కొండపై వెలసిన దుర్గమ్మ ఆలయంకు సంబంధించి పరిశీలించారు. 2007 దుర్గమ్మ ఆలయంకు కుంభాభిషేకం జరిపినట్లు రికార్డులు పరిశీలించిన అంజూరు తారక శ్రీనివాసులు ఇక్కడ మహాకుంభాభిషేకం జరపాలని ఆలయ అధికారులతో సమీక్షించారు. ఈ మేరకు ఆలయ ఆర్చకులతో చర్చించారు. కొండపై బాలాలయ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సాధారణంగా ఏ ఆలయానికి అయినా 12 సంవత్సరాలకు కుంభాభిషేకం నిర్వహించాల్సి ఉంది. దుర్గమ్మ కొండపై కుంభాభిషేకం జరిపి 15 సంవత్సరాలు దాటిందని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డికి వివరించగా అనుబంధ ఆలయాల్లో ఏ ఆలయానికి కుంబాభిషేకం జరపాల్సి ఉందో రికార్డులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు దుర్గమ్మ కొండపై కుంభాభిషేకానికి నిర్ణయించారు. ఇక్కడ అభివృద్ధి పనులకు సంబంధించి చర్చించారు. సుమారు రూ.4కోట్లతో ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందని ప్రాధమిక అంచనాలు కట్టారు. ఈ కార్యక్రమాల్లో ఛైర్మెన్‌తో పాటు డిఇ మురళీధర్‌రెడ్డి, ఎఇ శోభారాణి, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, అనుబంధ ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య, స్థపతి కుమార్, వైకాపా నాయకులు శేఖర్, గణేష్, లక్ష్మీపతి, మాజీ కౌన్సిలర్ ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



దుర్గమ్మ కొండపై పరిశీలిస్తున్న ఛైర్మెన్ శ్రీనివాసులు

# రాయలసీమను 'రాక్షస' సీమగా మార్చారు!

## 2024లో టిడిపి,వైసిపిలకు డిపాజిట్లు కూడా రావు: ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డా॥కె.ఎ.పాల్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఆగస్టు 2 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఎక్కువ కాలం పాలించిన రాయలసీమకు చెందిన ముఖ్యమంత్రులు రాయలసీమను'రాక్షస' సీమగా మార్చారని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డా॥కె.ఎ.పాల్ మండిపడ్డారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తనదైన శైలిలో టిడిపి,వైసిపి,బిజెపి, టిఆర్ఎస్ అధినేతలపై విరుచుకుపడ్డారు. గతంలో ఉన్నటువంటి ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు,స్వర్గీయ డా॥వైఎస్ఆర్‌లు రాయలసీమ ప్రాంతానికి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. సీమాంధ్రను సింగపూర్ చేస్తానని చెప్పిన చంద్రబాబు అలా చేయకపోగా అప్పులాంధ్రగా చేశారని అన్నారు. చంద్రబాబు లాంటి మోసగాడు ఈ ప్రపంచంలో ఎవరూ లేరన్నారు. తనకు పిల్లనిచ్చిన మామతో సహా అందరినీ మోసం చేశారని ఆరోపించారు. 40 ఏళ్లుగా టిడిపి కోసం కష్టపడి మోసపోయిన కార్యకర్తలు ఇకనైనా మేల్కొని తమ ప్రజాశాంతి పార్టీలోకి వచ్చి స్వేచ్ఛగా బ్రతకండని పిలుపునిచ్చారు. 2014లో టిడిపి అధినేత తమ 34 బిఫారాలు దొంగిలించాడని తీవ్ర ఆరోపణలు చేశారు. తాను శపిస్తే చంద్రబాబు నాశనం అవుతారన్నారు. నరేంద్ర మోడీ 2014లో తిరుపతి పర్యటన వచ్చి శ్రీవారి సాక్షిగా ఆంధ్రప్రదేశ్‌కు అన్నిరకాలుగా న్యాయం చేస్తామని చెప్పి 5 కోట్ల మంది ప్రజలను నిలువునా మోసం చేశాడని ధ్వజమెత్తారు. ఇక తెలంగాణ రాష్ట్ర విషయానికొస్తే..అక్కడ కెసిఆర్ కుటుంబ పాలన, దుష్ట, దుర్మార్గ పాలన చేస్తూ ఆంధ్ర సెటిలర్లను ధూషిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. అందుకే తాను తెలంగాణలో పోటీ చేసి సిఎం అవుతానని, ఇక్కడ ఓ మహిళను సిఎం అభ్యర్థిగా నిలబెట్టి ముఖ్యమంత్రిని చేస్తానని ధీమా వ్యక్తంచేశారు. ఇరు రాష్ట్రాల ప్రజలు కెసిఆర్, జగన్ పాలనలో కష్టాలు పడుతూ నరకం అనుభవిస్తున్నారని, వారందరూ తమ ప్రజాశాంతి పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. తాము త్వరలో తెలంగాణలో జరిగే ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని తెలుసుకున్న కెసిఆర్‌కు రాత్రుల్లో నిద్ర పట్టడం లేదని ఎద్దేవా చేశారు. తనకు ఎన్నోరకాలుగా అవమానం చేసిన కెసిఆర్‌ను తాను శపిస్తే పైకి పోవడమో, లేదంటే జైల్లోకి పోవడమో జరుగుతుందని, ఇకనైనా కెసిఆర్ ఒళ్లు దగ్గర పెట్టుకుని ప్రవర్తించాలని హితవు పలికారు. రాబోవు 2024 ఎన్నికల్లో టిడిపి, వైసిపిలకు డిపాజిట్లు కూడా రావన్నారు. 14 ఏళ్లు రాష్ట్రాన్ని పాలించిన చంద్రబాబు, గత మూడేళ్లుగా పాలిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిలు రాష్ట్రానికి, ప్రజలకు ఏం చేశారని వాళ్లకు ప్రజలు ఓట్లేయాలని ప్రశ్నించారు. తమకు 175 సీట్లకు 175 సీట్లు సులభంగా వస్తాయని ధీమాగా జగన్ చెప్పడం చూస్తే నవ్వేస్తుందన్నారు. 175 సీట్లలో కనీసం డిపాజిట్లు కూడా వైసిపికి రావని జోస్యం చెప్పారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ను తమతో ఉండమని ఎప్పుడో చెప్పానని, అయితే గత ఎన్నికల్లో సిపిఐ, సిపిఎం, బిఎస్పీ పార్టీలతో కలిసి పోటీ చేసి ఒక్క సీటు కూడా గెలవలేదు. అందుకే ఇప్పుడు చెబుతున్నా. పవన్ తమతో కలిస్తే ప్రజాశాంతి పార్టీ తరపున సిఎం అయ్యే అవకాశం ఉందని, ఇకనైనా ఆ దిశగా పవన్ ఆలోచించాలని కోరారు. ఆఖరుగా ఆయన మాట్లాడుతూ ప్రజాశాంతి పార్టీ ఏ పార్టీకి మద్దతు పలకదని, ఒంటరిగా ఆంధ్ర, తెలంగాణలో పోటీ చేసి అధికారంలోకి రావడం తథ్యమన్నారు.





# గవర్నర్ హరిచందన్‌ను కలుసుకున్న కేంద్ర సంగీత నాటక అకాడమీ సభ్యురాలు ఎస్పీ భారతి

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రసంగీత నాటక అకాడమీ సభ్యురాలిగా ఇటీవల నియమితులైన డాక్టర్ ఎస్పీ భారతి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌ను రాజ్‌భవన్‌లో కలుసుకున్నారు.ఆమె రాసిన పలు పుస్తకాలను గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు అందజేసారు.ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా భారత కళ్యాణ పరమేశ్వర చరితను నృత్యరూపకంగా తన శిష్యబృందం చేత ప్రదర్శింపచేసిన విషయాన్ని భారతి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు వివరించారు.ఆమెను గవర్నర్ అభినందించి,కేవిత రీతిన సత్కరించారు.గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ తను రచించిన పుస్తకాలను ఆమెకు అందించారు.భారతి తన నియామక ఉత్తర్వులను గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ చేతుల మీదుగా తీసుకున్నారు.

# గరుడపంచమిన గరుడునిపై మలయప్ప విహారం



**తిరుమల,ఆగస్టు 2ప్రభాతవార్తప్రతినిధి:** శ్రావణమాసంలో గరుడపంచమిరోజు ఏడు కొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్స మూర్తి మలయప్పస్వామివారు తనకెంతో ఇష్ట మైన గరుడునిపై విహరించారు. గరుడపంచమి సందర్భంగా మంగళవారం రాత్రి మలయప్పస్వామి సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగించుకుని సహస్రదీపాలంకరణసేవలో వయ్యారంగా పూజలందుకున్నారు. అక్కడ నుంచి బయలుదేరి రాత్రి 7గంటలకు వాహనమండపం చేరుకున్నారు. వాహనమండపం వద్ద ఆలయ అర్చకులు విశేష అలంకారభూషితుడైన మలయప్పను కొలువుదీర్చి వేదమంత్రాల నడుమ కర్పూర హారతులిచ్చారు. అనంతరం భక్తుల గోవింద నామస్మరణల మధ్య గరుడ వాహనం మెల్లగా ఆలయం ముందునుంచి కదులుతూ మాఢవీధుల్లో ఊరేగారు. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. 118 దివ్యదేశాల్లో గరుడవాహనం ప్రత్యేకత వుంది. గరుడునిపై కొలువైన శ్రీనివాసుడిని దర్శించుకుంటే సకల పాపాలు తొలగిపోతాయని, కష్టాలు తీరుతాయని భక్తుల విశ్వాసం. కార్యక్రమంలో టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఆలయ ప్రధాన అర్చకులువేణుగోపాలదీక్షితులు, అర్చకులు, శ్రీవారిఆలయడిప్యూటీ ఇఓరమేష్ బాబు, ఆలయ పేష్కార్ శ్రీహరి, ఆలయ ఏవిఎస్ఓ అల్లం సురేంద్ర, భక్తులు పాల్గొన్నారు.



# కార్పొరేట్ కంటే దీటుగా పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో వైద్యసేవలు

## ఇన్ఫోసిస్ సహవ్యవస్థాపకురాలు సుధానారాయణమూర్తి

**తిరుమల,ఆగస్టు 2 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతినగరంలో నిర్వహిస్తున్న పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఆస్పత్రిలో ఉచిత వైద్యసేవలు అద్భుతంగా ఉన్నాయని ఇన్ఫోసిస్ సహవ్యవస్థాపకురాలు, టిటిడి మాజీ బోర్డు సభ్యురాలు సుధ నారాయణమూర్తి కొనియాడారు. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ఎక్కడివారికైనా ఉచితంగా శస్త్రచికిత్సలు చేస్తున్నామని, ఇదీ భారతదేశం గొప్పదనమని ఆమె పేర్కొన్నారు. తిరుపతిలోని పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంను మంగళవారం ఉదయం ఆమె టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డితో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తిరుపతిలో ఇలాంటి ఆస్పత్రి ఉందని, ఇక్కడ వైద్యసేవలు అద్భుతంగా వున్నాయని, గూగుల్‌లో ఉచితంగా గుండె శస్త్రచికిత్సలు చేసే చిన్నపిల్లల ఆస్పత్రికోసం సెర్చిచేసినా తిరుపతి పద్మావతి చిన్నపిల్లల హృదయాలం వివరాలు వస్తుందని అన్నారు. కార్పొరేట్ ఆస్పత్రి కంటే ధీటుగా పద్మావతి హృదయాలయంలో ఉచిత వైద్యసేవలు అందిస్తుండటం శుభపరిణామమన్నారు. ఆసూపత్రి ప్రారంభించిన ఆరునెలల్లోనే 500కుపైగా శస్త్రచికిత్సలు ఉచితంగా నిర్వహించి, వారం రోజుల వయస్సున్న పిల్లలకు కూడా విజయవంతంగా గుండె శస్త్రచికిత్సలు చేయడం జరిగిందన్నార. త్వరలోనే గుండె మార్పిడి శస్త్రచికిత్సలు కూడా చేసేస్థాయికి ఆస్పత్రిలో వైద్యపరికరాలు అందుబాటులో వస్తున్నాయని ఇఓ ధర్మారెడ్డి సుధనారాయణమూర్తికి వివరించారు. సుమారు 20నుంచి 25లక్షలు రూపాయలు విలువైన శస్త్రచికిత్సలను ఉచితంగా చేస్తున్నట్లు ఇఓ తెలిపారు. ఇందుకోసం అవసరమైన కొన్ని ఆధునిక వైద్యపరికరాలు సమీకరించుకునే ప్రయత్నాల్లో ఉన్నామని ఇఓ వివరించారు. బంగ్లాదేశ్ రాజధాని ఢాకాకు చెందిన మహమ్మద్‌అబుల్‌కసన్ ఐదేళ్ళ కుమార్తె ఫహీబాకు గుండెలో రంధ్రం ఏర్పడి, తన కుమార్తెకు ఇక్కడే శస్త్రచికిత్స చేశారని ఈ సందర్భంగా బాధితుడు సుధనారాయణమూర్తికి తెలిపారు. గతనెల 29న ఉచితంగా పాపకు శస్త్రచికిత్స విజయవంతంగా చేసి కోలుకునేలా చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జెఇఓ వీరబ్రహ్మం, పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ భరత్ పాల్గొన్నారు.




సింగపూర్ కంపెనీతో ఎంఓయుపత్రాలు మార్చుకుంటున్న వీసి రాజశేఖర్ తదితరులు

# సింగపూర్ కంపెనీతో ఎఎన్‌యు ఎంఒయు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు2, ప్రభాతవార్త:** వర్సిటీలోని డాక్టర్ వై.యస్.ఆర్.ఇంజనీరింగ్ కళాశాల సింగపూర్ సంస్థతో ఎంఓయు కుదుర్చుకుంది. మంగళవారం డైక్మన్ ఆడిటోరియంలో జరిగిన ఒక కార్యక్రమంలో సింగపూర్ సంస్థ ప్రతినిధి, ఏఎన్‌యు రిజిస్ట్రార్ డాక్టర్ బండి కరుణలు వీసి ఆచార్య పి.రాజశేఖర్, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిల సమక్షంలో ఎంఓయు పత్రాలు మార్చుకున్నారు. ఈ ఎంఓయుతో ఏఎన్‌యు విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, డీప్ లెర్నింగ్, డేటా సైన్స్, రోబోటిక్స్, ఆర్టిఫీషియల్ ఇంటిలి జెన్స్‌లలో శిక్షణ ఇవ్వనున్నారు. సింగపూర్ సంస్థతో పాటుగా అప్లైడ్ రోబోటిక్స్ కంట్రోల్ (ఎఆర్‌సి) ఫెస్టోతో కూడా ఏఎన్‌యు ఇంజనీరింగ్ కళాశాల అవగాహన ఒప్పందం కుదుచ్చుకుంది.

వార్త

ఆత్మవిశ్వాసం కలిగిన కొందరి చరిత్రే ప్రపంచ చరిత్ర.

-స్వామి వివేకానంద

# అన్నదాతలకు వానకష్టాలు!

అతివృష్టి, లేకుంటే అనావృష్టి అన్నట్లుగా ఉంది దేశంలో వ్యవసాయరంగ పరిస్థితి. రైతు పచ్చగాఉంటే చూసిఓర్వలేక పగబట్టి, పిచ్చిపట్టి పంతంపూని ప్రకృతి దెబ్బమీద దెబ్బకొడుతున్నట్లుగా ఉంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో వరుణప్రతాపానికి రైతులు కుదేలవుతున్నారు. గతంలో కరవుల నుంచి కాపాడే వర్షాలు కురవాలని దేవుళ్లకు పూజలు చేసే రైతన్నలు నేడు ఎలాగైనా ఈ వర్షాలను ఆపండి అంటూ అదే దేవుళ్లకు పూజలు, పునస్కారాలు చేస్తున్నారు. జూన్ మధ్యలో ఆరంభమైన వర్షాలు జులైలో విడవకుండా కురుస్తున్నాయి. జులై నెలలో ఇరవై రోజుల పాటు వర్షాలు కురిశాయంటే పరిస్థితి అర్థంచేసుకోవచ్చు. ఆగస్టులో కూడా మూడు వారాలకుపైగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనాలు అన్నదాతలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. మనుషులతోపాటు కాలాలు కూడా మారిపోతున్నాయేమోననిపిస్తున్నాయి. రుతువులు వాటిని బట్టి కాలాలు అందుకు అనుగుణంగా సాగు చేయాల్సిన పంటలను దృష్టిలో పెట్టుకొని విధివిధానాలను రూపొందించుకుంటారు. ప్రభుత్వాలు రూపొందిస్తున్న వ్యవసాయ ప్రణాళికలు కూడా వీటికి తగినట్టు తయారు చేసినవే. రైతులు తమతమ అనుభవాలను బట్టి ఏయే పంటలను ఎప్పుడు వేసుకోవాలో ముందే ప్రణాళికలువేసుకుంటారు. ఒకరకంగా చెప్పాలంటే రైతుజీవన విధానం రుతుపవనాలపైనే ఆధారపడిఉంటుంది. రోహిణికార్తె ఆరంభమై ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి అనుగుణంగా రైతులు ప్రణాళికలు సిద్ధం చేసుకొని సాగుకు శ్రీకారం చుడతారు. సెప్టెంబరు, అక్టోబరు, నవంబరులో భారీవర్షాలు కురిసే అవకాశాలుంటాయి. అల్పపీడనాలు, వాయుగుండాలు, తుఫాన్‌లు, పెనుతుఫాన్‌లు రావడం కూడా సాధారణమే. వాటివల్ల భారీవర్షాలు కురవడం, రైతులను అతలాకుతలం చేయడం, అన్నదాతలకు అనుభవమే. కానీ ఈసారి జూన్ నుంచే భారీవర్షాలు ఆరంభమయ్యాయి. జులై నాటికి తారాస్థాయికి చేరుకున్నాయి. వాతావరణ పరిస్థితి ఇలా వుంటే ఎండాకాలం ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య తలెత్తిన వివాదంతో రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీనికితోడు వరిసాగు తగ్గించాలని, ప్రత్యామ్నాయ పంటలవైపు మొగ్గుచూపాలని తెలంగాణ ప్రభుత్వం రైతులకు సూచనలు ఇచ్చింది. ఫలితంగా వరిసాగు ఈసారి గణనీయంగా తగ్గిపోయింది. జులై నెలాఖరు వరకు సాధారణంగా ఇరవై లక్షలఎకరాలకుపైగా వరిసాగు కావాల్సి ఉంది. ఈసారి సగం కూడా పూర్తికాలేదని చెప్తున్నారు. ప్రత్యామ్నాయంగా పత్తి, మిర్చి లాంటి వాణిజ్య పంటలు సాగుకు రైతులు మొగ్గుచూపారు. పత్తిసాగు ఊహించని రీతిలో పెరిగింది. దీంతో పెట్టుబడి కూడా అదేస్థాయిలో రైతులు భరించాల్సివచ్చింది. కానీ వర్షాలు వరి కంటే ఆ మెట్టపంటలకు తీవ్రనష్టం కలిగించాయి. ఆ నష్టాలనుండి రైతులు కోలుకునే పరిస్థితుల్లో లేరు. మొక్క దశలోనే ఈ వర్షాలకు తుడిచిపెట్టుకుపోవడంతో రైతన్నలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. చేసిన అప్పులు ఎలాతీర్చాలో అంతుచిక్కక ఆందోళనచెంది కన్నీరు మున్నీరు అవుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో అయితే ఈ దారుణ పరిస్థితులను జీర్ణించుకోలేక రాబోయే అతివర్షాలను ఎలా తట్టుకోవాలో అంతుచిక్కక గుండె ఆగి మృతి చెందిన సంఘటనలు కూడా చోటుచేసుకుంటున్నట్లు వార్తలు అందుతున్నాయి. పశువులను కాపాడుకోవడం వారికి శక్తికి మించిన పనిగా తయారైంది. అతివర్షాలతో పంటలు నష్టపోయిన రైతులు ప్రభుత్వపరంగా చేయాల్సిన సహాయం అందిస్తామని తెలుగురాష్ట్రాల ప్రభుత్వాల అధినేతలు ప్రకటిస్తున్నారు. కేంద్ర బృందం కూడా వచ్చి చూసిపోయింది. నష్టాలు కొండంత ఉంటే ఇచ్చేది ఘోరంత అని రైతుల ఆవేదన. ఇప్పుడు కావాల్సింది రుణాల మాఫీలు మాటల్లో కాదు చేతల్లో చూపాలి. ఈ పరిస్థితుల్లో కూడా కొందరు బ్యాంకు అధికారులు రుణాల వసూళ్లకు ఒత్తిడి చేయడం న్యాయం కాదని, వాయిదా వేయాలని అభ్యర్థిస్తున్నారు. వరదలు వచ్చినప్పుడు అధికార బృందాలు పర్యటించడం, ప్రకటనలు ఇవ్వడం, ఆ తర్వాత మరిచిపోవడం సర్వసాధారణమైంది. ఎన్ని రాయితీలు ఇస్తున్నట్లు ప్రకటించినా, మరెంతో చేస్తున్నట్లు చెప్పుకుంటున్నా తెలుగు రాష్ట్రాల్లో రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది. రాజకీయాలకు అతీతంగా పాలకులతోపాటు అందరూ నేతలు ఆలోచించాల్సిన విషయమిది. వరదల్లో ప్రభుత్వాలు అందిస్తున్న సహాయసహకారాల్లో అగ్రభాగాన్ని దళారులే భోంచేస్తున్నారనే ఆరోపణలు ఏనాటి నుంచో ఉన్నాయి. కేటాయిస్తున్న నిధులతో రైతులేమోకానీ దళారులు మాత్రం కుబేరులైపోతున్నారు. ఇది పాలకులకు కూడా తెలియందికాదు. కేవలం అధికారం కోసమే ఎవరూ అడగని, కోరుకోని జనాకర్షణ పథకాలను పాలకులు ప్రవేశపెడుతున్నారు. ఎన్నో పథకాలు ప్రజలు కోరనివి, ప్రభుత్వాలు తనంతటతానే ప్రకటించి అమలు చేస్తున్నాయి. ఏమి ఆశించి ఈ పథకాలు ప్రవేశపెడుతున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. దానిపై చర్చించాల్సిన అవసరం కూడా లేదు. కానీ రైతుల విషయంలో పాలకులు మరింత సానుభూతితో ఆలోచించాలి. ప్రకృతి చేస్తున్న బీభత్సం, తోటిమానవుడు చేస్తున్న దగా కారణంగా రైతులకు ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయనేది నిర్వివాదం. గ్రామాల్లో ఉండి వ్యవసాయమే ఏకైక ఆధారంగా జీవనం సాగిస్తున్న రైతులు శాశ్వత ప్రాతిపదికపై చేయూతనిచ్చే చర్యలు చేపట్టాలి. వరదల్లో సర్వం కోల్పోయిన అన్నదాతలను ఆదుకోవాల్సిన తరుణమిది.

అందరిలోనూ శక్తిసామర్థ్యాలు ఎంతో కొంత ఉంటాయి. వాటిని వినియోగించుకోవడంలోనే అసలు సమస్య ఉంది.



రామకృష్ణ పరమహంస

ఏ విషయమైనా కొత్తగా ఉన్నప్పుడే బాగుంటుంది. కాని స్నేహం మాత్రం పాతబడిన కొద్దీ బాగుంటుంది.



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

## ప్రజావాక్కు



### పదునైన చట్టం

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చేతిలో ఉన్న మనీ లాండరింగ్ నిరోధకచట్టం అత్యంత శక్తిమంతం. ఆచట్టంలో ఉన్న కొన్ని సెక్షన్లు, వాటి ద్వారా అధికారుల చేతిలో ఉన్న అపరిమిత అధికారాలు నిందితులహక్కులను హరించేవిగా ఉన్నాయని సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిని కొట్టివేస్తూ ధర్మాసనం చట్టం పదునుని కాపాడడం విశేషం. తద్వారా చట్టం అమలవుతున్న తీరు అత్యున్నత న్యాయస్థానం ఆమోదం పొందినట్లయింది. మనీ లాండరింగ్‌అంటే అక్రమ సంపాదనని డొల్ల కంపెనీల సహాయంతోసక్రమంగా చూపించుకోవడం. అంటే దేశద్రోహం. దాన్ని ఉపేక్షిస్తే దేశం పన్నుల రూపేణా సంపద కోల్పోవడమే కాకుండా ఆర్థిక ఉగ్రవాదానికి ఊతమివ్వడమే. ఆయా అక్రమ మార్గాల్లో చేరిన నల్లధనంతో తప్పుడు పనులు జరగడానికి ఆస్కారం ఎక్కువ. లంచాల రూపంలో, ఇతరత్రా రూపాల్లో పేరుకున్న నల్లధనం అంతిమంగా దేశంలో మరింతగా వక్ర మార్గాలను తెరిచిపెడ్తుంది. కాబట్టి

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### తస్మాత్ జాగ్రత్త

కాంగ్రెస్‌పార్టీలో పదవులు రాని నాయకులు అసమ్మతివాదులుగా మారుతున్నారు. వారు అధ్యక్షుడు ఇతర ముఖ్యనేతలను విభేదిస్తూ వారిపై తరచు బహిరంగ విమర్శలు చేస్తున్నారు. ఇష్టానుసారం ప్రవర్తిస్తూ పార్టీకి చెడ్డపేరు తెస్తున్నారు. అంతేకాదువీరు కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాకుండా అడ్డుపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడితే వాటిని పడగొట్టడానికి సిద్ధంగాఉంటున్నారు. మధ్యప్రదేశ్‌లో జ్యోతిరాదిత్యసింధియా, పంజాబ్‌లో సిద్దూఇందుకు ఉదాహరణ. దాదాపు అన్ని రాష్ట్రాల్లోను ఇలాంటివారు ఉంటున్నారు. వీరి మూలంగా కార్యకర్తలు పడ్డకష్టం బూడిదలో పోసిన పన్నీరు అవుతోంది. ఎంతో కష్టపడి సాధించుకున్న అధికారాన్ని బంగారు పళ్లెంలో పెట్టి ప్రత్యర్థి పార్టీలకు అప్పగించవలసి వస్తోంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

కాశ్మీర్‌లో తిరిగి సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో చేస్తున్న ప్రయత్నాలకు ఉగ్రవాదులు అడ్డుపడుతున్నారు. వీరికి పాకిస్థాన్, చైనా, భూటాన్ వంటి పొరుగు దేశాల సహాయసహకారాలు ఉన్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు రుజువులు బయటపెట్టాయి. కేంద్రప్రభుత్వం వెంటనే స్పందించి జమ్మూకాశ్మీర్‌లో శాంతి యత్నాలకు, ఉగ్రవాదులను సమూలంగా ఏరివేసేందుకు చర్యలు చేపట్టాలి.

-ఎం.కనకదుర్గ, తెనాలి, గుంటూరుజిల్లా

### అమాత్యులే అబద్ధాలు చెబితే ఎలా?

మద్యనిషేధం అమలు చేస్తామని మా ఎన్నికల వాగ్దాన పత్రంలో లేదని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చెప్పడం సరికాదు. నిజానికి ఎన్నికల వాగ్దాన పత్రంలో పెట్టడమే కాదు, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పలు సందర్భాల్లో ముఖ్యమంత్రి గారేమద్యాన్నిదశలవారీగా నిషేధిస్తామని చట్టసభలోనూ, బహిరంగ వేదికలపై నుంచి కూడానొక్కి వక్కాణించారు. మద్యాన్ని స్టార్ హోటళ్లకు పరిమితం చేస్తాం, మద్యనిషేధం విధించే ప్రజలను ఓట్లు అడుగుతామని నర్మగర్భంగా చెప్పారు. అంతకంటే భయంకరమైన విషయం ఏమంటే అసలు ప్రభుత్వం సరఫరా చేస్తున్న మద్యం నాసిరకం, విషపూరితం. అది సేవించి అమాయక పేదలు ప్రాణాలుపోగొట్టుకుంటున్న వార్తలునిత్యం చూస్తున్నాం. మంత్రులు బుకాయింపులతోవాస్తవాలను కప్పిపుచ్చలేరు.

- కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### వ్యర్థాలను కాల్చడం ప్రమాదకరం

బహిరంగ ప్రదేశాల్లో, డంపింగ్‌యార్డుల్లో చెత్తనుకాల్చే దృశ్యాలు సర్వసాధారణంగా కనిపిస్తున్నాయి. వ్యర్థాలను కాల్చడం ద్వారా ప్రమాదకరం. చెత్తను కాల్చడంతో వెలువడే పొగ వల్ల వాతావరణం కలుషితం కావడమే కాక అనేక వ్యాధులకు కారకంగా మారుతుంది. పోగవుతున్న వ్యర్థాలతో అధిక భాగం ప్లాస్టిక్ వ్యర్థాలే. ప్లాస్టిక్, రబ్బరు, కలప మండించడంతో వెలువడే పొగతో కార్బన్ డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి విషవాయువులు గాలిలో కలుస్తున్నాయి. ఈ కలుషిత గాలిని పీల్చడం వల్ల ఊపిరితిత్తులు, గుండె, కాలేయం, మెదడు, నాడీ సంబంధిత సమస్యలు తలెత్తుతున్నాయి. వ్యర్థాలను కాల్చి వేయకుండా ప్రత్యామ్నాయ వనరుగా మార్చుకునే అవకాశాలను పరిశీలించాలి. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను కాల్చడంపై పాలక సంస్థలు ప్రజల్లో అవగాహన కల్పించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### కులం కంటే సమాజం ముఖ్యం!

ఇటీవల కాలంలో ప్రతి కులం వాళ్లు తమకులం వాళ్లకు పదవులు కట్టబెట్టాలనో, ఎన్నికల్లో పార్టీ టికెట్ ఇవ్వాలనో డిమాండ్ చేస్తున్నారు. నిజానికి అలా కులం కార్డుతో పదవులు పొందిన వారు ఆయా కులాల్లోని పేదలకు సహాయపడిన దాఖలాలు లేవు. కొద్దికాలం క్రితం ఒకుల గజ్జి నేతసొంత కులం వాళ్లే తాగుబోతులంటూ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఇలా కుల సంఘాల నేతల భావోద్వేగ మాటలకు ఎవరూ మోసపోవద్దు. సమాజానికి మేలు చేస్తే సమాజమే ఆదరిస్తుంది సమాజ శ్రేయస్సు ప్రతి ఒక్కరూ కోరుకోవాలి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కుంభకోణాలతో కుదేలవుతున్న ఆర్థిక వ్యవస్థ!

**ప్రజాస్వామ్యపు నాలుగోవ మూలస్తంభం హోదాలో ప్రభుత్వాలకు వెరవకుండా వేల, లక్షల కోట్ల కుంభకోణాలను కూకటివేళ్లతో పెకిలించి ప్రజల ముందుంచిన తనపూర్వవైభవాన్ని స్ఫురణకు తెచ్చుకునే క్రమంలో ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ మీడియా సైతం తన నిఘా నేత్రంతో కుంభకోణాలుజరగకుండా కట్టుదిట్టమైన నివారణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యతను ప్రభుత్వాలకు గుర్తు చేయాల్సిందే. లేని పక్షంలో రాజకీయాలు వ్యాపారంగా మారి, ఓటర్లు వ్యాపార సరకులుగా మారి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పాలనావ్యవస్థగా పేరుగాంచిన ప్రజాస్వామ్యవ్యవస్థకు వెన్నెముకగా కొనసాగుతున్న ఆర్థిక వ్యవస్థ కుదేలైన దేశప్రజలు ఆర్థికసమస్యల సుడిగుండంలో చిక్కుకుని విలవిల్లాడక తప్పదు.**



నీలం సంపత్

అధికశాతం నేర చరిత్ర కలిగిన ప్రజాప్రతినిధులతో కూడిన చట్టసభల్లో కొంత మంది శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులే కాదు మంత్రులూ, ముఖ్యమంత్రులూ సైతం కాదేదీ కుంభకోణాలకు అతీతం అన్న నానుడిని నిజం చేస్తూ పశువుల దాణానుండి దేశ రక్షణ కోసం ఉపయోగిస్తున్న యుద్ధ విమానాలు, శతఘ్నులే కాదు, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల భార్యలకు ఇండ్ల స్థలాల కేటాయింపు, ఇండ్ల నిర్మాణం నుండి బొగ్గు గనుల కేటాయింపు, భారీ ప్రాజెక్టుల నిర్మాణాలు, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలు, ఉద్యోగాల నియామకం వరకు వ్యవస్థ ఏదైనా కుంభకోణాలకు అతీతమేమీకాదనే సత్యాన్ని రుజువు చేస్తూ పీకల దాకా సదరు ఆర్థికనేరాలలో మునిగి జైలుకెళ్లక తప్పనిసరి పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రజాస్వామ్యానికి గుండెకాయ లాంటి ఆర్థికవ్యవస్థ కొనఊపిరితో కొట్టుమిట్టాడే ప్రమాదానికి చేరువవుతుందేమోననే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. నిజానికి స్వర్ణోత్సవ సంబరాలతో ఉరకలేస్తున్న ఈ దేశ ప్రజాస్వామ్య గమనంలో ఆదినుండి నేటివరకూ కొంత మంది శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు, మంత్రులూ, ముఖ్యమంత్రులూ అధికారంలో ఉన్నప్పుడు వివిధసంస్థలతో అవగాహన ఒప్పందాలలో చేరుతున్నప్పుడు అధికారాన్ని అడ్డంపెట్టుకొని మార్గదర్శకాలను యధేచ్ఛగా ఉల్లంఘిస్తూ ఆర్థిక నేరాలకు పాల్పడడం, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సదరు నేరాలపై గొంతెత్తి అరవడం మామూలుగా మారుతుందే తప్ప ఎవ్వరూ పులుకడిగిన ముత్యాలుకాదనీ, అవకాశం దొరికినప్పుడు అధికార దుర్వినియోగంతో ఆర్థిక నేరాలకు పాల్పడుతూ అక్రమ సంపాదనతో కోట్లకు పడగెత్తినఅందరూ ఆతాను ముక్కలేననే కఠోరమైన సత్యాన్ని సాక్ష్యాధారాలతో నేర న్యాయవ్యవస్థ రుజువు చేస్తున్న వైనాన్ని జీర్ణించుకోకతప్పదని ప్రజాస్వామ్య పరిశీలకుల నిశ్చితాభిప్రాయం. ఆధునిక ప్రజాస్వామ్యంలో కోట్లరూపాయలుంటే తప్పఎన్నికలలో గెలిచి అధికారాన్ని చేజిక్కించుకునే అవకాశం లేనందున అన్ని రాజకీయపార్టీలు అనివార్యంగా ఎన్నికల నిధులసమీకరణ కోసం కోట్ల రూపాయలున్న కార్పొరేట్లను ఆశ్రయిస్తున్న వైనాన్ని గమనించినప్పుడు పాలించే దెవరైనా వారిని గెలిపించేది మాత్రం కోటీశ్వరులైన కార్పొరేట్లేననే భావన సర్వత్రా వెల్లువెత్తుతోంది. ఈ నేపథ్యంలో తాము సమ కూర్చిన కోట్లాది రూపాయల ఎన్నికల నిధులతో అధికారాన్ని చేజిక్కించుకున్న ప్రభుత్వాల చలవతో 30ఏళ్ల క్రితం మూడు గదుల సొంతిల్లు లేని వ్యాపారులు నేడు ముచ్చటగా వేల కోట్లరూపాయల ప్రభుత్వ ఆస్తులనే కొనుగోలుచేస్తూ ప్రపంచ స్థాయి కుబేరులవుతుంటే సిద్ధాంత రీత్యా ఈప్రజాస్వామ్య వ్యవస్థ తమని తప్పకుండా ప్రభువులుగా మారుస్తుందనే కోటిఆశలతో ఓట్లేసి గెలిపించిన కోట్లాది ప్రజలు కాలేకడుపుతో కూటికి లేకదుర్భర దారిద్ర్యపు విషవలయంలోచిక్కి విలవిల్లాడుతూ చేష్టలుడిగి చూస్తున్న నేపథ్యంలో ఐదేళ్లకో పదేళ్లకో అధికారం పార్టీల చేతులు మారితే మారవచ్చేమోకాని ఆర్థిక నేరాలు, వేలకోట్ల రూపాయల కుంభకోణాల ఒరవడి మాత్రం ఏతావాతా ఎప్పటికైనా మారుతుందో లేదో చెప్పేస్థితి మాత్రం కనుచూపుమేరలో కనపడడం లేదని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. అధికారమే ఆర్థిక నేరాలకు మూలమేమోననే భావన కలిగించే స్థాయిలో అధికార, ప్రతిపక్ష పార్టీలుశాశ్వత రాజ్యాధికారమే తమ ఎజెండాగా చేసుకొని దానిని సాకారం చేసు కోవడానికి సోషల్ మీడియా సైన్యంతో టెక్‌ఫాగ్ మాయాజాలంతో మీరే దోపిడీ దారులుంటే లేదులేదు మీరే ప్రజాధానాన్ని దోచుకుంటున్న ఆర్థిక నేరస్తులంటూ మీరంటే మీరు జైలుకెళ్లక తప్పదు. సిద్ధంగా ఉండండని చేసుకుంటున్న




ఆరోపణలూ, ప్రత్యారోపణలతో బురద జల్లుకుంటున్న వైనాన్ని గమనిస్తున్న ప్రజలు తమను పాలిస్తున్న పాలకుల నిజస్వరూపపు నిగ్గు తేల్చుకోలేక గందరగోళానికి గురవుతున్నారు. సదరు ఆరోపణల నేపథ్యంలో రాజకీయ పార్టీల నాయకులు ఉపయోగిస్తున్న భాష, ప్రదర్శిస్తున్న హావభావాలు సంస్కారవంతులైన సామాన్య ప్రజలు సైతం చూడడానికి, వినడానికి సిగ్గుపడుతూ ఇలాంటి వారిని ఎందుకెన్నుకున్నామా అని పశ్చాత్తాపపడుతుంటే ఆయా రాజకీయపార్టీల అధినాయకులు మాత్రం అత్యంత జుగుప్సాకరంగా వ్యవహరిస్తున్న వారి వారి పార్టీల దిగువ శ్రేణి నాయకులను నియంత్రించడం మాట అటుంచి భుజం తట్టి ప్రోత్సహిస్తుండడం సమకాలీన రాజకీయాల్లో దిగజారుతున్న విలువలస్థాయికి నిలువెత్తు నిదర్శనంగా భావించక తప్పదు. గత సంవత్సరకాలం నుండి ఓవిశిష్ట రాజ్యాంగ వ్యవస్థగా ప్రజలకు ఆశించిన స్థాయిలో న్యాయాన్ని అందించే చొరవ తీసుకుంటున్న క్రమంలో అడుగడుగున తప్పటడుగులు వేస్తున్న పాలకులకు మొట్టికాయలు వేస్తున్న ఈదేశ సర్వోన్నత న్యాయస్థానం ఈ అత్యంత దురదృష్టకర వాతావరణాన్ని సెన్సార్ చేయడంలో భాగంగా సదరు రాజకీయ నాయకులను క్రమశిక్షణలో పెట్టడం ద్వారా ఆరోగ్యకరమైన రాజకీయ వాతావరణాన్ని సృష్టిస్తే బాగుండేదనే ప్రజల కోరిక గొంతెమ్మ కోరికగానే మిగిలిపోతున్న వైనం బాధాకరం. సమకాలీన ప్రపంచంలో దేశస్థాయిని శిఖరాగ్రాన నిలబెట్టే పౌరహక్కుల పరిరక్షణ, ఆరోగ్యకరమైన పర్యావరణ సృష్టి, విద్యా, వైద్యసదుపాయాల కల్పన, ఉద్యోగాల పరికల్పన, నిరుద్యోగ నిర్మూలన, ఆకలి చావులు రూపుమాపడం, పేదరిక నిర్మూలన, లింగవివక్ష నిర్మూలనలో భాగంగా పురుషులతోపాటు మహిళలకు సమానమైన విద్యాహక్కు, సమానపనికి సమానవేతనం, ఆర్థిక అసమానతలతగ్గింపు ప్రజల జీవించే హక్కును కాపాడడం, కుల, మత, వర్ణ, వర్గ వివక్ష లేకుండా అందరికీ సమానసామాజిక, ఆర్థికహోదా లభ్యమయ్యేటట్లు చూడడం, భారతీయ ఆత్మగా కొనసాగుతున్న భిన్నత్వంలో ఏకత్వభావన లాంటి అనేక ప్రజాసమస్యల పట్ల ప్రభుత్వాలు ఆశించిన స్థాయిలో పనిచేయకపోవడం ఫలితంగానే ఐక్యరాజ్యసమితి సూచీలన్నింటిలో మనం ఎంతో వెనుకబడి ఉండడం గమనార్హం. ఎన్నడూ లేనివిధంగా పిడికెడు మంది కోటీశ్వరుల చేతుల్లో సింహభాగం దేశసంపద కేంద్రీకృతం కావడం, ఆకాశాన్నంటుతున్న ధరల పెరుగుదల, డాలర్‌తో పోల్చినప్పుడు జీవిత కాలపతనంలో రూపాయివిలువ, అప్పుల ఊబిలో కూరుకుపోయి విలవిల్లాడుతున్న ఆర్థికవ్యవస్థ, కరోనా సంక్షోభంతో సుదీర్ఘకాలం పాటు లాక్‌డౌన్‌తో కుదేలైన ఉత్పత్తిరంగం, నిరుద్యోగ, రక్కసి విలయతాండవంతో కోట్ల సంఖ్యలో రోజుకూలీలు, వలస కూలీలు జీవనోపాధి కోసం జీవన్మరణ పోరాటం చేస్తున్న వైనంతోపాటు, మరోవైపు ఆర్థిక క్రమశిక్షణారాహిత్యంతోపాటు పాలకుల ప్రజావ్యతిరేక పాలనా విధానాల వల్ల పొరుగున ఉన్న శ్రీలంకలో ఏర్పడిన సంక్షోభం తాలూకు అనుభవాలేవీ పరిగణనలోకి తీసుకోకుండా వాటి నుండి కోట్లాది ఈ దేశ ప్రజల దృష్టిని మరలించే కుట్రలో భాగంగా కుల, మత, ప్రాంతీయ భావోద్రేకాలను ప్రజలలో రెచ్చగొడుతూ, వివిధరకాల ఎన్నికల ప్రలోభాలతో, ఆర్థికవ్యవస్థ ఉనికికే ఉరితాళ్లుగా మారుతున్న ఉచితాలతో ఓటర్లను ఆకర్షిస్తూ శాశ్వత రాజ్యాధికారమే లక్ష్యంగా రాజకీయ పార్టీలు పావులు కదుపుతున్న వైనం ప్రజాస్వామ్యవ్యవస్థపట్ల కేన్సర్‌లా పరిణమిస్తోంది. నికార్సయిన ఓటర్ చైతన్యమేమంచి పాలకులను చట్టసభలకు తమను పాలించే ప్రతినిధులుగా పంపగలుగుతుంది. ప్రజాస్వామ్యపు నాలుగోవ మూలస్తంభం హోదాలో ప్రభుత్వాలకు వెరవకుండా వేల, లక్షల కోట్ల కుంభకోణాలను కూకటివేళ్లతో పెకిలించి ప్రజల ముందుంచిన తనపూర్వవైభవాన్ని స్ఫురణకు తెచ్చుకునే క్రమంలో ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ మీడియా సైతం తన నిఘా నేత్రంతో కుంభకోణాలుజరగకుండా కట్టుదిట్టమైన నివారణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యతను ప్రభుత్వాలకు గుర్తు చేయాల్సిందే. లేని పక్షంలో రాజకీయాలు వ్యాపారంగా మారి, ఓటర్లు వ్యాపార సరకులుగా మారి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పాలనావ్యవస్థగా పేరుగాంచిన ప్రజాస్వామ్యవ్యవస్థకు వెన్నెముకగా కొనసాగుతున్న ఆర్థిక వ్యవస్థ కుదేలైన దేశప్రజలు ఆర్థికసమస్యల సుడిగుండంలో చిక్కుకుని విలవిల్లాడక తప్పదు. ప్రజాస్వామ్యమే ప్రజలను ఆర్థికసమస్యల సుడిగుండంనుండి కాపాడలేనప్పుడు ప్రజలు ప్రత్యామ్నాయ పాలనావిధానం కోసం ఆలోచించవలసిన అవసర మేర్పడుతుందనే రాజకీయ విశ్లేషకుల అభిప్రాయంతో ఏకీభవించక తప్పదు. ●

# సమస్యల వలయంలో ఆదర్శ 'బడులు'!

అంకం నరేష్

ఆంగ్లమాధ్యమం, ఆధునిక వసతులు, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, సృజనాత్మక పాఠ్యాంశాలు, వసతి గృహ సదుపాయం, నాణ్యమైన విద్య మొదలైన లక్ష్యాలతో ఏర్పడిన ఆదర్శపాఠశాలలు నేడు సమస్యలతో సతమతమవుతున్నాయి. 2012లో కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వు నెంబర్ 254ద్వారా ఆదర్శ పాఠశాలలను ఏర్పాటు చేసింది. 2013-14 విద్యాసంవత్సరంలో తరగతులు ప్రారంభమైన నాటి నుండి ఉపాధ్యాయులు, విద్యార్థులు సమస్యలతో సహవాసం చేస్తున్నారు. దశాబ్దకాలంగా బదలీలు, పదోన్నతులు లేక వందల సంఖ్యలో బోధన సిబ్బందీ ఖాళీలతో నాణ్యమైన విద్య అందని ద్రాక్షగా మారింది. మరోపక్క బాలబాలికలకు సరైన వసతి గృహ సదుపాయం లేక తమ చదువుల కోసం కాలినడకన ఆటోల్లో, బస్సుల్లో రాకపోకలు కొనసాగిస్తున్నారు. పేదవారికి కార్పొరేట్ తరహా విద్య అందించాలనే సంకల్పంతో ప్రారంభించిన ఆదర్శ పాఠశాలలు సమస్యల ఝురితో అధ్వాన్నంగా మారుతున్నాయి. 2013-14 విద్యాసంవత్సరం నుండి ప్రారంభమైన ఆదర్శపాఠశాల పలు దీర్ఘకాలిక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 355 మోడల్ పాఠశాలల్లో 355 ప్రిన్సిపాల్ 4615 పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఉపాధ్యాయులు 2130 ట్రైయిన్డ్ గ్రాడ్యుయేషన్ ఉపాధ్యాయులు నియమించబడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రస్తుతం 194ఆదర్శ పాఠశాలల పరిధిలో 3880 పోస్టులు ఉండగా ప్రస్తుతం 1053 బోధన సిబ్బంది పోస్టులు ఖాళీగాఉన్నాయి. ఆదర్శ పాఠశాలల్లో పూర్తి స్థాయి పోస్టులు భర్తీ చేయకపోవడంతో కొన్నేళ్లుగా హావర్లీబెస్ట్ టీచర్లతో పని చేయిస్తున్నారు. యేటా వేసవి రాగానే వారిని తీసివేయడం పాఠశాలలు పునఃప్రారంభం అయినప్పుడు రీ ఎంగేజ్ చేయడం ఆనవాయితీగా నడుస్తుంది. కానీ వారిని తగిన సమయంలో రెన్యువల్ చేయడంలో ప్రభుత్వనిర్లక్ష్యం వల్ల తరగతుల నిర్వహణకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఉన్న బోధన సిబ్బందిపై అదనపు భారం పడుతున్నది. ఉపాధ్యాయులకు దశాబ్దకాలంగా బదలీలు, పదోన్నతులు లేవు. నూతన జోనల్‌వ్యవస్థ ప్రకారం ఇంకా క్యాడర్ విభజన జరగలేదు. ఆదర్శ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు లేక మెడికల్ రీయింబర్స్‌మెంట్ సదుపాయం లేకపోవడం వల్ల పదుల సంఖ్యలో ఉపాధ్యాయులు ఆస్పత్రుల పాలై లక్షల్లో వైద్యం చేయించుకుని అప్పుల పాలైనారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ తెలంగాణ ఇంక్రిమెంట్ సదుపాయం ఉన్న మోడల్ స్కూలు ఉపాధ్యాయులకు మాత్రం ఇవ్వడంలేదు. అలాగే ప్రతి నెలా చెల్లించే జీతం విద్యాశాఖ కమిషనర్ చెక్ ద్వారా ప్రిన్సిపాల్ అకౌంట్లో జమ చేస్తున్నారు. ఈ పద్ధతి వల్ల సకాలంలో జీతాలు అందడంలేదు. సర్వీస్‌లో ఉండి చనిపోయిన ఉపాధ్యాయుల స్థానంలో కారుణ్య నియామకాల ద్వారా నియమకాలు చేపట్టడం లేదు. గ్రూప్ ఇన్సూరెన్స్ లేదు. సిపిఎస్ సొమ్ముకు మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేయడంలేదు. ఒక్కో ఆదర్శ పాఠశాలలో 800-1000 మంది విద్యార్థులు ఉండగా ఒకే ఒక్క ఫిజికల్ డైరెక్టరేట్ విధులు నిర్వహించడం కత్తిమీద సాముల తయారైంది. ఆదర్శపాఠశాల ఉపాధ్యాయుల నాణ్యమైన కోరికల్ని రాష్ట్రప్రభుత్వం తీర్చేవిధంగా ప్రయత్నాలు ప్రారంభించాలి. అలాగే ఆదర్శపాఠశాలలో చదువుతున్న అందరు విద్యార్థులకు కాకుండా కనీసం అందరూ బాలికలకైనా వసతి గృహ సదుపాయం కల్పించాలి. శాశ్వత ఉపాధ్యాయుల నియామకం, మౌలిక వసతుల కల్పన జరిగినప్పుడే ఆదర్శపాఠశాలల్లో విద్యా ప్రమాణాల నాణ్యత పెరుగుతుంది. ●

# మద్యనిషేధ కమిటీ ప్రయోజనం?

డా.ముచ్చుకోట సురేష్‌బాబు

రాష్ట్రమంత్రి గుడివాడ అమర్‌నాథ్ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ మద్యనిషేధం మా మేనిఫెస్టోలో లేదు. ఉన్నదని ఎవరైనా నిరూపిస్తే ఎలాంటి చర్చకైనా రెడీ. మద్యనిషేధం లేనప్పుడు దానికి ఒక కమిటీ ఛైర్మన్, సిబ్బందికి ప్రతినెల లక్షలు ఖర్చు చేయడం ఎందుకుదండగ. కరోనా మొదటి దశలో తాగుబోతులను లైన్‌లో పెట్టడానికి ప్రభుత్వ టీచర్ల సేవలు వినియోగించుకున్నారు. మద్యనిషేధంపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం మద్యం అమ్మకాలద్వారా ఆదాయ వనరులను సమకూర్చుకుంటున్నది. ప్రభుత్వ వైన్ షాపులలోమద్యం ధరలను అమాంతం పెంచేయడంతో పొరుగురాష్ట్రాలనుండి అక్రమ మద్యం ఏరులైపారింది. దీనిని కట్టడి చేయడానికి నానాతంటాలు పడిన ప్రభుత్వం చివరికి ధరలను కొంతమేర తగ్గించకతప్పదు. పైపెచ్చు అనేకరకాల కొత్త రకంగా బ్రాండ్లను మార్కెట్‌లోకి విడుదల చేసి అప్పటివరకు ఉన్న బ్రాండ్లో దాదాపు 90శాతం బ్రాండ్లుఎత్తేసింది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యపాన నిషేధం దిశగా అడుగులు పడినట్లు కనిపించినా ఆ తర్వాతికాలంలో మాత్రం ఆ దిశగా తీసుకుంటున్నచర్యలు మాత్రంశూన్యం అనేచెప్పాలి. వీరు పంపిణీ చేస్తున్న మద్యం తయారీకి పదిరూపాయలు అయితే ప్రభుత్వం రెండు వందలకు అమ్ముతున్నది. 2019లో కొత్త ప్రభుత్వం ఏర్పడే నాటికి రాష్ట్రంలో అప్పటికే ఉన్న 4,380 వైన్‌షాపులు ఉండగా వాటిని, 3,500కు తగ్గించడంతోపాటు వీటిని ప్రభుత్వమే నడిపేలాచర్యలు తీసుకున్నారు. ప్రతియేటా 20 శాతం వైన్ షాపులను తగ్గిస్తూ ఐదేళ్లకాలంలో పూర్తిగా వైన్‌షాపులు ఎత్తేస్తామని అప్పట్లోప్రభుత్వం ప్రకటించింది. మద్యం తాగాలంటే ప్రజలు భయపడే పరిస్థితులు కల్పిస్తామని, పెద్దపెద్ద మాల్స్, ఐదునక్షత్రాల హోటల్‌లో మాత్రమే మద్యం అందుబాటులో ఉండేలా చేస్తామని అక్కడ కూడా ధరలు భారీగా ఉండేలా చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అధికారంలోకి రాగానే మూడు దశల్లో పూర్తి మద్యపాన నిషేధం చేస్తానని తన పాదయాత్ర సమయంలోనే సంచలన ప్రకటన చేశారుజగన్. తొలి దశలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బెల్ట్‌షాపులపై ఉక్కుపాదం మోపుతామని, రెండోదశలో మద్యపానం వలన కలిగేనష్టాలను ప్రజలకు తెలియచేసే విధంగా ప్రభుత్వం తరపున క్యాంపైన్ నిర్వహిస్తామని, చివరి దశలో మద్యంరేట్లను విపరీతంగా పెంచుతామని, పేదల జీవితాల్లోకి మద్యం రాకుండా చేస్తామని జగన్ హామీ ఇచ్చారు. ప్రభుత్వానికి అతిపెద్ద ఆదాయవనరైనప్పటికీ రిస్క్ తీసుకుని మద్యం రేట్లను పెంచుతామని చెబుతూ, మద్యం తయారు చేసినా, అమ్మినా ఏడేళ్ల శిక్ష విధించేలా చట్టసవరణ చేస్తామని అప్పట్లో స్పష్టం చేశారు. మూడు దశల్లో మద్యాన్ని నిషేధించేందుకు రిహాబిలిటేషన్ సెంటర్లుసహా అవసరమైన అన్ని చర్యలు చేపట్టడమే కాకుండా అందుకోసం కొత్త చట్టంతో పాటు ప్రత్యేక యంత్రాంగాన్ని సైతం ఏర్పాటు చేయబోతోంది జగన్ సర్కార్. మూడు దశల్లో మద్యపాన నిషేధ ప్రక్రియ కొనసాగిస్తూ 2024 నాటికి పూర్తిగానిషేధం విధిస్తామని, సంపూర్ణ మద్యనిషేధంఅమలు చేసిన తర్వాతే2024లో ఓట్లు అడిగేందుకు మళ్లీ మీవద్దకు వస్తానని జగన్ పలుమార్లు హామీలుచేశారు. మద్యపాన నిషేధ హామీని నవరత్నాల్లో కూడా చేర్చారు. అయితే మద్యపాన నిషేధం అమలు



చేసే అంశం ఇప్పుడు రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారుతోంది. మద్యంపైన ప్రభుత్వానికి భారీ ఆదాయం సమకూరుతోంది. ఇక అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో 1446 మద్యం షాపులు తగ్గించారు. 43వేల బెల్టుషాపులు తొలగించారు. షాపుల పనివేళలు కుదించారు. షాపుల్లో తాగడానికి అవకాశం ఉన్న పర్మిట్ రూమ్‌లు రద్దుచేశారు. కానీ మద్యంఅమ్మకాలు మాత్రం తగ్గలేదు. పైగా గతం కంటే ఆదాయం పెరిగింది. మద్యంపైన షాక్‌కొట్టేలా ధరలు పెంచామని ప్రభుత్వం ఓపెన్‌గా చెబుతోంది. తమకు అధికారమిస్తే ఆంధ్రప్రదేశ్‌లో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలుచేస్తామని, ఫైవ్‌స్టార్ హోటళ్లలో తప్ప ఎక్కడా మద్యం దొరకనివ్వమని చెప్పింది. అయితే ఇప్పుడు మద్యం ద్వారా వచ్చే ఆదాయానికి బానిసయింది జగన్ ప్రభుత్వం. 2019-20లో ఎక్సైజ్ టాక్స్ రూపంలో ప్రభుత్వానికి 6,914 కోట్ల ఆదాయం వచ్చింది. ఆ తరువాత ఇబ్బడిముబ్బడిగా పెంచిన రేట్లతో 7,931కోట్ల ఆదాయం అంచనా వేయగా, ఏకంగా 11,535 కోట్ల ఆదాయం వచ్చింది. ఎక్సైజ్ టాక్స్‌తోపాటు మద్యం మీదవచ్చే వ్యాట్ ఆదాయం కూడా కలిపితే మద్యం వల్ల ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం దాదాపుగా 18వేల కోట్లు. ఇక కరోనా కారణంగా ఆర్థిక మందగమనం, అలాగే ఆర్థిక క్రమశిక్షణ లోపించడం కారణంగా అప్పులు దొరికే పరిస్థితిలేకపోవడంతో ఈ ఆదాయం మీదే ప్రభుత్వం ఆశలన్నీ పెట్టుకుంది. 2021-22 సంవత్సరం బడ్జెట్‌లో ఎక్సైజ్‌టాక్స్‌తో మాత్రమే 15వేల కోట్ల ఆదాయం అంచనావేసింది. వ్యాట్ ద్వారా ఇంకో ఐదువేల కోట్లు ఆదాయం వస్తాదని అనుకుంటే ఇరవైవేల కోట్ల ఆదాయం మద్యం ద్వారా సమకూరుతుందని ప్రభుత్వంఅంచనా. సహజంగా మద్యం నుండి వచ్చే ఆదాయం ఎప్పుడు అంచనాలకు మించే ఉంటుంది. అంటే ఈసారి మద్యం నుండి వచ్చే ఆదాయం బంపర్‌గాఉండబోతుంది. పైగా దీనిబట్టి అధికరాబడి కోసం ప్రభుత్వం త్వరలో మద్యం రేట్లు కూడా ఇతోధికంగా పెంచబోతుందని అర్థం అవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మద్యం దుకాణాలను ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ నిర్వహిస్తున్నందున ఆ ప్రభావం అమ్మకాలపై పడింది. అయినా చివరకు ప్రభుత్వానికి ఆదాయం పెరిగింది. బేవరేజెస్ కార్పొరేషన్ బార్లకు సరఫరా చేసే మద్యంపై అదనపు రిటైల్ టాక్స్‌వసూలు చేస్తుండడంతో ప్రభుత్వానికి మరింత ఆదాయం వస్తోంది. ఇటీవల కాలంలో మద్యం అమ్మకాలు పెరగడానికి ప్రధాన కారణం ప్రభుత్వం ధరలు తగ్గించడమేనని తెలుస్తోంది. రాష్ట్రంలో మద్యం అక్రమ రవాణా పెరిగిపోవడం, ఇతర రాష్ట్రాల నుంచి సులువుగా మద్యాన్ని తెచ్చుకునే అవకాశం ఉండటంతో ఆ ప్రభావం క్రమంగా అమ్మకాలపై పడుతోంది. రాష్ట్రంలో మద్యం అమ్మకాల సరళిలో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నా, ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న మద్యపాన నిషేధంపై ఎలాంటి ప్రభావం చూపలేదు. షాపులు తగ్గించి, రేట్లు పెంచినా మద్యపాన నిషేధం దిశగా ఆశించిన ఫలితాలు కనిపించలేదని ఎక్సైజ్ విభాగం అధికారులు అభిప్రాయపడుతున్నారు. మద్యం అమ్మకాలు పూర్తిగా నిలిపేస్తే తప్ప ప్రభుత్వ లక్ష్యం నెరవేరే అవకాశం లేదు. ఇప్పటికే ఆర్థికంగా దివాలా తీసిన ప్రభుత్వం మద్యం, పెట్రోలు, డీజిల్ అమ్మకాలపై కొంత నష్టనివారణ చేసుకుంటున్నది. ప్రభుత్వ ఎలాగూ నిషేధించదు కనుక మద్యపాన విమోచన ప్రచార కమిటీని రద్దు చేస్తే ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ఉంటుంది. ●

# అల్‌కాయిదా తదుపరి చీఫ్‌గా సైఫ్ అల్ ఆదెల్?

**వాషింగ్టన్,ఆగస్టు 2:** అల్‌ఖైదా ఉగ్రవాదసంస్థ అధినేత అయ్‌మన్ అల్‌జవహిరిని డ్రోన్ల సాయంతో అమెరికా అంతంచేసిన తర్వాత ఇపుడు ఆల్‌ఖైదా తదుపరి చీఫ్ ఎవరన్నది కసరత్తులుచేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా వేలాదిమంది అమాయకుల ప్రాణాలుతీసిన ఉగ్రవాదసంస్థ బాధ్యతలను అప్పగించేందుకు నలుగురు సీనియర్లపేర్లుపరిశీలనలో ఉన్నాయి. అయితే జవహిరి వారసుని ఎంపిక ఎలా జరుగుతుందనేది ఇప్పటికీ తెలియరాలేదు. బిన్‌లాడెన్‌ను 2011లో అమెరికాసైన్యం హతమార్చినతర్వాత ఆల్‌ఖైదా బాధ్యతలను జవహరి స్వీకరించాడు. తాజాగా ఆతడనిఇ కూడా



సిఐఎ మట్టుబెట్టడంతో కొత్తవారసుడి ఎంపికసాగుతోంది. అల్‌ఖైదా ఇన్‌ది ఇస్లామిక్ మఘ్రెబ్‌కు చెందిన సైఫ్ అల్ అదెల్, అబ్దుల్ రహమాన్ అల్‌మఘ్రెబి, యాజిద్ మెబ్రాక్, ల్‌షబాబా ఉగ్రసంస్థకు చెందిన అహ్మద్ దిరియేలపేర్లు రేసులో ఉన్నాయి. అయితే ఆల్‌జవహరి వారసునిగా సైఫ్ అల్ అదెల్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఈజిప్టు ఆర్మీ మాజీ అధికారి అయిన అదెల్ అల్‌ఖైదా వ్యవస్థాపక సభ్యులుట్ల ఒకరు. 1980వ దశకంలో మక్తబ్ అల్‌ఖిదమత్ అనే ఉగ్రవాదసంస్థలోచేరి తర్వాత లాడెన్, జవహరిలను కలిసాడు. తర్వాత తన అనుచరులతో ఈజిప్టియన్ ఇస్లామిక్ జీహాద్‌లోచేరాడు. 80వ దశకలో అఫ్ఘనిస్థాన్‌లోనిరష్యాసైన్యాలతోపోరాటంచేసాడు. బిన్ లాడెన్‌కు సెక్యూరిటీ చీఫ్‌గా వ్యవహరించిన అదేల్‌ను 2001నుంచి ఎఫ్‌బిఐ మోస్ట్‌వాంటెడ్ జాబితాలో ఉంచింది. ఆతని ఆచూకీ చెప్పినవారికి పది మిలియన్‌డాలర్ల నజరానాకూడా ఇచ్చింది. అమెరికా పైరుల హత్యలు ఆస్తులు ధ్వంసంచేయడానికి దేశ జాతీయ రక్షణ సంస్థలనునాశనం చేయడానికి అదెల్‌కుట్రపన్నినట్లు ఎఫ్‌బిఐ వెల్లడించింది. ఇక సైఫ్ ఆదెల్‌కోసం అమెరికా దళాలు 1993నుంచి గాలిస్తున్నాయి. సోమాలియాలోని మొగదిషులోజరిగిన బ్లాక్‌హాక్‌డౌన్ సంఘటనలో 18 మంది అమెరికన్ల హత్యలో ఆదెల్ ఉన్నట్లు ఎఫ్‌బిఐ గుర్తించింది.

లాడెన్‌చనిపోయినతర్వాత అల్‌ఖైదాకు ముఖ్యవ్యూహకర్తగా అదెల్ ఎదిగాడు. మొగదిషు సంఘటన తర్వాతనుంచి ఆతడు ఇరాన్‌లో ఉన్నందున ఆల్‌ఖైదా చీఫ్‌గా నియమించడం కష్టం అవుతుందని మిడిల్ ఈస్ట్ ఇన్‌స్టిట్యూట్ చెపుతోంది. ఇటీవలే మూడు అల్‌ఖైదా అనుబంధ సంస్థలు సైఫ్ ఆదెల్ సూచనలతో పుట్టుకువచ్చాయి.

# మనీలాండరింగ్ కేసులో సోనియా, రాహుల్‌పై ప్రశ్నల వర్షం



## నేషనల్ హెరాల్డ్ కార్యాలయంపై ఇడి దాడులు

**న్యూఢిల్లీ, ఆగస్టు2:** మనీలాండరింగ్ కేసులో భాగంగా మంగళవారం నేషనల్ హెరాల్డ్ కార్యాలయంపై ఇడి దాడులు నిర్వహించింది. ఢిల్లీలోని వార్తా సంస్థ కేంద్ర కార్యాలయంతో సహా 12 ప్రదేశాల్లో ఈ సోదాలు జరుగుతున్నాయి. ఈ తనిఖీల అనంతరం ఆస్తులను అటాచ్ చేయనున్నట్లు తెలుస్తోంది. నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీనికి ఇడి ప్రశ్నించిన సంగతి తెలిసిందే. ఆ విచారణ జరిగిన కొద్ది రోజుల తర్వాత ఈ దాడులు జరగడం గమనార్హం. ఇటీవల మూడు రోజులు 12 గంటలపాటు దర్యాప్తు సంస్థ సోనియాను ప్రశ్నించింది. ఆ సమయంలో 100 ప్రశ్నలు సంధించింది. అంతకు ముందు సోనియా తనయుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కూడా ఇడి ప్రశ్నల వర్షం కురిపించింది. అయిదు రోజులు 150 ప్రశ్నలు వేసి, విచారించింది. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా భారతీయుల వాణిని వినిపించేందుకు 1938లో అప్పటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ హెరాల్డ్ పత్రికను ప్రారంభించారు. అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో పత్రిక నిర్వహణ కొనసాగింది. ప్రస్తుతం యంగ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో 2016లో ఈ వార్తా సంస్థ సేవలు పునః ప్రారంభమయ్యాయి. కాగా ప్రస్తుత దాడులను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటి పలు సమస్యలపై ఎదురవుతున్న ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక ప్రభుత్వం ఈ చర్యలకు పాల్పడుతోందని విమర్శించింది. ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే ప్రశ్నలు అడిగేవారి నోరుమూయించే ప్రయత్నాలు చేస్తోందని మండిపడింది. ఈ వేధింపులు తమ పార్టీ నేతలకు మాత్రమే పరిమితం కాలేదని, ఈ బెదిరింపులకు తామెన్నడూ తలవంచమని కాంగ్రెస్ ప్రతినిధి సయ్యద్ నసీర్ హుసేన్ స్పష్టం చేశారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు13,734, మృతులు 34

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,40,50,009

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ ఆగస్టు2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 13,734 కేసులు నమోదయ్యాయి. 34 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,40,50,009కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,33,65, 890మంది కోలుకోగా 1,39,792మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,26,430కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.49 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.20శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 80,48,285కి చేరగా,78,87,372 మంది వరకు కోలుకున్నారు.1,48,105మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 67,22,411కి చేరింది.అందులో 66, 38,044మంది కోలుకున్నారు. 70, 481మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,08,650కి చేరింది.అందులో 39,57,643మంది కోలు కున్నారు. 40,148మంది మరణించారు. తమిళ నాడులో కరోనా బాధితుల సంఖ్య35, 45,605కి చేరింది. అందులో 34,95, 345 మంది కోలుకున్నారు. 38,032మంది మర ణించారు.

## రేషన్ పంపిణీలో జరిగే నష్టానికి పరిహారం చెల్లించాలి



### ఢిల్లీలో ధర్నాకు దిగిన ప్రధాని సోదరుడు

**న్యూ ఢిల్లీ, ఆగస్టు 2:** రేషన్ దుకాణాలకు రవాణా అయ్యే బియ్యం, గోధుమలు, వంటనూనె, పప్పులు తదితరాలకు జరిగే నష్టానికి నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సోదరుడు ప్రహ్లాద్ మోడి ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నాకు దిగారు. ఆల్ ఇండియా రేషన్ దుకాణాల డీలర్ల ఫెడరేషన్ ఉపాధ్యక్షుడైన ప్రహ్లాద్ మోడి ఫెడరేషన్ సభ్యులతో కలసి జంతర్‌మంతర్ వద్ద బ్యానర్లు కట్టి నినాదాలు చేస్తూ నిరసనలో పాల్గొన్నారు. ఎఐఎఫ్‌పిఎస్‌డిఎఫ్ జాతీయ కార్యదర్శి బిశ్వంబర్ బసు మాట్లాడుతూ తొమ్మిది డిమాండ్లతో మెమోరాండంను ప్రధాన మంత్రికి ఇచ్చేందుకు సిద్ధం చేశామన్నారు. అదేవిధంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కూడా కలుస్తామన్నారు. బియ్యం, గోధుమలు, చక్కెరతో పాటు వంటనూనెలు, పప్పులు రేషన్ షాపులకు జరిగే పంపిణీలో అయ్యే నష్టానికి ప్రభుత్వం డీలర్లకు పరిహారం చెల్లించాలన్నారు. పశ్చిమ బెంగాల్‌లో మాదిరిగా ఉచిత పంపిణీ విధానాన్ని దేశమంతా అమలు చేయాలని కోరుతున్నట్లు విశ్వంబర్ బసు పేర్కొన్నారు. ఆహార వస్తువుల పంపిణీలో జరిగే నష్టానికి పరిహారం చెల్లించేలా సరైన విధానాన్ని తక్షణమే దేశంలోని అన్ని రాష్ట్రాలతో పాటు జమ్మూకాశ్మీర్ కూడా అమలు చేయాలని ఫెడరేషన్ సభ్యులు అన్నారు. రేషన్ దుకాణాల ద్వారా వినియోగదారులకు వంటనూనెలు, పప్పులు, ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్లు అందుతున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రేషన్ దుకాణదారులు బియ్యం, గోధుమలు ఏజెంట్ల నుండి సేకరించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నామన్నారు. మా డిమాండ్లను పార్లమెంటులో టిఎంసి ఎంపి సౌగత్‌రాయ్ ఇదివరకే ప్రస్తావించారని బసు స్పష్టం చేశారు.

# అల్‌జవహారిని అంతమొందించాం

## అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ప్రకటన

**వాషింగ్టన్,ఆగస్టు 2:** అల్‌ఖైదా చీఫ్ అల్‌జవహరినీ హతమార్చినట్లు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ అధికారికంగా వెల్లడించారు. ఆఫ్ఘనిస్తాన్ రాజధాని కాబూల్‌లోజరిపిన డ్రోన్ దాడిలో జవహరిని అంతమొందించినట్లు ఆయన తెలిపారు. అమెరికా కాలమానం ప్రకారం సోమవారం సాయంత్రం బైడెన్ శ్వేతసౌధం నుంచి ప్రత్యేక ఒదేశం ఇచ్చి ఆపరేషన్ వివరాలు తెలిపారు. 9/11 మృతుల కుటుంబాలకు న్యాయంజరిగిందని బైడెనన తెలిపారు. చఅమెరికా ప్రజలకు హాని కలిగిస్తే ఎక్కడ దాక్కున్నా మట్టుబెడతామని హెచ్చరించారు. ఆతడు ఇంకెప్పటికీ ఆఫ్ఘనిస్థాన్ ఉగ్రవాదులకు సురక్షిత స్వర్గధామంగా మార్చలేడు. ఎందుకంటే ఆతడు హతమయ్యాడు. ఉగ్రవాదనేతను మట్టుబెట్టామని, ఉగ్రవాదులెవరూ మిగలకుండా మేం తీవ్రకృషి చేస్తామని, 9/11 దాడిలోప్రాణాలు కోల్పోయిన మూడువేలమంది కుటుంబాలబాధకు ఆవేదనకు జవహరి మరణం ఒక ముగింపు అని ఆయన అన్నారు. వారికి న్యాయంజరిగిందనే బైడెన్ టెలివిజన్ ప్రసంగంలో తెలిపారు. కాగా ఈ ఆపరేషన్‌కు బైడెన్ గతనెల 25వ తేదీ ఆమోదం తెలిపారు. ఆఫ్ఘన్ కాలమానంప్రకారం ఆదివారం ఉదయం విజయవంతంగాచేపట్టారు. జవహరి కాబూల్‌లోని తన నివాసంలోని బాల్కనీలో ఉండగా రెండు హెల్‌ఫైర్ క్షిపణులు ఆతడిని లక్ష్యంగాచేసుకున్నాయి.

కేవలం జవహరీ మాత్రమే ఈ ఆపరేషన్‌లో మట్టుబెట్టేవిధంగా ప్లాన్‌చేసారు. భవనంలోని ఒక అంతస్తు మాత్రమే ధ్వంసం అయింది. మిగతా భవనం చెక్కుచెదరలేదు. జవహరి కుటుంబసభ్యులకు కూడా ఎలాంటి హాని జరగలేదని సిఐఎ అధికారులు తెలిపారు. ఆపరేషన్ సమయంలో జవహరి భార్య, కుమార్తెలు, మనవళ్లు అందరూ అదేభవనంలో ఉన్నారు.



## పాకిస్థాన్ హెలికాప్టర్ ప్రమాదంలో

# ఆరుగురు మిలటరీ అధికారులు మృతి

**ఇస్లామాబాద్,ఆగస్టు 2:** పాకిస్తాన్ ఆర్మీకి చెందిన ఉన్నతాధికారి ఆర్మీజనరల్‌మరో ఐదుగురు సీనియర్ మిలిటరీ అధికారులు హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయారు. బెలూచిస్తాం ప్రావిన్స్‌లోని వరద పీడితప్రాంతాల్లో పునరావాస చర్యలను పరిశీలించేందుకు వెళ్లిన వీరి హెలికాప్టర్ కుప్పకూలడంతో అక్కడికక్కడే చనిపోయారు. కమాండర్ 12 కార్ప్స్ లెఫ్టినెంట్‌జనరల్ సర్ఫరాజ్ ఆలీ ఈ పునరావాస చర్యలను పర్యవేక్షిస్తున్నారు. లాస్బెలావద్ద మూసాగౌత్‌ప్రాంతంలో హెలికాప్టర్ శకలాలు కనిపించాయి. హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్న ఆరుగరు అధికారులు, సైనికులు లెఫ్టినెంట్ జనరల్ సర్ఫరాజ్ ఆలీలు చనిపోయారని మేజర్ జనరల్ బాబర్ ఇఫ్తికర్ తెలిపారు. వాతావరణం సక్రమంగా లేకపోవడంవల్లనే ఈప్రమాదం జరిగిందని పాకిస్థాన్ ఆర్మీ ఏవియేషన్ హెలికాప్టర్లను వరద పునరావాస కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు. బెలూచిస్తాన్‌లోని లాస్ బేలాలో ఉన్న తరుణంలోనే హెలికాప్టర్‌కు ఎటిసితో సంబంధాలు తెగిపోయాయి. సర్ఫరాజ్ ఆలీతోపాటే మేజర్ సయ్యద్, మేజర్ తల్హా పైలట్ కోపైలట్‌లుగా ఉన్నారు. ఇక కోస్ట్‌గార్డ్‌జనరల్ బ్రిగేడియర్ అమ్జద్, ఇంజనీం బ్రిగేడియర్ ఖాలిద్ చీఫ్‌నాయక్ ముదాస్సిరలున్నారు. సాయంత్రంహెలికాప్టర్ బయలుదేరిందని, కరాచిలో లాండింగ్ కావాలిన ఉండగా ఎటిసితో సంబంధాలు తెగిపోయాయని మిలిటరీ అధికారులు తెలిపారు. బెలూచిస్థాన్ ప్రావిన్స్‌లో భారీ వర్షాలు వరదలు సంభవించి కల్లోలం సృష్టిస్తున్నాయి. మొత్తం 478 మంది చనిపోయినట్లు తేలింది. ఆర్మీ, ఇతర అధికార యంత్రాంగాలు ఇపుడు అక్కడ పునరావాస చర్యల్లో నిమగ్నం అయి ఉన్నాయి.



## టేకాఫ్‌కు ముందు.. విమానం కిందకు దూసుకొచ్చిన కారు !

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** దేశీయ విమానయాన సంస్థ ఇండిగోకు చెందిన ఓ విమానానికి తృటిలో పెను ప్రమాదం తప్పింది. ఢిల్లీ ఎయిర్‌పోర్టులో ఇండిగో విమానం టేకాఫ్ అయ్యేందుకు సిద్ధమవుతుండగా, మరో విమానయాన సంస్థ గో ఫస్ట్‌కు చెందిన కారు ఒకటి దాని కిందకు దూసుకొచ్చింది. విమానం చక్రాన్ని ఢీకొట్టే ప్రమాదం కొద్దిలో తప్పింది. మంగళవారం ఉదయం ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలోని టెర్మినల్ 2 స్టాండ్ నంబర్ 201 వద్ద ఈ ఘటన చోటు చేసుకంది. ఈ స్టాండ్ వద్ద ఢిల్లీ నుంచి పాట్నా వెళ్లందుకు ఇండిగో విమానం సిద్ధంగా ఉంది. మరికొద్ది నిమిషాల్లో టేకాఫ్ ఉండగా, గో ఫస్ట్‌కు చెందిన ఓ మారుతి స్విఫ్ట్ డిజైర్ కారు విమానం ముందు భాగం కిందకు దూసుకొచ్చింది. అప్రమత్తమైన కారు డ్రైవర్ వెంటనే ఆపడంతో విమానం వైరల్‌గా మారాయి.

దీంతో ఎయిర్‌పోర్టు అధికారులు వెంటనే అక్కడకు చేరుకుని కారు డ్రైవర్ మద్యం సేవించాడా లేదా అని తెలుసుకునేందుకు బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించారు. అయితే ఈ పరీక్షల్లో అతడిని నెగెటివ్‌గా తేలినట్లు అధికారులు తెలిపారు. ఘటనపై డిజిసిఎ దర్యాప్తునకు ఆదేశించింది. కాగా ఈ ప్రమాదంపై అటు ఇండిగో గానీ, ఇటు గో ఫస్ట్ సంస్థ గానీ స్పందించలేదు.

# ఒక్కరోజులోనే 4.30 లక్షల కేసులు నమోదు

**జెనీవా,ఆగస్టు 2:** ప్రపంచదేశాల్లో కరోనా ఉధృతి మళ్లీ పెరిగింది. రోజురోజుకూ లక్షల్లోనే కేసులునమోదవుతున్నాయి. గడచిన 24 గంటల్లో ప్రపంచ వ్యాప్తంగా 4.30 లక్షలమందికి కరోనాసోకింది. ప్రతి పదిలక్షల జనాభాలో 74,833 మందికి కరోనాసోకుతుంటే 824 మంది చనిపోతున్నారు. ప్రపంచదేశాల్లో బుధవారం నాటికి 58.33 కోట్లమందికి కరోనాసోకితే వారిలో 64.22 లక్షలమంది చనిపోయారు. మరో 42,120 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 55.38 కోట్లకుపైగా నమోదు కాగా మరో 2.30 కోట్లమంది వరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 21.58 కోట్లమంఇకి కరోనాసోకి 18.78 లక్షలమంది చనిపోయారు. మరో 8007 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.62 కోట్లకుపైగా నమోదుకాగా మరో 77.33 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.06 కోట్లమందికి కరోనాసోకి 15.05 లక్షలమంది చనిపోయారు. మరో 9833 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.34 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 56.68 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.05 కోట్లమందిక ఇకరోనాసోకి వారిలో 14.49 లక్షలమంది చనిపోయారు. మరో 12,256 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. రికవరీలు 16.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 70.11 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.23 కోట్లమందికి కరోనాసోకింది. వారిలో 13.16 లక్షలమంది చనిపోయారు.మరో 10,554 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 5.94 కోట్లకుపైగా నమోదుకాగా మరో 15.36 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.25 కోట్ల కుపైగా కరోనాకేసులు నమోదు కాగా వారిలో 2,56, 890 మంది చని పోయారు. రికవరీలు 1.17 కోట్లకు పైగా ఉన్నాయి. మరో 5.63 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.14 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 16,950 మంది చనిపోయారు. రికవరీలు 1. 09 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5, 01 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతూనే ఉన్నారు.

**ప్రపంచంలో 58.33 కోట్లమందికి వైరస్**
**64.22 లక్షల మంది మృతి**

## త్వరలో మంకీపాక్స్ వ్యాక్సిన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** దేశవ్యాప్తంగా మంకీపాక్స్ వైరస్ కేసులు పెరుగుతున్నాయి. వాటితో పాటే భయాలూ పెరుగుతున్నాయి. కేరళలో ప్రారంభమైన ఈ మంకీపాక్స్ కేసులు ఇతర రాష్ట్రాలకూ వ్యాపిస్తున్న నేపథ్యంలో మంకీపాక్స్ వ్యాక్సిన్ కోసం జనం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే వ్యాక్సిన్ కారణంగానే కరోనా వ్యాప్తి తగ్గిందని భావిస్తున్న జనం, ఇప్పుడు మంకీపాక్స్‌కు కూడా వ్యాక్సిన్ తీసుకుందామనే భావనలో ఉన్నారు. అలాంటి వారి కోసం మంగళవారం కేంద్రం క్లారిటీ ఇచ్చింది. మంకీపాక్‌సపై అవగాహన కల్పించేందుకు తీసుకున్న చర్యలపై రాజ్యసభలో ఎంపీలు మంగళవారం కేంద్రాన్ని ప్రశ్నించారు. దీనిపై స్పందించిన ఆరోగ్యమంత్రి మన్ సుఖ్ మాండవీయ, కేంద్ర ప్రభుత్వం మంకీపాక్స్‌పై ఇప్పటికే టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసిందని, వాధిపై అవగాహన పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పని చేస్తున్నందున ప్రజలు భయాందోళనలకు గురికావద్దని ఆయన కోరారు. మంకీపాక్స్ వ్యాధికి సంబంధించిన వ్యాక్సిన్‌ల గురించి సభ్యులు అడిగిన ప్రశ్నపైనా మంత్రి మాండవీయ స్పందించారు. మంకీపాక్స్ వ్యాధికి సరైన టీకాను కనుగొనడానికి ఇంకా అధ్యయనాలు జరుగుతున్నాయని ఆరోగ్య మంత్రి చెప్పారు. వ్యాధి సోకిన వారితో సన్నిహిత సంబంధంలో ఉన్న వ్యక్తులను మాత్రమే కాంటాక్ట్ ట్రేసింగ్, టీకాలు వేయడం అవసమరని ఆయన వెల్లడించారు. అలాగే ఈ వ్యాధికి దేశవ్యాప్తంగా వ్యాక్సినేషన్ అవసరం లేదన్నారు. మన శాస్త్రవేత్తలు మంకీపాక్స్ వైరస్‌ను వేరు చేశారని ఆయన వెల్లడించారు. వారు భారతదేశంలోనే వ్యాక్సిన్‌ను కూడా అభివృద్ధి చేస్తారని తాను కచ్చితంగా అనుకుంటున్నానని కేంద్ర మంత్రి మన్ సుఖ్ మాండవీయ స్పష్టం చేశారు.

# ఒప్పో, షావోమి,వివో కంపెనీలకు నోటీసులు

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** చైనా మొబైల్‌తయారీ సంస్థలు పన్ను ఎగవేతలకు సంబంధించి మూడు చైనా కంపెనీలకు నోటీసులు జారీచేసినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రాజ్యసభలో ప్రకటించారు. అనుబంధ ప్రశ్నోత్తరాల సమయంలో ఆమె మాట్లాడుతూ ఒప్పో, వివోఇండియా, షావోమి కంపెనీలకు ఈనోటీసులు జారీచేసామన్నారు. డిఆర్‌ఐ ఇందుకు సంబంధించి ఒప్పో కంపెనీ 4389 కోట్ల రూపాయలు కస్టమ్స్ సుంకం చెల్లించాలని నోటీసు ఇచ్చిందన్నారు. కంపెనీ సుంకాల ఎగవేత 2981 కోట్లవరకూ ఉందని వెల్లడించారు. అలాగే ఉత్పత్తుల విలువలు తక్కువ కట్టడంద్వారా సుంకాలను మరింత తగ్గించి చెల్లించినట్లు తేలింది. ఈ విధంగా మొత్తం 1408 కోట్లను ఎగవేసినట్లు తేలింది. కంపెనీలు స్వచ్ఛందంగా 450 కోట్లు డిపాజిట్‌చేసేందుకు ముందుకువచ్చాయని, డిపాజిట్‌చేసారని నిర్మలా తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మరో 18 కంపెనీలపై



## పన్ను, సుంకాల ఎగవేతలపై కఠిన చర్యలు

### పార్లమెంటులో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

అయితే 4389 కోట్లు డిమాండ్ ఉందని తెలిపారు. షావోమి కూడా అసెంబ్లింగ్ ఎంఐ ఫోన్ల డీల్స్‌లో అవకతవకలకు పాల్పడినట్లు గుర్తించామని, తద్వారా సుంకాలను ఎగవేస్తున్నారని వివరించారు. మూడు షోకాజ్ నోటీసులు జారీచేసినట్లు తెలిపారు. వారు సుంకం బకాయి 653 కోట్లవరకూ ఉందని, మూడు షోకాజ్‌నోటీసులకుగాను వారు ఇప్పటివరకూ కేవలం 46 లక్షలు మాత్రమే డిపాజిట్‌చేసినట్లు తెలిపారు. ఇక మూడో కంపెనీ వివో ఇండియాకు 2217 కోట్లు చెల్లించాలని నోటీసు ఇచ్చామని, వారు ఇప్పఇవరకూ 60 కోట్లుమాత్రమే స్వచ్ఛందంగా దృష్టిసారించిందని, వివోగ్రూప్ అధీనంలోనే ఈకంపెనీలున్నట్లు తెలిపారు. వారుకూడా 62 కోట్లరూపాయలు డిపాజిట్‌చేసారని, అయితే మాతృకంపెనీ భారత్ బయట ఉన్నదని, మొత్తం 1.25 లక్షలకోట్ల అమ్మకాలుచేసినట్లు గుర్తించామన్నారు. మొత్తం 1.25 లక్షలకోట్ల విక్రయాల్లో వివో ఈ 18 కంపెనీల ద్వారానే భారీ మొత్తాలను తరలించిందని, వివో ఇండియాకు వచ్చిన మొత్తం రాబడులను తరలించినట్లు గుర్తించామన్నారు. అయితే కంపెనీ మాత్రం 0,62 లక్షలకోట్లు మాతృకంపెనీకి తరలించినట్లు కూడా దర్యాప్తులో తేలిందని వాటిపైనా చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.

## ముంబయి ప్రజలకు గవర్నర్ కోశ్యారి క్షమాపణలు

**ముంబయి, ఆగస్టు 2:** దేశ ఆర్థిక రాజధాని ముంబయి ఆర్థికస్థితిని ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేసి వివాదాలకు తెరలేపిన మహారాష్ట్ర గవర్నర్ నేడు క్షమాపణలు చెప్పారు. రాష్ట్ర ప్రజలు తనను క్షమించాలని కోరుతూ ట్విటర్ వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు. గుజరాతీలు, రాజస్థానీలు మహారాష్ట్ర నుంచి మరీ ముఖ్యంగా ముంబయి, ఠాణెను విడిచివెళ్లిపోతే ఈ రాష్ట్రంలో డబ్బేం మిగలదు. ముంబయి దేశ వాణిజ్య రాజధానిగా ఉండే అర్హత కోల్పోతుంది అని అన్నారు. కాగా, గవర్నర్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. పలు పార్టీలు ఆయన వ్యాఖ్యలను ఖండించాయి. దీనిపై ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే తీవ్రంగా స్పందించారు. గవర్నర్ హిందువుల మధ్య విభజన తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆయన వ్యాఖ్యలు మరాఠీ ప్రజలను అవమానించడం కిందికే వస్తాయి. ఆయన్ను ఇంటికి వెళ్లగొట్టాలా అన్న అంశంపై ప్రభుత్వం నిర్ణయించుకునే సమయం వచ్చింది. కోశ్యారీ కూర్చొన్న స్థానాన్ని గౌరవించడం కోసం ఇంకెంత కాలం మౌనంగా ఉండాలో తెలియడం లేదు. ఈ వ్యాఖ్యలపై ఆయన వెంటనే క్షమాపణలు చెప్పాలి అంటూ ఉద్ధవ్ తీవ్రంగా స్పందించారు. కష్టపడి పనిచేసే మహారాష్ట్ర ప్రజలను గవర్నర్ అవమానించారంటూ శివసేన నేత సంజయ్‌రౌత్ విమర్శించారు. ఈ అంశంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ స్పందిస్తూ అవి గవర్నర్ వ్యక్తిగత వ్యాఖ్యలు అని, వాటికి తాను మద్దతివ్వబోనని వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే కోశ్యారీ దిద్దుబాటు చర్యలు చేపట్టారు. మహారాష్ట్ర ప్రజలు పెద్దమనసు చేసుకుని నన్ను క్షమిస్తారని ఆశిస్తున్నా అంటూ ప్రకటన విడుదల చేశారు. కొంతమందిని ఉద్దేశించి మాట్లాడుతున్న క్రమంలో తాను తప్పుగా మాట్లాడి ఉండవచ్చని పేర్కొన్నారు. మరాఠా ప్రజలను కించపరిచే ఉద్దేశం తనకు లేదని, తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని గతంలోనే గవర్నర్ వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు.

## భారత్ వాయుసేన కార్యకలాపాలపై చైనా అభ్యంతరం

**చైనా, ఆగస్టు 2:** భారత వాయుసేన వాస్తవాధీన రేఖ వద్ద నిర్వహిస్తోన్న కార్యకలాపాలపై చైనా అభ్యంతరం వ్యక్తం చేసింది. ముఖ్యంగా తూర్పు సెక్టార్ విషయంలో చైనా అభ్యంతరం చెబుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. వాస్తవాధీన రేఖ వద్ద దళాలు, నిర్మాత సామగ్రిని తరలించడానికి భారత్ హెలికాప్టర్లను వినియోగిస్తోంది. గత కొద్ది వారాలుగా భారత్ వైపు భూభాగంలో డ్రోన్ ఆపరేషన్లు కూడా నిర్వహిస్తోంది. వీటిపై స్థానిక కమాండర్లతో చైనా అధికారులు మాట్లాడినట్లు సమాచారం. ఇటీవల జూన్‌లో చైనాకు చెందిన ఓ యుద్ధ విమానం వాస్తవాధీన రేఖ సమీపంలో ఎగిరింది. ఈ నేపథ్యంలో దీనిపై 16వ విడత చర్చల్లో మాట్లాడుకొన్నారు. ఇటువంటి కార్యకలాపాలు నిర్వహించే సమయంలో ఇరు పక్షాలు పరస్పరం సమాచారం ఇచ్చిపుచ్చుకోవాలని నిర్ణయించారు. గతంలో చైనా చొరబాట్లను పరిశీలిస్తే అత్యధికంగా ఈ సీజన్‌లో చేసినవే ఉంటాయి. గతేడాది చూస్తే సెప్టెంబర్-అక్టోబర్ మధ్య భారత దళాలు ఒక సారి చైనా చొరబాట్లను అడ్డుకొన్నాయి. ఈ ఘటన అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్‌లో చోటు చేసుకొంది.



## తమిళ చిత్ర పరిశ్రమలో ఐటి దాడుల కలకలం

**చెన్నై, ఆగస్టు 2:** తమిళ సినిమా పరిశ్రమలో మంగళవారం ఐటి దాడులు కలకలం సృష్టిం చాయి. పలువురు నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు పన్ను ఎగవేతలకు పాల్పడ్డారనే ఆరోపణల నేప థ్యంలో ఆదాయ పన్ను శాఖ సోదాలు చేపట్టింది. చెన్నై మధురైలోని 40కి పైగా ప్రదేశాల్లో ఈ తనిఖీలు కొనసాగుతున్నట్లు సంబంధిత అధి కారులు వెల్లడించారు. మంగళవారం ఉదయం ఆరు గంటల నుంచి ఈ సోదాలు ప్రారంభ మయ్యాయి. కలైపులి థాను, ఎస్ఆర్ ప్రభు, అన్బు చెళియాన్, జ్ఞానవేల్ రాజా సహా పలు పది నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్ల ఆస్తులపై దాడులు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. చెళియాన్ నివాసం, ఆయనకు చెందిన గోపురం సినిమా కార్యాలయంపై కూడా దాడులు సాగుతున్నాయి. ఆయనపై ఈ దాడులు జరగడం ఇది మూడోసారి కావడం విశేషం. ఇదివరకు 2020 ఫిబ్రవరిలో చెన్నైలోని అన్బు చెగియాన్‌కు చెందిన నివాసంలో ఐటిదాడులు జరిగాయి.

# ఉప్పొంగిన మాధవరం తోలువాగు

## భారీ వర్షానికి నీట మునిగిన పంటపొలాలు

## ప్రభుత్వం ఆదుకోవాలంటున్న రైతులు

మంత్రాలయం,ఆగస్టు 2,ప్రభాతవార్త: మంత్రాలయం మండలంలో సోమవారం రాత్రి భారీ వర్షం కురిసింది.ముఖ్యంగా మండల పరిధిలోని మాధవరం,రాంపురం,కాచాపురం,రచ్చుమర్రి,మాలపల్లి,పరమాన్‌దొడ్డి,సింగరాజనహళ్ళి,వగరూరు,వి.తిమ్మాపుర ం,బూదూరు, సూగూరు, చిలకలడోణ, కల్లుదేవకుంట, చెట్నహళ్ళి, మంత్రాలయం గ్రామాల్లో ఈ భారీ వర్షం కురిసింది.మండలంలో సుమారు 44.2 ఎంఎం వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.మండలంలో కురిసిన ఈ భారీ వర్షానికి మండలంలోని పలు గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటలు నీట మునిగాయి. మండల పరిధిలోని మాధవరం, రచ్చుమర్రి గ్రామాల్లోని పంట పొలాల్లో ఈ వర్షపునీరు మోకాళ్ళ లోతు వచ్చి చేరింది.గత రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి పొలాలు ఇంకా ఆరనేలేదు.మరలా ఇప్పుడు భారీ వర్షం కురియడంతో రైతులు సాగుచేసిన పత్తిమొక్కలు కుళ్ళిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండల వ్యవసాయశాఖ అధికారి గణేష్,ఏఈఓ నరసింహుడు ఆధ్వర్యంలో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు.మాధవరం గ్రామంలో సుమారు 250 ఎకరముల పంట పొలాల్లో వర్షపునీరు ఆగినట్లు అధికారులు గుర్తించారు.అదేవిధంగా రచ్చుమర్రి గ్రామంలో సైతం పంటలు మునిగినట్లు రైతులు పేర్కొన్నారు.ఈ భారీ వర్షానికి



మండలంలోని మాధవరం గ్రామ శివారులో ఉన్న తోలువాగు ఉప్పొంగింది.వాగుపైన సుమారు ఐదు అడుగుల ఎత్తువరకు వర్షపునీరు ప్రవహించడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై విచ్చేసే భక్తులు రైలుమార్గం ద్వారా వెళ్ళాలంటే ఈ తోలువాగు దాటి వెళ్ళాలి.ఈ తోలువాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.సుమారు కిలోమీటర్ వరకు రెండు వైపులా వాహనాలు నిలిచిపోయాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప ంటలు నీట మునిగిన రైతులను ప్రభుత్వం రైతులు అదేవిధంగా తోలువాగుపై వంతెన నిర్మించాలని ప్రయాణికులు, భక్తులు కోరుతున్నారు.



# ఆదివాసి గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

## - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ఆదివాసి చెంచు గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పి.రాజన్నదొర అన్నారు. ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల మండలం తుమ్మలబైలు గూడెంలో చెంచు గిరిజన స్వాతంత్ర సమరయోదులు కాంస్య విగ్రహాలను మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర, రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర మాట్డాఉతూ చెంచు గిరిజనులు అడవి తల్లి బిడ్డలుగా అడవిని నమ్ముకుని వాళ్లే కాని, అడవిని అమ్ముకున్న వాళ్లు కాదని అభినందించారు. ప్రభుత్వం మనకు ఇచ్చిన రిజర్వేషన్లు అందిపుచ్చుకుని ప్రతి గిరిజన బిడ్డ భాగా చదివి ఎదిగి విద్యను అభ్యసించి చరిత్ర తిరగరాయాలని దైర్య పరిచారు. ప్రభుత్వ పథకాలు వినియోఇంచుకుని తమ పిల్లలను భాగా చదివించుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అన్ని రంగాల్లో గిరిజనులను అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. చెంచులు సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. చెంచు గిరిజనులు హనుమంతు, బయన్న స్వాతంత్ర్యం సమరయోధులుగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. మహిళా శాసన సభ్యురాలు పద్మ మాట్లాడుతూ గిరిజన హక్కుల కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆంగ్లేయులను ఎదురొడ్డి వెన్ను చూపకుండా ఎంతో దైర్యసాహసాలతో కుడుముల బయన్న హనుమంతప్ప చూపించిన తెగువ మాటల్లో చెప్పలేమని అన్నారు.

ఈ కార్యక్రమంలో గిరిజన శాఖకమీషనర్ కుంభ రవి, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రవీంద్రారెడ్డి, మార్కాపురం ఆర్డీఓ లక్ష్మీ శివజ్యోతి, మహిళా ప్రజాప్రతినిధులు పద్మ, కళావతి, ధనలక్ష్మీ, పెద్దదోర్నాల మండల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కంపెనీల టాక్స్ ఎగవేతపై చర్యలేవి?

## కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త** కొన్ని కార్పొరేట్ కంపెనీలు ప్రభుత్వానికి కస్టమ్స్ డ్యూటీ, ఇతర పన్నులు ఎగవేస్తున్నందున దీనిని అరికట్టేందుకు కేం ద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలేమిటో వివరించాలని వైఎస్సార్‌సీపీ సభ్యులు వి.విజయసాయిరెడ్డి ప్రశ్నించారు.

రాజ్యసభలో మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ఇన్వెస్టిగేషన్ సంస్థలైన డీఆర్ఐ(డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్), ఆదాయ పన్ను శాఖ, జీఎస్టీ తదితర సంస్థలు కస్టమ్స్ సుంకాన్ని ఎగవేసిన పలు మొబైల్ కంపెనీలకు నోటీసు జారీచేశాయి. కార్పొరేట్ కంపెనీలు టాక్స్‌లు, కస్టమ్స్ డ్యూటీ చెల్లింపులో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోందని ఆయన ప్రశ్నించారుర. అలాగే కార్పొరేట్ కంపెనీలు ఎగవేసిన పన్నుల మొత్తం ఏ మేరకు ఉన్నాయో ప్రభుత్వం మదింపు చేసిందా అని కూడా ఆయన ప్రశ్నించారు. పన్నులు ఎగవేసిన తర్వాత నోటీసులు జారీ చేయడం కంటే కార్పొరేట్ సంస్థలు నిర్ణీత సమయంలో సుంకాలు, పన్నులను తప్పనిసరిగా చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. విజయసాయిరెడ్డి ప్రశ్నలకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జవాబిస్తూ గౌరవ సభ్యులు చేసిన సూచనతో ఏకీభవిస్తున్నట్టు చెప్పారు. పన్నుల ఎగవేతకు సంబంధించి వ్యవస్థలో కొన్ని లోపాలున్నట్లుగా అంగీకరిస్తూనే, కార్పొరేట్ కంపెనీల కస్టమ్స్ డ్యూటీ ఎగవేత ఏ మేరకు ఉందో ప్రభుత్వం మదింపు చేయలేదని తెలిపారు.

# ఉమ్మడి అనంతపురం జిల్లాలో విస్తారంగా వర్షాలు

**- రెండు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు**

**- రైతులకు ఊరట**

**అనంతపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త బ్యూరో:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెండు మూడు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. పలు మండలాల్లో మంచి వర్షాలు రావడంతో రైతులు ఆనందానికి గురవుతున్నారు. జులై నెలలో తీవ్ర వర్షాభావంతో ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు కూడా దెబ్బతినే పరిస్థితి వచ్చేది. ఖరీఫ్‌లో ముఖ్యంగా జులై నెలలో వర్షాలు రాకపోవడంతో వేరుశనగ లాంటి అధిక విస్తీర్ణంలో సాగు చేసే పంటలు కూడా రైతులు విత్తనం వేయలేక పోయారు. వేరుశనగ సాగు విస్తీర్ణం ఘననీయంగాపడిపోయింది. రెండు మూడు రోజులుగా కురిసన వర్షాల వల్ల వేరుశనగ సాగు పెరిగే అవకాశం కనిపిస్తోంది. వేరుశనగ పంట సాగు ఆలస్యం అయినప్పటికీ రైతులు విత్తనం వేసేందుకు మొగ్గు చూపుతున్నారు. ఈ వర్షాలు వాడు పట్టిన పత్తి, కంది తదితర పంటలకు ఉపయోగకరంగా కనిపిస్తోంది. జూన్ నెలలో మంచి వర్షాలు పడినప్పటికీ జులై నెలలో వర్షాలు పడక పోవడం వల్ల ఎటు చూసినా వర్షాభావం నెలకొంది. ఈ నేపథ్యంలో గత రెండు రోజులుగా కురిసిన వర్షాల వల్ల రైతులు ఆనందానికి గురవుతున్నారు. మంగళవారం ఉమ్మడి అనంతపురం జిల్లాలోని మంచి వర్షాలు పడ్డాయి. శ్రీ సత్యసాయి జిల్లాలోని రొళ్లలో 61.4, కొత్తచెరువులో 61.2, పరిగిలో 60.4, నల్లచెరువు 58.6, తాడిమర్రిలో 56.8, రొద్దంలో 56.6, తనకల్లులో 52.6, అగళిలో 50.8 మి.మీ వర్షం కురిసింది. లేపాక్షిలో 48.2, ధర్మవరంలో 47.4, బత్తలపల్లిలో 46.4, గుడిబండలో 45.0, ముదిగుబ్బలో 44.6, అమడగూరులో 43.00, సోమందేపల్లిలో 41.8, హిందూపురంలో 41.00, బుక్కపట్నంలో 40.6 మిమీ వర్షం కురిసింది. అలాగే సీకెపల్లిలో 34.6, గుడిబండలో 34.2, కనగానపల్లిలో 32.4, ఎన్‌పి కుంటలో 30, ఓడిచెరువులో 28.2, పెనుకొండలో 25.4, చిలమత్తూరులో 20.8, తలుపుల 19.4, గోరంట్లలో 16.2, తలుపుల్లో 19.4మి.మీ వర్షం కురిసింది. అదే విధంగా అనంతపురం జిల్లాలో మంగళవారం వివిధ మండలాల్లో మంచి వర్షాలు కురిశాయి. డి.హీరేహాల్‌లో 104, విడపనకల్లులో 102.4, బొమ్మనహాళ్‌లో 73.6, ఉరవకొండలో 57.4, పామిడిలో 52.6, రాయదుర్గంలో 42.2, యాడికిలో 40.6, కంబదూరులో 40.4, పెద్దవడుగూరులో 40.2 మి.మీ వర్షంకురిసింది. అదే విధంగా బ్రహ్మసముద్రంలో 33, కణేకల్లులో 30.4, శెట్టూరు 28.8, కుందుర్పిలో 28.2, గుత్తిలో 27.6, గుమ్మఘట్టలో 22.6, వజ్రకరూరులో 19.4, పెద్దపప్పూరులో 17.8, నార్పలలో 16.6, తాడిపత్రిలో 16.2 మి.మీ వర్షం కురిసింది.

అమరాపురంలో 164.2 మి.మీ వర్షం :

శ్రీ సత్యసాయి జిల్లాలో సోమవారం విస్తారంగా వర్షాలు కురిశాయి. అత్యధికంగా అమరాపురం మండలంలో 164.2 మి.మీ వర్షంకురిసింది. అదే విధంగా పెనుకొండలో 98.4, మడకశిరలో 88.2, హిందూపురంలో 74.8, లేపాక్షిలో 64, కదిరిలో 53.2, రొద్దంలో 51.6, కనగానపల్లిలో 44.2, రామగిరిలో 42.2, కొత్తచెరువులో 40.2, ఒడిసిలో 35.4, చిలమత్తూరులో 34.4, బత్తలపల్లిలో 30.2, తలుపులలో 27.2, పుట్టపర్తిలో 25.6, సికెపల్లిలో 25.4, ముదిగుబ్బలో 23.8, రొళ్లలో 22.4, తనకల్లులో 22.4 మి.మీ వర్షం కురిసింది. అదే విధంగా సోమవారం రోజు అనంతపురం జిల్లాలో కూడా పలుమండలాల్లో మంచి వర్షం పడింది. ముఖ్యంగా కుందుర్పిలో 102.4, కూడేరులో 100.8, పామిడిలో 95.2, ఆత్మకూరులో 85.6, గార్లదిన్నెలో 80.2, కంబదూరులో 65.6, నార్పలలో 56.8, కళ్యాణదుర్గంలో 52.6 మి.మీ వర్షం కురిసింది. అలాగే బుక్క రాయసముద్రంలో 36.4, అనంతపురంలో 35, ఉరవకొండలో 33.6, యల్లనూరులో 29.6, శింగనమలలో 26.6, వజ్రకరూరులో 26, పెద్దవడుగూరులో 25.4, విడపనకల్లులో 23.2, పుట్లూరులో 22.2, శెట్టూరులో 18.6, గుంతకల్లులో 18.4 మి.మీ వర్షంక ఉరిసింది. అయితే గత రెండు మూడు రోజులుగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఓ మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ పెద్ద ఎత్తున చెరువులు నిండే విధంగా వర్షం రాకపోవడం గమనించ దగ్గ విషయం. తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాల వల్ల వంకలు, వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఆ తరహాలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో భారీ వర్షాలు అన్ని మండలాల్లో పడలేదని చెప్పాలి. ఈ తరహా వర్షాలు మరో రెండు మూడు రోజులు విస్తారంగా పడితే వంకలు, వాగులు పారి అధిక సంఖ్యలో ఉన్న చెరువులు నీటితో నిండే అవకాశం ఉంది. ఏది ఏమైనా ఈ వర్షాలతో అన్నదాతలకు కొంత ఊరట కలిగిందని చెప్పవచ్చు. వర్షాభావం నెలకొంటున్న సమయంలో ఈ వర్షాలు రావడం సాగు చేసిన పంటలకు మంచి ఉపయోగకరమని చెప్పవచ్చు.



# ఎంఎస్ఎంఇ యూనిట్లకు రూ.1900 కోట్ల రుణాల లక్ష్యం

## - దెబ్బతిన్న రంగాల చేయూతకు రుణపథకాలు

## - యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ బ్రహ్మానందరెడ్డి

**విజయవాడ, ఆగస్టు 2, ప్రభాతువార్త' :** అకాల వర్షాలు, తుఫానులు మరియు కోవిడ్‌లో దెబ్బతిన్న వ్యవసాయం, వ్యాపారం తదితర రంగాలకు చేయూతగా వారి అభివృద్ధికి తోడ్పడేలా యూనియన్ బ్యాంక్ పలు రుణాలను తక్షణం మంజూరు చేస్తుందని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ వి.బ్రహ్మానందరెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు. మంగళవారం విజయవాడ-1టౌన్ జోనల్ కార్యాలయములో మీడియాతో మాట్లాడుతూ మహిళా సాధికారితకు యూనియన్ శక్తి ద్వారా 2 కోట్ల వరకు ఎటువంటి పూచీకత్తు లేని రుణాల తో పాటు మొత్తంగా రు.10కోట్ల వరకు రుణాల మంజూరుంటుందన్నారు. వ్యవసాయ, రైతు, డ్వాక్రా, వైద్యులకు, పశు, మత్స్య రంగాలకు, పారిశ్రామిక వాడల్లో ఎంఎస్ఎంఇ యూనిట్లకు తక్షణ రుణ సదుపాయం అందజేస్తున్నామన్నారు. వివిధ పథకాలద్వారా పలు రంగాల అభివృద్ధికి రుణ సౌకర్యమందించడం ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించేలా దోహదం చేస్తున్నామన్నారు.

కార్యక్రమంలో బ్యాంక్ డిప్యూటీ జోనల్ హెడ్ డిజిఎం రమేష్, రీజనల్ హెడ్ డిజిఎం ఎం.శ్రీనివాస్ సంస్థకు చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

# కళలు, కళాకారులను ప్రోత్సహించాలి

## *అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి*

**అనంతపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త బ్యూరో** కళలను, కళాకారులను ప్రోత్సహించాలని అందుకు అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. బళ్లారి రాఘవ జయంతిని పురస్కరించుకుని మంగళవారం స్థానిక లలిత కళా పరిషత్‌లో బళ్లారి రాఘవ అవార్డులప్రధా నోత్సవాన్ని నిర్వహించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి బళ్లారి రాఘవ చిత్రపటానికి నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరా మిరెడ్డి, రాష్ట్ర నాటక అకాడమి చైర్మన్ చామలూరు హరిత, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. బళ్లారి రాఘవ సమాజం కోసం



పరితపించి తన ఆదాయాన్ని సైతం కళా రంగం కోసం ఖర్చు చేశారని గుర్తు చేశారు. సమాజంలో మార్పు కోసం కళాకారులు ప్రయత్నం చేశారన్నారు. బళ్లారి రాఘవ తన కళ ద్వారా మహాత్మా గాంధీజీతో సైతం ప్రశంసలు పొదారని, ఎందరిలోనో స్ఫూర్తి నింపారని కొనియాడారు. కళలపట్ల కళాకారుల పట్ల చిన్నర చూపు తగదని వారిసేవలను గుర్తించాలని సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కళలు, కళాకారులను గుర్తించాలన్న సంకల్పంతో నాటక అకాడమిని సైతం ఏర్పాటు చేసి మన జిల్లాకు చెందిన చామలూరు హరితను చైర్మన్‌గా నియమించారన్నారు. లలిత కళాపరిషత్ అభివృద్ధికి తమవంతు సహాకారం అందిస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో లలితకళాపరిషత్ అధ్యక్షులు వెంకట సుబ్బయ్య, కార్యదర్శి పద్మజ, దిశ డిఎస్పీ శ్రీనివాసులతోపాటు పలువురు కళాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులకు బళ్లారి రాఘవ అవార్డులను ప్రధానం చేసి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు.

# ఘనంగా హర్ ఘర్ తిరంగా..

## - 60 అడుగుల జాతీయ జెండాతో భారీ ర్యాలీ

## - ఘనంగా పింగళివెంకయ్య, బళ్లారి రాఘవ జయంతి వేడుకలు

**శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 02, ప్రభాతవార్త ప్రతినిధి:** అజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాలు అధికారులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, జాతీయ జెండా రూపకర్త అయిన దివంగత పింగళి వెంకయ్య 146వ జయంతి మరియు తెలుగు నాటక రంగ ప్రముఖులు బళ్ళారి రాఘవ 142వ జయంతి వేడుకలను కలెక్టరేట్ కార్యాలయ వర్గాలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సంయుక్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద పింగళి వెంకయ్య, బళ్ళారి రాఘవల చిత్రపటాలను ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి త్యాగాలను స్మరిస్తూ డిఆర్ఓ గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ, భారత ప్రధాని నరేంద్రమోడి దేశ ప్రజలందరికీ ఆగస్టు 2వ తేది నుండి 15వ తేది వరకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఆజాదికా అమృత్ మహోత్సవ్ అనేక రకాల కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు.కావున 02వ తేదినుండి 15వ తేది వరకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్ళపై జాతీయ జెండాను ఎగురవేయాలని ఆయన కోరారు. నేటి యువత దేశ భక్తి పెంపొందించుకోవాలని, దేశ స్వాతంత్రం కోసం అనేక మంది మహనీయులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడిన విషయం మరువరాదన్నారు. అటువంటి వారిలో పింగళి వెంకయ్య, బళ్ళారి రాఘవ లాంటి మహనీయుల త్యాగలు మనకు స్ఫూర్తిదాయకమన్నారు. సమిష్టి కృషితోనే దేశ, రాష్ట్ర ప్రగతి సాధ్యమని, అందుకు ప్రతి ఒక్కరూ నడుంబిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ తుంగ ఓబుళపతి, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, ఆర్‌డిఓ భాగ్యరేఖ, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, మున్సిపల్ కమీషనర్ వెంకటరామిరెడ్డి, వైస్ ఛైర్మన్‌లు, కౌన్సిలర్లు, అధికారులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, స్వచ్ఛంధ సేవ సంస్థలు, పుట్టపర్తి, ఎనుములపల్లి, బుక్కపట్నం పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు, పుట్టపర్తిలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, హాస్టల్ విద్యార్థులు, ఉభయ జిల్లాల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సాయిలీల, నెడ్‌కాప్ డైరెక్టర్ మాధవరెడ్డి, పట్టణ సిఐ బాలసుబ్రమణ్యం, పలువురు పిఇటిలు, డ్వాక్రా మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రైల్వేకార్మిక సమస్యలపై గుంతకల్లు డివిజన్ మజ్దూర్ యూనియన్ చారిత్రాత్మక నిర్ణయం

## - ఈ నెల 10న నిరాహార దీక్ష - డిఆర్ఎంకు డివిజన్ కార్యదర్శి లేఖ

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 2 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న కార్మిక సమస్యల సాధనకై రైల్వే మజ్దూర్ యూనియన్‌ప్రత్యేక పోరాటానికి సిద్ధమైంది. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను గత కొన్ని సంవత్సరాలుగా మజ్దూర్ యూనియన్ అధికార యంత్రాంగం దృష్టికి తీసుకు వెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో ఈ నెల 10న స్థానిక డివిజనల్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు. కార్మికుల కోసం విధిలేని పరిస్థితుల్లో డివిజనల్ యాజమాన్యంతో ప్రత్యక్ష పోరాటానికి దిగక తప్పడం లేదని డివిజనల్ కార్యదర్శి ఎస్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. నేషనల్ హాలిడే అలవెన్స్ చెల్లించకపోవడం, టిఏ/ఓటిలను కుదించడం, కారుణ్య నియమకాలు, రెఫరల్ ఆసుపత్రుల జాబితాల రూపకల్పనలలో తీవ్ర జాప్యాన్ని చేయడం, ఐఆర్‌ఆర్‌టి, ఐడిఆర్‌టి, ఐఆర్‌ఎంటి బదిలీలకు సంబంధించి ఎన్‌ఓసి ఉన్న సిబ్బందిని కూడా రిలీవ్ చేయకపోవడం, జెఇ, ఎఎస్‌ఎం, గార్డు, టిసి ,కమర్షియల్ క్లార్క్ కేటగిరిలకు సంబంధించి ఎంపిక ఖరారు చేసుకోవడం, రోజురోజుకు పెరుగుతున్న రైళ్లకు అనుగుణంగా డీజిల్, మెకానికల్ సిడబ్ల్యూ విభాగాలలో కొత్త పోస్టులను సృష్టించుకోవడం, రైల్వేలోనే అత్యంత కీలకమైన భద్రతా కేటగిరిలైన గ్యాంగ్‌మెన్, లోకోపైలెట్‌లకు నిర్ణీత క్యాలెండర్ కాలమానం ప్రకారం పదోన్నతులు కల్పించకపోవడం, మ్యూచువల్, స్పౌస్ కోట బదిలీలను ఆమోదించక పోవడం, కార్మికుల సీనియారిటీ లిస్టులు, సెలవు వివరాలను కార్మికులకు తెలుపక పోవడం, అధ్వానంగా ఉన్న రైల్వే సిబ్బంది కార్యకర్తల నిర్వహణకు, కేంద్ర7వ వేతన సంఘ సిఫార్సుల మేరకు జరిగిన వేతన నిర్ధారణ పట్టికలను కార్మికులకు సరఫరాచేయకపోవడం, పోస్టుల రద్దు ప్రక్రియలకు నిరసనగా నిరాహార దీక్ష చేపట్టనున్నామన్నారు. కార్మికులకు సంబంధించిన ఈ న్యాయరమైన డిమాండ్లను శాశ్విత సంప్రదింపుల సమావేశ్వాల్లో అనేక మార్లు లేఖలు రాసిన డిఆర్‌ఎం, ఎఆర్‌ఎం, ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన అధికార యంత్రాంగం నుంచి ఎలాంటి స్పందన లేక పోవడం శోచనీయమన్నారు. దీంతో అసంఖ్యాక కార్మికుల అభిప్రాయం మేరకు నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు.



# చదువుతో పాటు దేశభక్తిని అలవర్చుకోవాలి

## - టిజి వెంకటేష్

**కర్నూలు, ఆగస్టు 2, ప్రభాతవార్త :** విద్యార్థులు చిన్నతనం నుండే విద్యా బుద్ధులతోపాటు, దేశభక్తిని కూడా అలవర్చుకోవాలని మాజీ రాజ్యసభ సబ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. స్థానిక ఏ క్యాంప్ మాంటిస్సోరి స్కూల్ నందు ఆజాదిక అమృత మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగఫలంతోనే స్వాతంత్రం సిద్ధించిందన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా వారందరినీ స్మరించుకోవడానికి ప్రధాని మోడీ అమృతవోత్సవాలు ఏర్పాటు చేశారన్నారు. ఇటువంటి ఉత్సవాలతో మహనీయులను స్మరించుకోవడంతోపాటు, వారి బాటలో నడవాలి అన్న స్ఫూర్తిని కూడా విద్యార్థుల్లో నింపుతుందని టీజీ అన్నారు. అనంతరం ఆయన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపుతూ విద్యార్థులు అందరూ స్వాతంత్ర సమరం గురించి, స్వాతంత్ర దినోత్సవం గురించి, అలాగే గణతంత్ర దినోత్సవం గురించి క్లుప్తంగా వ్యాసాలు రాయాలన్నారు. బాగా రాసిన వారికి లక్కీ డిప్ ద్వారా ఆగస్టు 15న నగదు పురస్కారాలను అందజేస్తామని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలను నాటారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ బి వై రామయ్య, ఎమ్మెల్యేలు హాఫీజ్ ఖాన్, కాటసాని రాంభూపాల్ రెడ్డి, కమిషనర్ భార్గవ తేజ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పోలీసుల అరెస్ట్

## ఖాకీలమని చెప్పి బెదిరించి డబ్బులు వసూళ్లు

### పోలీసుల నిఘా.. రిమాండ్‌కి కేటుగాళ్లు

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)** ప్రేమికులు ఏకాంతంగా గడపడానికి గుడ్డిగా నిర్జన ప్రదేశాలకు వెళ్ళే ప్రేమ జంటలు బహుపరాక్, ప్రేమికులతో పాటుగా నిర్జన ప్రదేశాల్లో సంచరించే అమాయకులు కూడా జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంది. ఎందుకంటే పోలీసుల పేరిట బెదిరించి డబ్బులు దోచుకొనే నకిలీ ఖాకీలు తయారవుతున్నారు. అధికారులు చెప్పారని, స్పెషల్ తనిఖీలని చెబుతూ దారిన పోయే వారిని కూడా ఈ కేటుగాళ్ళు విడిచిపెట్టడం లేదు. విశాఖ నగరంలో పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొన్నిరోజులుగా పోలీసుల పేరిట జరుగుతున్న మోసాలపై దృష్టి సారించిన పోలీసులు నేరస్తులను కనిపెట్టి జైలుకు పంపారు. మంగళవారం సాయంత్రం పిఎంపాలెం పిఎస్‌లో ఏర్పాటు చేసినా మీడియా సమావేశంలో నార్త్ఏసీపీ చుక్కా శ్రీనివాసరావు తెలియజేశారు. హైదరాబాద్‌లో హెచ్ఎస్బీసీలో సీఎస్ఈ (కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్)గా పని చేస్తూ విశాఖపట్నం ఓల్ట్ డెయిరీ ఫామ్ వివేకానందనగర్ ప్రాంతానికి చెందిన కముజు పవన్ ఇటీవల విశాఖపట్నం వచ్చాడు. ఈమేరకు గతనెల 31వ తేదీన తన పాత సహోద్యోగులతో కలిసి పార్టీకి హాజరయ్యాడు. పార్టీ పూర్తయిన తర్వాత తన స్నేహితుడు తుంప సర్కార్తో కలిసి రాత్రి 7.30 గంటల సమయంలో ఆదిత్య ఓషన్ హైట్స్ అపార్ట్మెంట్, ఐటీ సెజ్‌సమీపంలో కారులో మాట్లాడుకుంటూ ఉన్నాడు, ఆ సమయంలో ఓ వ్యక్తి చేతిలో ఒక కర్రతో అక్కడికి వచ్చి తనను పోలీసుగా పరిచయం చేసుకున్నాడు. సిఐ సూచనల మేరకు తాను డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్ష నిర్వహిస్తున్నానని పవన్‌ను కారు దిగమని చెప్పాడు. తర్వాత బలవంతంగా కముజ పవన్ కారు తాళం, సెల్‌ఫోన్ తీసుకొని, రూ. 20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. పవన్ అతడి స్నేహితుడిని కారులోనే తిప్పగా మరో స్నేహితుడు కముజు పవన్ రూ. 10 వేలు రప్పించి, ఆ మొత్తాన్ని పోలీసుగా పరిచయం చేసుకున్న వ్యక్తికి ఇచ్చారు.



# రైతులకు భరోసా కల్పించేందుకు అమరావతిలో పాదయాత్ర

## బిజేపి జిల్లా అధ్యక్షుడు పాటిబండ్ల

సచివాలయం, ఆగష్టు 2, ప్రభాతవార్త : అమరావతి రైతులకు భరోసా కల్పించేందుకు రాజధాని ప్రాంతంలో మహాసంకల్పయాత్రను కొనసాగిస్తున్నట్లు బిజేపి జిల్లా అధ్యక్షుడు పాటిబండ్ల రామకృష్ణ తెలిపారు. రామకృష్ణ నాయకత్వంలో మనం మన అమరావతి పాదయాత్ర 5వ రోజు తుళ్ళూరు మండలం బోరుపాలెం నుంచి ప్రారంభమై దొండపాడు, అనంతవరం మీదుగా నెక్కల్లులో ముగిసింది. ముందుగా తుళ్ళూరు మండలం బోరుపాలెం నందుగల శ్రీ విశ్వేశ్వరస్వామి వారి దేవస్థానంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి యాత్రను ప్రారంభించారు. ప్రతి గ్రామంలోని ప్రజలు రైతులు మహిళామతల్లులు పూలవర్షం కురిపించి హారతులు పట్టి పాదయాత్రకు ఘన స్వాగతం పలికారు. మంగళవారం మహాసంకల్పయాత్రకు ముఖ్యఅతిధులుగా బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు వంగల శశిభూషణ్‌రెడ్డి, బిజేపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్ విచ్చేశారు. ఈ సందర్భంగా బిజేపి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ రైతులకు పూర్తి మద్దతును బిజేపి ప్రకటించిందని తెలిపారు. అదేవిధంగా ఈ ప్రాంత రైతులకు భరోసా కల్పించేందకు పాదయాత్ర చేస్తున్నట్లు వెల్లడించారు. రాజధాని సమస్య పరిష్కారం అయ్యేంతవరకు రైతులతో ఉంటామని వారికి భరోసా ఇచ్చే విధంగా ప్రసంగించారు. తప్పకుండా వారికి న్యాయం .జరుగుతుందని అన్నారు. బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శశిభూషణ్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్మోహనరెడ్డి ఇంగితజ్ఞానం లేకుండా రాష్ట్ర ప్రజలతో రాక్షస క్రీడ ఆడుతున్నారని విమర్శించారు. బిజేపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గుడిసే దేవానంద్ మాట్లాడుతూ సమస్యలపై అవగాహన లేని వ్యక్తులు ఎమ్మెల్యే, సీఎంలుగా రాజధానిలో ఉన్నారని ఏకైక రాజధానిగా అమరావతిని ప్రకటించేంతవరకు బిజేపి అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో చుండు రాంబాబు, తుళ్ళూరు మండల అధ్యక్షుడు నీరుకొండ లక్ష్మీనారాయణ, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కన్నా రవి దేవరాజ్ యశ్వంత్‌కుమార్, పరాంకుశం శ్రీనివాస్, తుల్లిమిల్లి శ్రీనివాసరావు, కిసాన్ మోర్చా ఇన్‌చార్జ్ అప్పిశెట్టి రంగా ఏలూరి లక్ష్మీ, రేణుకాదేవి, కోటా సాంబశివరావు సుధాకర్ చంద్రశేఖర్ సీతారామ్య లూర్దురాజు, కుమార్ గౌడ్, పాలపాటి రవికుమార్, ఈమని మాధవరెడ్డి, ఆవుల వీరశేఖర్ యాదవ్, గోలి శ్రీనివాసరావు, భీమిరెడ్డి రామిరెడ్డి, అమరావతి పరిరక్షణ సమితి కో-కనీ ్వనర్ గద్దె తిరుపతిరావు జేఏసి సభ్యులు పోలు దుర్గ, కొమ్మినేని వరలక్ష్మీ, సాంబశివరావు, నెల్లూరు రాఘవయ్య, ఇతర బిజేపి నాయకులు, కార్యకర్తలు రాజధాని ప్రాంత ప్రజలు రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### తెలుగు రాష్ట్రాల్లోని రిజర్వాయర్లలో నీటి మట్టం వివరాలు

| రిజర్వాయర్ పేరు | నిల్వ సామర్థ్యం (టిఎంసి) | ప్రస్తుత నిల్వ (టిఎంసి) | ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | అవుట్‌ఫ్లో (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 112.75 | 18,000 | 18,000 |
| నారాయణపూర్ | 37.64 | 36.80 | 50,000 | 40,620 |
| ఉజ్జయిని | 117.24 | 106.36 | 4,100 | 605 |
| జూరాల | 9.66 | 7.22 | 28,900 | 34,863 |
| తుంగభద్ర | 105.86 | 102.78 | 45,272 | 82,463 |
| శ్రీశైలం | 215.81 | 197.91 | 96,384 | 63,988 |
| నాగార్జునసాగర్ | 312.05 | 228.90 | 10,488 | 10,488 |
| మూసి | 4.46 | 2.80 | 4,877 | 4,877 |
| పులిచింతల | 45.77 | 38.98 | 4,840 | 8,150 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| జైక్వాడి | 102.73 | 95.16 | 6,380 | 6,381 |
| సింగూరు | 29.91 | 28.61 | 6,133 | 13,726 |
| నిజాంసాగర్ | 17.80 | 16.12 | 10,200 | 7,100 |
| శ్రీరామసాగర్ | 90.31 | 76.10 | 24,514 | 13,150 |
| మధ్యమానేరు | 27.50 | 20.20 | 6,050 | 4,199 |
| దిగువ మానేరు | 24.07 | 20.78 | 4,645 | 2,793 |
| కడెం | 7.60 | 3.12 | 2,588 | 3,055 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 14.78 | 45,725 | 39,531 |

# ఆంధ్రప్రదేశ్‌లో పింఛన్ల పండుగ

- కొత్తగా 3.10 లక్షల మందికి వైఎస్ఆర్ పెన్షన్ కానుక
- ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త :** అర్హత కలిగివున్న 3.10 లక్షల మందికి వైఎస్ఆర్ పెన్షన్ కానుక మంజూరైందని, మొత్తం 62,79,486 మంది లబ్ధిదారులకు రూ.1.596.77 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదలచేసినట్లు ప్రభుత్వవిప్, ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను వెల్లడించారు. జగ్గయ్యపేట మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నూతన పింఛన్‌దారులకు తన జన్మదిన వేడుకల నిర్వహణలో ఉదయభాను పింఛన్లు పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పింఛన్ల పండుగ జరుగుతోందన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గవ్యాప్తంగా మొత్తం 1732 మందికి నూతనంగా పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. వాలంటీర్ వ్యవస్థద్వారా ఇంటి ముంగిటకే వచ్చి పింఛన్ అందజేస్తున్న సరికొత్త విధానం నవ్యాంధ్రలో నవచరిత్రకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. గత 70 ఏండ్ల స్వతంత్ర భారతావనిలో కనీవినీ ఎరుగని రీతిలో అవ్వతాతలకు ఇంటి ముంగిటే పింఛన్ ఇవ్వటం సంతోషదాయకమన్నారు. చంద్రబాబు హయాంలో 36 లక్షల మందికి పింఛన్లు ఇస్తే నేడు తమ జగనన్న ప్రభుత్వంలో 62 లక్షల మందికి పింఛన్లు అందజేస్తున్నామన్నారు. సామాజిక పెన్షన్ల కోసం చంద్రబాబుప్రభుత్వం ప్రతినెలా కేవలం రూ.400ల కోట్లు ఖర్చుచేసేవారన్నారు. నేడు తమ సిఎం ప్రతినెలా రూ.1500 కోట్లు ఖర్చుచేస్తున్నారని వివరించారు. గత ప్రభుత్వకాలంలో పింఛన్‌దారులు కార్యాలయాల చుట్టూ క్యూలలో నిలబడి ఇబ్బందులు పడేవారని, నేడు ఒకటవ తేదీన తెల్లవారుఝామునుండే అవ్వతాతల ఇంటి తలుపుతట్టి పింఛన్ అందిస్తుంటే వారి ముఖాల్లో ఆనందం తాండవిస్తుందన్నారు. కాగా కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ రాంభూపాలరెడ్డి, కెడిసిసి ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్-ఛైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, నియోజకవర్గ వైసిపి యువనేత, కౌన్సిలర్ సామినేని వెంకటకృష్ణప్రసాదు, వైసిపి కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెగా రక్తదాన శిబిరం

జగ్గయ్యపేట పట్టణంలోని విశాఖ ఉక్కు కళామందిరంలో మంగళవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రభుత్వవిప్ ఉదయభాను-విమలాభాను దంపతులు ప్రారంభించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జగ్గయ్యపేట యూనిట్ అధ్యక్షులు గోగుశెట్టి వెంకటమహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈశిబిరంలో వందమందికిపైగా యువకులు రక్తదానంచేసి స్ఫూర్తిని ప్రదర్శించారు. ఈసందర్భంగా రక్తదాతలను ఉదయభాను-విమలాభాను దంపతులు అభినందిస్తూ వారికి ప్రశంశాపత్రాలను పంపిణీచేశారు. తొలుత ఉదయభాను జన్మదినం పురస్కరించుకుని కౌన్సిలర్ కొలగాని రాము, యువ నేత మోరె వినోద్ భారీ క్రేన్ సహాయంతో మెగా గజమాలను ఉదయభానుకు అలంకరించి జన్మదినవేడుకలను హోరెత్తించారు. ఈసేవా కార్యక్రమంలో కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ రాంభూపాలరెడ్డి, కెడిసిసి ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్-ఛైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, నియోజకవర్గ వైసిపి యువనేత, కౌన్సిలర్ సామినేని వెంకటకృష్ణప్రసాదు పాల్గొన్నారు.



## ఉమామహేశ్వరి భౌతికకాయానికి పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు నివాళులు

### నేడు ఫిలింనగర్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చిన్న కుమార్తె కంఠమనేని ఉమామహేశ్వరి భౌతికకాయానికి పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు నివాళులు అర్పించారు. తెలంగాణ మంత్రి ఎర్రబెల్లి దయాకర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, మురళీమోహన్, దేవినేని ఉమా, ఉమామహేశ్వరి కుటుంబసభ్యులు గారపాటి లోకేశ్వరి, నారా భువనేశ్వరి, దగ్గుబాటి పురందేశ్వరి, దగ్గుబాటి వెంకటేశ్వర రావు, నందమూరి బాలకృష్ణ, రామకృష్ణ, బాలకృష్ణ సతీమణి వసుంధర, నందమూరి కల్యాణ్‌రామ్ తదితరులు ఆమెకు నివాళులు అర్పించారు. టిఆర్ఎస్ నేత, మాజీ ఎంపి వేణుగోపాలచారి తదితరులు ఉమామహేశ్వరి భౌతికకాయం వద్ద నివాళులు అర్పించి ఆమె కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఎర్రబెల్లి దయాకర్ మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని చెప్పారు. ఎన్టీఆర్ అంటే తమకు అభిమా నమని.. ఆయన కుమార్తె మరణం బాధాకరంమన్నారు. ఉమామహేశ్వరి మృతిపై సిఎం కెసిఆర్ ఆవేదన వ్యక్తం చేశారని ఎర్రబెల్లి చెప్పారు. కాగా బుధవారం ఉదయం 11గంటలకు ఫిలింనగర్‌లోని మహాప్రస్థానంలో ఉమామహేశ్వరి అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

# అక్రమ బదలీలను రద్దు చేయాలి

## ప్రభుత్వానికి తెలంగాణ ఉపాధ్యాయ సంఘం డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** జిఒ 317 నిబంధనలను తుంగలోతొక్కి అక్రమంగా చేపడుతున్న ఉపాధ్యాయుల బదీలను రద్దు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) డిమాండ్ చేసింది. జీవో 317 ప్రకారం మహబూబ్‌నగర్ నుంచి నారాయణ్‌పేట్ జిల్లాకు సీనియారిటీ ప్రకారం బదలీ అయి నూతన జిల్లాలో చేరిన ఒక సంఘానికి చెందిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను తిరిగి వారు కోరుకున్న మహబూబ్ నగర్‌కు బదీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆ ఉత్తర్వులను రద్దు చేయాలని టీపీయూఎస్ రాష్ట్ర అధ్యక్షులు హన్మంత్‌రావు, ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ డిమాండ్ చేశారు. జీవో 317 ద్వారా నిర్బంధంగా బదలీ అయిన అనేక మంది ఉపాధ్యా యులు సీనియారిటీ జాబితాలో తప్పుల వలన, అంగవైకల్యం ఉన్నవారు, వితంతువులు, సొంత జిల్లాలను వదలిన ఉపాధ్యాయులు, అనారోగ్య కారణాలతో బాధపడుతున్నవారు, వయోభారం ఉన్న ఉపాధ్యాయులు, పెళ్లికాని ఉపాధ్యాయినులు, ఒంటరి మహిళా ఉపాధ్యాయినులు, 13 జిల్లాల్లో స్పౌజ్ కేటగిరేలు, గతంలో ఇచ్చిన 19 జిల్లాల స్పౌజ్ కేటగిరీలలో కూడా ఇంకా న్యాయంగా బదలీ కావల్సిన ఉపాధ్యాయుల అప్పీల్స్ మరియు కోర్టుకు వెళ్లిన వారి సమస్యలు పరిష్కరించకుండా ఎలాంటి సమస్యలు లేని సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల బదలీ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బాధ్యత వహించి అక్రమ బదలీలను రద్దు చేయించాలని, లేదంటే వారి పదవులకు రాజీనామా చేయాలని హన్మంత్‌రావు, నవాతు సురేష్ డిమాండ్ చేశారు.

### పైరవీ బదలీలను ఆపి నిజమైన బాధితులకు న్యాయం చేయాలి

రాష్ట్రంలో ఉపాధ్యాయుల పైరవీ బదీలను ఆపి.. నిజమైన బాధితులకు న్యాయం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్‌పీసీ) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. జీవో 317ను ఏకపక్షంగా అమలు చేసిన ప్రభుత్వం .. నష్టపోయిన సాధారణ ఉపాధ్యాయుల అప్పీల్‌సను పరిష్కరించకుండా తాత్సారం చేస్తూ పలుకుబడి కలిగిన వారికి పైరవీ బదలీలను నిర్వహించడం అధికార దుర్వినియోగమేనని యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ విమర్శించింది. మహబూబ్‌నగర్ నుంచి నారాయణపేటకు కేటాయించబడిన పీఆర్‌టీయూ మహబూబ్‌నగర్ జిల్లా నాయకులు రఘురామరెడ్డి, నారాయణ గౌడ్‌ల పైరవీ బదలీలను నిలిపివేయాలని యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ డిమాండ్ చేసింది.

# యాదాద్రీశుడి సేవలో కేంద్రమంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, కిషన్‌రెడ్డి

**యాదగిరిగుట్ట, ఆగస్టు 2, ప్రభాతవార్త :** యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ్మాస్వామి వారిని మంగళవారం కేంద్రమంత్రులు గజేంద్రసింగ్‌షెకావత్, కిషన్‌రెడ్డి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్, ఇతర బిజెపి ఎంపిలు, ఎమ్మెల్యేలు నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆలయ ప్రధానార్చకులు నల్లంథీఘల్ లక్ష్మీనరసింహ్మాచార్యులు, ఇతర అర్చకస్వాములు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రధానాలయంలో విశేష పూజలు, అష్టోత్తర, సువర్ణపుష్పార్చన పూజలు చేసి స్వయంభువుల దర్శనాలు చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అద్దాల మండపం వద్ద ప్రధానార్చకులు వేద ఆశీర్వచనం చేసి శేషవస్త్రాలు, అభిషేక లడ్డూ ప్రసాదాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపిలు ధర్మపురి అరవింద్, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, రాజాసింగ్, వివేక్ వెంకటస్వామి, జితేందర్‌రెడ్డి, సుధాకర్, వంగాల స్వామిగౌడ్, పివి శ్యాంసుందర్, దాసరి మల్లేశం, రాఘవుల నరేందర్, జిట్ట బాలకృష్ణారెడ్డి, కాచం వేంకటేశ్వర్లు, గూడూరు నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, గోలి మధు సూదన్‌రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, పాశం భాస్కర్, బెలిదె అశోక్, సత్యం, రచ్చ శ్రీనివాసులు, శ్యాం, లెంకలపల్లి శ్రీనివాసుగుప్త, జాన్సీ నంగునూరి బాలరాజు, మాజీ మంత్రులు, ప్రతినిధులు ఉన్నారు.

### గోల్కొండ ఖకిల్లాపై జండా ఎగరేసి తీరుతాం: కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్


### అట్టహాసంగా మూడో విడత ప్రజా సంగ్రామయాత్ర ప్రారంభం

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ పాదయాత్రలు చేస్తుంటే సిఎం కెసిఆర్‌కు వెన్నులో వణుకు పుడుతుందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని అర్థం చేసుకున్న కెసిఆర్ మోదీపై, కేంద్ర ప్రభుత్వంపై నోరు పారేసుకుంటున్నాడని, గోల్కొండ కోటపై బిజెపి ప్రభుత్వం జండా ఎగురవేయడం ఖాయమని కేంద్ర మంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, కిషన్‌రెడ్డి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ తెలిపారు. మంగళవారం యాదగిరిగుట్టలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మూడో విడత పాదయాత్ర ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు పాల్గొని మాట్లాడారు.

కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ మాట్లాడుతూ తెలంగాణలో బిజెపి జంగ్ సైరన్ మొదలు పెట్టిందని, జాతీయ హోదా కల్పించాలంటున్న కాళేశ్వరం నీట మునిగిందని, కల్వకుంట్ల కుటుంబానికి కాళేశ్వరం ఎటిఎంగా మారిందని ఆరోపించారు. ప్రజాస్వామ్య తెలంగాణ కోసం పోరాటం చేయగా కల్వకుంట్ల కుటుంబం బాగుపడిందని తెలంగాణను దోచుకుంటున్నారన్నారు. మరోమారు తెలంగాణ ఉద్యమం తరహాలో ప్రజా ఉద్యమం తప్పదని నియంత కెసిఆర్ పాలన అంతమొందించాలని పిలుపునిచ్చారు. దళితుల నుండి రామ్‌నాథ్‌కోవిద్, గిరిజనుల నుండి ద్రౌపదిముర్ములను రాష్ట్రపతిగా నియమించిన ఘనత మోడీకే చెల్లించదన్నారు. సబ్‌కా వికాస్ మాటల్లోనే కాకుండా చేతల్లో బిజెపి చూపిస్తూ ముందుకెళుతుందన్నారు. ప్రస్తుత కెసిఆర్ గద్దె దిగిపోతేనే తెలంగాణ ప్రజల ఆకాంక్షలు వచ్చే బిజెపి ప్రభుత్వం తీర్చి అందరి సంతోషం కోరుకోనుందని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ ప్రజా సంగ్రామయాత్రలు చేయడం అభినందనీయమన్నారు.

ఉపన్యాసం హిందీలో చేయగా మొదట తెలుగులో మాట్లాడి అందరికీ సంతోషాన్ని కలిగించారు. సభకు విచ్చేసిన అందరికీ నమస్కారమని యాదద్రి స్వామి వారి సన్నిధిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందని షెకావత్ తెలుగులో మాట్లాడారు. అంతకుముందు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ కుటుంబ పాలనను పాతరేసేందుకు ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్దంగా ఉన్నారని ఫాంహౌజ్, ప్రగతి భవన్‌కే పరిమితమైన ముఖ్యమంత్రికి ప్రజల ముందుకు వచ్చే ముఖం లేదన్నారు. రైతులపాలిట శాపంగా మారిన కెసిఆర్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలులోరాజకీయం చేసి, గ్రామపంచాయితీల నిధులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారన్నారు.

ఎంపి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆశాంతి, అన్యాయాలు, దోపిడీలకు ఎంఐఎం, టిఆర్ఎస్‌పార్టీలు కలసి చేస్తున్నాయని విమర్శించారు. మహాసంగ్రామయాత్రలతో కెసిఆర్ వెన్నులో వణుకు పుడుతోందన్నారు. సంవత్సరం పాటు యువత, ప్రజలు కలసి రావాలని దోపిడీ కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించుకోవాల్సిన అవసరముందన్నారు. బాసరలో విద్యార్థులు పురుగుల అన్నం తింటుంటే



కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న ప్రధానార్చకులు నల్లంథీఘల్ లక్ష్మీనరసింహాచార్యులు, చిత్రంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్

స్పందించకపోవడం సిగ్గుచేటని టిఆర్ఎస్ మంత్రులు, ముఖ్యమంత్రి ఆ అన్నం కూరలు తింటే తెలుస్తుందన్నారు. రైతుల కష్టాలు ప్రజల సమస్యలు పట్టని ముఖ్యమంత్రి ఢిల్లీకి వెందుకు వెళ్ళాడో చెప్పాలని, నయీం డెయిరీని బయటపెట్టాలని ఆయన ఆస్తులు ఏమయ్యాయో చెప్పాలని డిమాండ్ చేశాడు. వచ్చే ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయమని డబుల్ ఇంజన్ సర్కారులతో తెలంగాణలోని సమస్యలు పరిష్కారమవుతాయని కెసిఆర్‌కు తెలిసిపోయిందన్నారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉద్యమాల ఖిల్లా అని శ్రీకాంతాచారిని కన్న గడ్డ, ఖమ్మంలో కూడా బిజెపి పాగా వేస్తుందని చెప్పారు.. కోట్ల రూపాయలు ఖర్చుచేసి హుజూరాబాద్‌లో పరాభవం పొందిన కెసిఆర్‌కు వచ్చే తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో అదేగతి పడుతోందని జోస్యంచెప్పాడు. అనంతరం బండి సంజయ్ పాదయాత్రను మంత్రి షెకావత్ జండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా బిజెపి నేతలకు స్వాగత కటౌట్లు, బైక్‌ర్యాలీతో భారీ సంఖ్యలో తరలి వచ్చిన బిజెపి కార్యకర్తలు స్వాగతం పలికారు. కార్యక్రమం సందర్భంగా యాదగిరిగుట్ట పూర్తిగా కాషాయమయమైంది.

## బాలికపై అత్యచార యత్నం.. నిందితుడు అరెస్ట్

**హైదరాబాద్ (అంబర్‌పేట్), ఆగస్టు 2, ప్రభాతవార్త :** నగరంలోని అంబర్‌పేట్ పోలీసుస్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై ఓ కీచకుడు అత్యాచారయత్నానికి ఒడిగట్టాడు. తాజాగా మొగల్‌పురలో మైనర్ బాలికను క్యాబ్ డ్రైవర్ కిడ్నాప్ చేసిన ఘటన మరువకముందే చోటుచేసుకున్న ఈ ఘటన అందరినీ కలవరపెడుతోంది. అంబర్‌పేట్‌లోని ప్రేమ్‌నగర్‌లో 8వ తరగతి చదువుతున్న బాలిక(12)పై పక్కింట్లోనే ఉంటున్న జయంతిచారి అనే యువకుడు ఈ దారుణానికి పాల్పడ్డాడు. ఉస్మానియా యూనివర్సిటీలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జయంతిచారి నోట్ పుస్తకాలు ఇస్తానని ఆ బాలిక ఇంట్లోకి పిలిచి అసభ్యంగా ప్రవర్తించి అత్యాచారానికి యత్నించాడు. దీంతో ఆ బాలిక భయపడి ఇంట్లో నుంచి బయటకు పరిగెత్తుకొచ్చింది. విషయాన్ని బాలిక తల్లిదండ్రులకు చెప్పడంతో తల్లి దండ్రులు అంబర్‌పేట్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విషయం గమనించిన స్థానికులు నిందితుడిని పట్టుకుని దేహశుద్ధి చేశారు. నిందితుడు జయంతిచారిని అరెస్టుచేసి పోలీసులు ఫోక్సో చట్టం కింద కేసును, అలాగే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ సుధాకర్ తెలిపారు.

## తెలంగాణ దోస్త్ మొదటి విడతలో 1.44 లక్షల మంది రిజిస్ట్రేషన్

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2022 మొదటి విడత దరఖాస్తు ప్రక్రియ ముగిసే నాటికి 1,44,300 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో 1,24,495 మంది తమ దరఖాస్తులను అప్‌లోడ్ చేశారని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి తెలిపారు. దరఖాస్తులను అప్‌లోడ్ చేసిన వారిలో 1,15,845 మంది తమకు ఏ కాలేజీలో సీటు కావాలో తెలుపుతూ వెబ్ ఆప్షన్లు ఇచ్చినట్లు తెలిపారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఆగస్టు 6న సీట్లన కేటాయింపు చేయనున్నారు. ఆగస్టు 7 నుంచి రెండో విడత రిజిస్ట్రేషన్లను రూ. 400తో కొనసాగించనున్నారు. మొదటి విడతలో సీటు పొందిన విద్యార్థులు ఆగస్టు 7 నుంచి 18 వరకు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. దోస్త్ మొదటి విడత దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో 10 రోజులపాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని.. 7 నుంచి ప్రారంభించే రెండో విడత దరఖాస్తు ప్రక్రియలో కూడా ఫీజును రూ. 200గా కొనసాగించాలని విద్యార్థి సంఘాలు, ప్రజలు కోరుతున్నారు.

# దేవిశ్రీ మ్యూజికల్ మెలోడీ

మెగా మేనల్లుడు వైష్ణవ్‌తేజ్ పంజా తాజాగా 'రంగ రంగ వైభవంగా' చిత్రంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. న్యూ ఏజ్ యూత్‌ఫుల్ లవ్, రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందు తోంది.. ఈచిత్రంలో కేతిక శర్మ హీరో యిన్‌గా నటిస్తోంది.. అన్ని కార్యక్రమా లను పూర్తిచేసుకుని రిలీజ్‌కు రెడీ అయిన ఈ మూవీ ప్రమోషన్స్ జోరుగా సాగు తున్నాయి.. టీజర్, తెలుసా..



తెలుసా.. , కొత్తగా లేదేంటి ..వంటి రెండు పాటలు మంచి స్పందనను రాబట్టుకున్నాయి.. తాజాగా ఈచిత్రం నుంచి 'సిరి సిరి మువ్వల్లోనా' అనే పాటను విడుదల చేశారు..దేవిశ్రీ ప్రసాద్ ఈ మ్యూజికల్ మెలోడీకి సోల్‌ఫుల్ ట్యూన్‌న అందిం చారు.. శ్రీమణి సాహిత్యం అందించారు. జావేద్ ఆలీ , శ్రేయా ఘోషల్ ఆలపిం చారు..విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి.. వర్షంలో హీరోహీరోయిన్ల రొమాన్స్ ఆకట్టుకుంది. గిరీశయ్య దర్శకత్వంలో తెరకెక్కుతున్నఈచిత్రాన్ని బాపినీడు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర సినీ చిత్రం బ్యానర్‌పై బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 2న ఈచిత్రం థియేటర్లలో విడుదల కాబోతోంది.

# కూతురు ఫొటో పోస్ట్

అందాల భామ ప్రణీత సుభాష్ 'అత్తారింటికి దారేది' చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది.. తమిళ, కన్నడ పరిశ్రమల్లో కూడ నటిగా తన ప్రతిభను నిరూపించుకుంది..కాగా గత ఏడాది బిజినెస్‌మెన్‌ను వివాహం చేసుకుని ఈఏడాది జూన్‌లో పండండి ఆడపిల్లకు జన్మనిచ్చింది.. ఇదిలా





ఉండగా ఈ భామ సోషల్‌మీడియాలో అభిమానులతో నిత్యం టచ్‌లోనే ఉంటుంది..కాగా తనకు పాప పుట్టింది అనే విషయాన్ని వెల్లడించింది కానీ, ఆ పాపఫొటోను మాత్రం షేర్ చేయలేదు.. కాగా తొలిసారి తన సోషల్ మీడియాలో తన గారాల కూతురి ఫొటోను అభిమానులతో పంచుకుంది..పాప పేరు ఆర్నా అంటూ పేర్కొంది.. ఈ ఫొటోను పోస్ట్‌చేసిన కొద్ది క్షణాల్లోనే వైరల్‌గా మారింది.. ఆమె అభిమానులైతే మీ కంటే మీ పాప చాలా అందంగా ఉందంటూ కామెంట్ల వర్షం కురిపించారు.. కెరీర్ పరంగా చూస్తే పెళ్లి తర్వాత నటనకు గ్యాప్ ఇవ్వటం లేదని ఇటీవల ఆమె ఓ ఇంటర్వ్యూలో చెప్పిన సంగతి విదితమే..సినిమాల్లో నటించటానికి తన భర్త ఎలాంటి షరతులు పెట్టలేదని ఎప్పటిలాగే సినీకెరీర్ కొనసాగిస్తానంటూ పేర్కొన్నట్టే ఇపుడు రమణ అనే కన్నడ మూవీలో హీరోయిన్‌గా నటించటానికి రెడీ అయినట్టు తెలిసింది.

# భూతద్దం భాస్కర్ నారాయణ



ప్రేక్షకులకు నచ్చేలా అన్ని జాగ్రత్తలు తీసుకుని వారి అభి రుచిని భూతద్దంలోంచి చూస్తు న్నాడు మా భాస్కర్ నారా యణ.. పురుషోత్తం రాజ్‌ని దర్శకుడిగా పరిచయం చేస్తూ స్నేహల్ జంగాల శశిధర్ కాశీ, కార్తీక్ ముడుంబై సంయుక్తంగా మిలియన్ డ్రీమ్స్ క్రియేషన్స్ , విజయ సరాగ ప్రొడక్షన్స్ బ్యానర్లపై ఈచిత్రం రూపొందు తోంది.. ఈచిత్రానికి సంబం ధించిన ఫస్ట్ గ్లింప్స్‌ను తాజాగా విడుదల చేశారు.. ఈచిత్రం లో శివ కందుకూరి హీరోగా, రాశీ సింగ్ హీరోయిన్‌గా నటిస్తు న్నారు. గ్రామీణ వాతావరణంలో జరిగే ఒక డిటెక్టివ్ కథే ఇది.. విలేజ్‌లో డిటెక్టివ్ ఏంటి అన్పి స్తోంది కదా.. అదే డైరెక్టర్ వినూ త్నంగా ప్రజెంట్ చేశారు.. ఆద్యంతం థ్రిల్ కల్గించే ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం రూపొం దుతోంది.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.. మరిన్ని వివరాలు తెలియ జేస్తామని మేకర్స్ తెలిపారు.




న్యూ ఫొటో షూట్: జాన్వీకపూర్

దుల్కర్‌సల్మాన్, మృణాల్ ఠాకూర్ జంటగా వైజయంతీ మూవీస్ సమర్పణలో స్వప్న సినిమా పతాకంపై స్టార్ ప్రొడ్యూసర్ అశ్వినీదత్ నిర్మించిన ప్రతిష్టాత్మక చిత్రం సీతారామం.. రష్మిక మందన్న కీలకపాత్రలో నటిస్తోంది. హనురాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు.ఈనెల 5న ఈచిత్రం విడుదల కానుంది. ఈసందర్భంగా దుల్కర్ సల్మాన్ మీడియాతో మాట్లాడారు.

# సీతారామం లాంటి గొప్ప కథ ఇప్పటి వరకు రాలేదు:



**సీతారామం ప్రమోషన్స్‌తో చాలా బిజీగా ఉన్నట్టున్నారు?**

అవును.. అసలు ప్రేక్షకు లనుంచి వస్తున్న ఈ స్పందనను ఊహించలేదు.. వారి ప్రేమకు కృతజ్ఞతలు

**మీ గత చిత్రాలకు సీతారామం ఉన్న మేజర్ ఎంట్రాక్షన్ ఏంటి?**

సీతారామం చాలా ఒరిజినల్ కథ, రియల్లీ క్లాసిక్ మూవీ. చాలా అరుదైన కథ. ఇలాంటి సినిమా ఇప్పటి వరకు ఎక్కడా రాలేదు.. స్క్రీన్‌ప్లే నాకు చాలా నచ్చింది. ఊహాతీతంగా ఉంటుంది. ట్రైలర్‌లో చూసింది కేవలం గ్లింప్స్ మాత్రమే.. సీతారామం అద్భుతాన్ని వెండితెరపై చూడాల్సిందే.

**ప్రేమకథలు ఇకపై చేయనని చెప్పారు కదా?**

వాటికి కొంత విరామం ఇవ్వాలని భావిస్తున్నాను. రోజురోజుకీ నా వయసు కూడ పెరుగుతుంది కదా.. ఇంకా పరిణితి గల విభిన్నమైన పాత్రలు చేయాలని ఉంది. ఫ్రెష్, ఒరిజినల్‌గా ఉండే పాయింట్లను చేయటానికి ఎక్కువగా ఇష్టపడతాను..

**సీతారామం మ్యూజిక్ సూపర్‌హిట్ అయ్యింది కదా.. మీ ఫేవరేట్ సాంగ్?**

విశాల్ చంద్రశేఖర్ అద్భుతమైన ఆల్బమ్ ఇచ్చారు. కథ విన్నపుడు సినిమాలో సంగీతం బాగుంటుందని తెలుసు.. కానున్న కల్యాణం పాట కాశ్మీర్‌లో షూట్ చేస్తున్నపుడే మ్యూజికల్‌గా ఉంటుందని అర్థమైంది.. పాటలన్నీ విజువల్ వండర్‌గా ఉంటాయి. ఒక పాటకు మించి మరో పాట ఆకట్టుకున్నాయి.. నేపథ్య సంగీతం కూడ అద్భుతంగా ఉంటుంది.. కానున్న కల్యాణం పాట నా ఫేవరేట్ సాంగ్.,. తెలుగు అద్భుతమైన భాష... పాటల్లో ప్రతి వాక్యం భావం తెలుసుకున్నాను.

**సీతారామం లో మీ పాత్ర గురించి చెప్పండి?**

రామ్ అనే ఆర్మీ అధికారి పాత్రలో కన్పిస్తా.. రామ్ ఒక అనాథ, రామ్‌కి దేనిపైనా ద్వేషం ఉండదు.. వెరీ హ్యాపీ పాజిటివ్... అతనికి దేశ భక్తి ఎక్కువ..

**వైజయంతి మూవీస్‌తో రెండో సినిమా కథా అన్పిస్తోంది?**

అశ్వనీదత్ స్వప్న గార్ల వైజయంతీ మూవీస్ అంటే నాకు ఫ్యామిలీ లాంటింది.. ఒక మంచి మనిషిగా అశ్వనీదత్ గారంటే నాకు ఎంతో ఇష్టం.. ఆయన నా ఫేవరేట్ పర్సన్.. చాలా పాజిటివ్‌గా ఉంటారు.. ఆయన చూపించే ప్రేమ, వాత్సల్యం చాలా గొప్పగా ఉంటుంది.నా కోసం దిబెస్ట్‌ని ఎంపిక చేస్తారు.. దర్శకుడ హను ఈ కథను అద్భుతంగా ప్రజెంట్ చేశారు.

**రష్మిక పాత్ర గురించి?**

కొత్త రష్మికను చూస్తారు. ఇదివరకు ఎపుడూ ఇలాంటి పాత్ర చేయలేదు.. సీతారామంలో రష్మిక గ్రేట్ ఎనర్జీ

**పదేళ్లలో వివిధ భాషల్లో దాదాపు 35 చిత్రాలు చేశారు.. అలాగే వివిధ వ్యాపారాలు కూడచేస్తున్నారు.. ఎలా సాధ్యపడింది?**

నిజానికి నేను తక్కవే చేశాను.. మలయాళంలో నా సమకాలికులు ఏడాదికి 12 సినిమాలు చేస్తున్నారు. మా నాన్నగారే ఏడాది 30కిపైఅ సినిమాలు చేస్తున్న సందర్భాలు ఉన్నాయి.. వాళ్లతో పోల్చుకుంటే నేను తక్కువ చేసేనట్టే.

**పాన్‌ఇండియా మూవీ అనే మాట మీకు నచ్చదు కదా. మరి దానికి ప్రత్యామ్నాయంగా ఏమని పిలుస్తారు?**

పాన్ ఇండియా అనే ట్యాగ్ విని విని విసుగొచ్చింది.. ఆ పదం వాడకుండా ఒక ఆర్టికల్ కూడ ఉండటం లేదు. నిజానికి పాన్ ఇండియా కొత్త కాన్సెప్ట్ ఏమీ కాదు.. అమితాబ్‌బచ్చన్, రజనీకాంత్, షారూక్‌ఖాన్, ఇలా ఎంతోమంది సినిమాలు దేశ, విదేశాలు దాటి ఆడాయి.. ఇపుడు ప్రత్యేకంగా పాన్ ఇండియా ఫిల్మ్ అని ఎత్తిచెప్పటం అవసరం లేదని నాఫీలింగ్ ఫిల్మ్‌ని ఫిల్మ్ అంటే చాలు..

**సీతారామంలో భారీ తారాగణం ఉంది కదా?**

అవునండి, తెలుగు, తమిళ బెంగాలీ ఇలా వివిధ పరిశ్రమల ప్రముఖ నటీనటులు ఇందులో భాగమయ్యారు.. షూటింగ్ అద్భుతంగా జరిగింది.. అలాగే గౌతమ్‌వాసుదేవ్ మీనన్‌గారితో రెండోసారి నటించటం ఆనందంగా ఉంది..

**యాక్టర్ కాకపోయింటే ఏమయ్యేవారు?**

ఇది నాకు కూడ ఆందోళనకరమైన ఆలోచనే (నవ్వుతూ) బిజినెస్ స్కూల్‌లో చదువుకున్నాను. ఎంబిఏ చేశాను.బహుశా ఇన్వెస్టర్‌ని అయ్యేవాడినేమో..నాన్నగారు నాకు ఆదర్శం.. ఆయన గర్వపడేలా చేయటమే నా కర్తవ్యం. సినిమాలు కథలు గురించి ఇంట్లో మాట్లాడుతుంటా..నేను నా కథలన సింగిల్ లైన్‌లో చెబుతుంటాను.. నాన్నగారికి నేను పెద్ద ఫ్యాన్‌ను ఆయనే నా హీరో..

**దర్శకత్వం చేసే ఆలోచన ఉందా?**

చేయాలని ఉంది. కానీ ఇపుడంత సమయం లేదు.. నా దర్శకత్వంలో సినిమా వస్తే మాత్రం అది ప్రేక్షకుల ఊహకు భిన్నంగా ఉంటుంది..

# సంచలన పాత్రలు...

'బాలీవుడ్ క్వీన్' కంగనా రనౌత్..ఇపుడు బాలీవుడ్‌పై సమరశంఖం పూరించినట్టు తెలుస్తోంది. తనను తాను ప్రూవ్ చేసుకునే కథలను ఎంచుకుంటూ అందివచ్చిన అవకాశాన్ని ఏమాత్రం విడిచి పెట్టటం లేదు.. తనే ఒక లేడీ డిక్టేటర్‌గా ఇండస్ట్రీలో ఆవరిస్తోందని అన్పిస్తోంది..స్టార్‌హీరోలకు ధీటుగా సినిమాలు చేస్తూ ఎనలేని స్టార్‌డమ్‌ను దక్కించుకుంది..హీరోయిన్‌గా రొమాంటిక్ క్యారెక్టర్లు చేస్తూనే మరోవైపు లేడీ ఓరియెంటెడ్ చిత్రాల్లో నటిస్తూ సత్తా చాటుకుంటోంది.. అంతేకాదు



సంచలనాత్మక బయోపిక్‌లతో బాలీవుడ్‌ను ఒకింత షేక్ చేస్తోంది.. ఇప్పటికే జయలలిత బయోపిక్ తలైవితోమెప్పించింది.. ఏజెంట్ అగ్ని పాత్రలో థాకడ్‌లో నటించి నటిగా చెలరేగిపో యింది.. ఏజెంట్ అగ్ని బాండ్ గాళ్ అని నిరూపించింది.. అంతేకాదు గతంలో ఝాన్సీ లక్ష్మీభాయ్ గెటప్‌లో బాక్సాఫీసు కలెక్షన్లను బద్దలుకొట్టింది.. ఇపుడు సిమ్రన్, రంగూన్ వంటి మూవీస్‌తో కంగన తనదైన శైలిలో ముద్ర వేసుకుంది.. తాజాగా ఆమె ఎమర్జెన్సీ చిత్రంలో నటిస్తోంది. ఇందులో ఆమె ఇందిరాగాంధీ పాత్రలో నటిస్తోంది..ఈచిత్రం ఇందిరాగాంధీ గురించి తెలియని మరో కొత్త కోణాన్ని ఆవిష్కరించబోతున్నారు మేకర్స్.. ఇది సెట్స్‌లోనే ఉండగానే మరో సంచలన పాత్రకు కంగన రెడీ అయ్యింది.. కశ్మీరీ గాయకురాలు పాత్రలో ఆమె నటించబోతోంది.. ఉగ్రవాదుల చేతుల్లో ఛిద్రమై హతమైన పాత్రిది..ఇలాంటి పాత్ర చేయటానికి ధైర్యం, ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాలి అయితే అవన్నీ నాలో ఉన్నాయంటూ కంగనా రెడీ అయ్యింది.. ఈచిత్రాన్ని మధుర భండార్కర్ తెరకెక్కిస్తున్నారు..ఫిరోజ్ నడియాద్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు..

# టైగర్ నాగేశ్వరరావు కోసం అనుపమ్‌ఖేర్...

రవితేజ తొలి పాన్‌ఇండియా మూవీ టైగర్ నాగేశ్వరరావుపై లాంచింగ్ రోజు నుంచే భారీ హైప్ నెలకొంది. వంశీ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రం ఓపెనింగ్ ఈవెంట్ ఘనంగా జరిగింది.. ఆ తర్వాత సినిమా కోసం వేసి భారీసెట్ టాక్ ఆఫ్‌ది టాలీవుడ్‌గా నిలిచింది.. తేజ్ నారాయణ్ అగర్వాల్ సమర్పిస్తున్నారు. ఈచిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. భారీతారాగణం



అత్యున్నత సాంకేతిక నిపుణులు ఈచిత్రం కోసం పనిచేస్తున్నారు. తాజాగా ఈచిత్రంలో కీలకపాత్ర కోసం జాతీయ అవార్డు గ్రహీత, లెజండరీ నటుడు అనుపమ్‌ఖేర్‌ను ఎంపిక చేశారు. టైగర్ నాగేశ్వరరావు నిర్మాత అభిషేక్ అగర్వాల్ నిర్మించిన బాలీవుడ్ బ్లాక్‌బస్టర్ ది కాశ్మీర్ ఫైల్స్‌లో అనుపమ్ ఖేర్ కీలకపాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఇపుడు అతని చేరిక సినిమా కాస్టింగ్ డిపార్ట్‌మెంట్ స్థాయిని పెంచటమే కాకుండా హిందీ మార్కెట్‌కు కూడ సహాయపడుతుంది.. ఈచిత్రం టైగర్ నాగేశ్వరరావు పేరుమోసిన స్టువర్ట్‌పురం దొంగ.. బయోపిక్‌గా 70 నేపథ్యంలో రూపుదిద్దుకుంటోంది.. ఈసినిమా కోసం రవితేజ ప్రత్యేకంగా మేకోవర్ అయ్యారు. రవితేజ సరసన నూపూర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈచిత్రం రూపొందుతోంది..

# భారీ ప్రాజెక్టులపై బోలెడు ఆశలు

దుబాయ్ బ్యూటీ కేథరిన్‌థ్రెస్సా.. తెలుగు, మలయాళ, కన్నడ,,తమిళ మూవీస్‌లో నటిస్తూ అభిమానులకు చేరువైంది.. కన్నడ మూవీ 'శంకర్ ఐపిఎస్' మూవీతో కెరీర్‌ను స్టార్ చేసిన ఈ భామ అనతికాలంలో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకుంది.ముఖ్యంగా అల్లు అర్జున్ మూవీ 'సరైనోడు'లో ఎమ్మెల్యే పాత్రతో ఎనలేని పాపులారిటీ సంపాదించుకుంది..ఆ తర్వాత శ్రీవిష్ణుతో భళా తందనానాలో నటించింది. కెరీర్ పరంగా చూస్తే ప్రస్తుతం మూడు భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉంది.. నందమూరి కళ్యాణ్‌రామ్ 'బింబిసార'లో హీరోయిన్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈచిత్రంతో తన కెరీర్ మారుతుందనే నమ్మకంతో ఉందని తెలుస్తోంది.. నితిన్‌తో మాచర్ల నియోజకవర్గంలో నటిస్తోంది.. ఈచిత్రం ఈనెల 12న విడుదల కాబోతోంది.. ఇదిలా ఉండగా తాజాగా ఆమె మరో భారీ ప్రాజెక్టుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన్నట్టు తెలుస్తోంది.. మెగాస్టార్ చిరంజీవి హీరోగా బాబీ దర్శకత్వంలో 'వాల్తేరు వీరయ్య' చిత్రంలో రవితేజ పవర్‌ఫుల్‌గా సాగే అతిథి పాత్రలో నటిస్తున్నారు. ఇందులో రవితేజకు జోడీగా కన్పించబోతోందని తెలిసింది.. ఏదెలా ఉన్నా ఈ మూడు భారీ ప్రాజెక్టులపై అమ్మడు బోలెడు ఆశలు పెట్టుకుందని తెలిసింది..



# 70ల్లో.. 80 పతకాలు



**కొంతమందిని చూస్తే వీళ్ల వయసుకి ఎదురీదుతున్నారేమో అనిపిస్తుంది. అలాంటి వారే 76 ఏళ్ల ఈ బామ్మ. కారణం.. 66 ఏళ్లకి క్రీడల్లో అడుగుపెట్టి 80 పతకాలు సాధించారామె. విజయవాడకు చెందిన అమలాపురపు వెంకట సుబ్బలక్ష్మి నుంచి మనం నేర్చుకోవాల్సిన విషయాలు చాలానే ఉన్నాయి. ఆమేం చెబుతున్నారో తెలుసుకుందాం..**

మాది పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం. అమ్మ కప్పగంతు మంగమ్మ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలు. నాన్న సూర్యనారాయణ రైల్వేలో టిటిఇ. చిన్నప్పటి నుంచీ ఖోఖో బాగా ఆడేదాన్ని. ఏయులో ఎమ్మెస్సీ (బోటనీ) చేశా. ఆ వెంటనే విజయవాడ మేరిస్ స్టెల్లా కళాశాలలో బోటనీ అధ్యాపకురాలిగా చేరాను. అక్కడే బోటనీ అధ్యాపకులు అమ్మన్న శాస్త్రితో వివాహమైంది. అదే ఏడాదిలో అప్పటి నల్గొండ జిల్లా సర్వేల్‌లోని ఎపిఆర్‌ఎస్ (గురుకుల పాఠశాల)లో నాకు పిజిటిగా ఉద్యోగం వచ్చింది. నేను సర్వేల్‌లో.. మా వారు విజయవాడలో ఉండే వాళ్లం. తర్వాత మచిలీపట్నంలోని ఎస్‌పిఎంహెచ్ కళాశాలలో 1976లో బోటనీ హెచ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్‌గా చేరాను. మాకు ఒక అబ్బాయి, అమ్మాయి ఇద్దరూ బిట్స్ పిలానీలో డిగ్రీ చేసి, అమెరికాలో ఎంఎస్ చేశారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా అబ్బాయి యుఎస్‌ఎలో.. అమ్మాయి బెంగళూరులో స్థిరపడ్డారు. 2004లో పదవీవిరమణ పొందాను.

**పౌరువేషంతో క్రీడల్లోకి...** వేసవి సెలవుల్లో మా మనవళ్లని విజయవాడ గాంధీనగర్‌లో ఈత నేర్పించడానికి తీసుకెళ్లా. అప్పటికి నా వయసు 66, మధుమేహం, రక్తపోటు, థైరాయిడ్ వంటి సమస్యలున్నాయి. మోకాలు మార్పిడి జరిగింది. స్విమ్మింగ్ పూల్‌లో సాధన చేస్తున్న నా మనవళ్లను ప్రోత్సహిస్తుంటే.. వాళ్లలో ఒకడు 'బయట ఉండి ప్రోత్సహించడం కాదు. పూల్‌లోకి దిగండి. తెలుస్తుంది' అన్నాడో రోజు. ఆ మాటలకి పౌరుషం వచ్చింది. మరుసటి రోజు నుంచీ స్విమ్ సూట్ వేసుకొని పూల్‌లో సాధనకు దిగాను. నెల రోజుల్లోనే నాలుగు స్టైల్స్ నేర్చుకున్నా. అదే సంవత్సరం (2016)లో రాష్ట్ర స్థాయి మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో 70-74 కేటగిరీలో తలపడి 50మీ. 100మీ., 100మీ. ఫ్రీ స్టైల్ 50మీ. ఫ్రీ స్టైల్, 50మీ. 100మీ. బ్రెస్ట్ స్ట్రోక్‌ల్లో పసిడి పతకాలు కైవసం చేసుకున్నా. సికింద్రాబాద్‌లో జాతీయ స్థాయి మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో అయిదు పసిడి పతకాలు గెలిచా. అప్పటి నుంచి ఏటా రాష్ట్ర జాతీయ స్థాయి మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌ల్లో పతకాలు గెలుస్తూ వచ్చా. ఏటా జనవరిలో నిర్వహించే కృష్ణా రివర్ క్రాసింగ్ పోటీల్లో తలపడుతున్నా. ఈతకే ఎందుకు పరిమితం కావాలనిపించి పరుగు, జావెలిన్ త్రోల్లో కూడా శిక్షణ తీసుకున్నా. 2017 నుంచీ జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో జావెలిన్‌త్రో, పరుగులో మూడు రజత పతకాలు సొంతం చేసుకున్నాను. కొవిడ్ తర్వాత 2021 నవంబరులో నాసిక్‌లో జరిగిన జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో నాలుగు పసిడి, అదే నెల వారణాసిలో జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో రెండు పసిడి, రజత,కాంస్య పతకాలూ సొంతం చేసుకున్నా. ఈ వయసులో సాధన, డైట్ వంటివి కష్టమే అయినా పట్టుదలతో అడుగులు వేస్తున్నారు సుబ్బలక్ష్మి. ఇటీవల కాలంలో భర్తని కోల్పోయిన ఆమె కొన్ని రోజులుగా కుమార్తె దగ్గర ఉంటున్నారు. అక్కడున్నప్పుడు సాధన కోసం.. ఈత కొలనుకు వెళ్తుంటారు. విజయవాడలో ఉంటే కృష్ణానదిలో సాధన చేస్తారు. రోజూ జాగింగ్, వాకింగ్ తప్పనిసరి. శాకాహారి కావడంతో తనే ఆహారాన్ని వండుకుంటారు. 'స్విమ్‌సూట్‌లో అడుగుపెట్టడానికి నేనేమీ బిడియపడలేదు. మావారు, పిల్లలు ఇచ్చిన ప్రోత్సాహంతోనే క్రీడల్లో అడుగుపెట్టాను. విజయాలు ఇచ్చిన ఆత్మవిశ్వాసంతో 76 ఏళ్ల వయసులోనూ క్రీడల్లో కొనసాగుతున్నా' అంటున్నారు సుబ్బలక్ష్మి. ❑




వర్షాకాలంలో ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఇందుకు కొన్ని చిట్కాలు ఉన్నాయి. అవేమిటంటే..

# వర్షాలలో ఇల్లు శుభ్రంగా..

- ఇంట్లోని కార్పెట్లపై దుమ్ము, ధూళి, బ్యాక్టీరియా ఎక్కువగా చేరుతుంటుంది. అందుకే వర్షాకాలంలో కార్పెట్లను వినియోగించవద్దు.
- లేత రంగుల కార్టన్లకు తొందరగా మురికిపడుతుంది. ఈ సీజన్‌లో ముదురు రంగుల కర్టెన్లు వాడితే మంచిది. వీటి వల్ల ఇల్లు కూడా అందంగా కనపడుతుంది.
- రెయిన్‌కోట్లు, గొడుగులను వర్షాకాలంలో ఇంట్లోకి తీసుకురావొద్దు. అలాగే తడిగా ఉన్న బట్టలను విడిగా పెట్టాలి.
- ఇంట్లో ఫర్నిచర్ పొడిగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. వర్షాకాలంలో గాలి ద్వారా ఫర్నిచర్‌లో తేమచేరి క్రిములు, బ్యాక్టీరియా వృద్ధి చెందే అవకాశం ఉంది. అందుకే ఎక్కువగా ఉపయోగించే ఫర్నిచర్‌ను పొడిబట్టతో రోజూ శుభ్రం చేయాలి.
- ఇంట్లో దుస్తులు ఆరబెట్టేందుకు ప్రత్యేక స్థలం కేటాయించాలి. ఉతికిన బట్టల నుండి వచ్చే తేమ వాసన తగ్గడానికి ఆ గదిలో నాఫ్తలీన్ బాల్స్ వేయాలి. ❑

# ఆలూ పెసర పప్పు

**కావలసిన పదార్థాలు :** పెసరపప్పు (ఉడికించిన) - ఒక కప్పు, బంగాళాదుంపలు (డికించిన)- రెండు, టిమోటో (తరిగి)- మూడు, పచ్చిమిర్చి (తరిగి)- ఐదు, సన్నగా తరిగిన అల్లం - ఒకటీస్పూను, కరివేపాకు-రెండు రెమ్మలు, కొత్తిమీర తరుగు- ఒక టేబుల్‌స్పూను, నీళ్లు- ఒక కప్పు, ఆవాలు, జీలకర్ర- ఒక్కో టీస్పూను చొప్పున, మెంతులు, పసుపు, నూనె లేదా నెయ్యి-అర టీస్పూను చొప్పొన, ఉప్పు-తగినంత.



**తయారీ విధానం :** ఒక పాన్‌లో నూనె వేడయ్యాక ఆవాలు, జీలకర్ర, మెంతులు, పసుపు వేసి వేగించాలి. రెండు నిమిషాల తరువాత దానిలో టొమాటో, పచ్చి మిర్చి, అల్లం ముక్కలు, కరివేపాకు, కొత్తిమీర, ఉప్పువేసి నూనె పాన్ అంచుకు అంటే వరకు మగ్గనివ్వాలి. అవి వేగాక ఉడికించిన బంగాళాదుంప ముక్కలు, పెసరపప్పు వేసి పది నిమిషాలు ఉడికించాలి. ఒక వేళ పప్పులో నీళ్లు సరిపోకపోతే అప్పుడప్పుడు పోస్తుండాలి. అంతే ఆలూ పెసర పప్పు రెడీ.. దీన్ని పూరీల్లో తింటే చాలా టేస్టీగా ఉంటుంది. ❑

ప్రతిసారీ బయటకు వెళ్లేటప్పుడు మేకప్ వేసుకోవడం కుదరకపోవచ్చు. లిప్‌స్టిక్ పెట్టుకోవడం, మచ్చలు కనబడకుండా కన్సీలర్ రాసుకోవడానికి సమయం లేకపోవచ్చు. ఫలితంగా అందంగా కనబడమని భావిస్తున్నారా? మరేం ఫర్వాలేదు. మేకప్ లేకుండా కూడా అందంగా కనబడటానికి కొన్ని చిట్కాలు ఇస్తున్నాం. తెలుసుకోండి.

# మేకప్ లేకుండానే అందంగా..



**సన్‌స్క్రీన్ రాయండి..** మేకప్ డీటాక్స్‌లో ప్రాథమిక చర్మ సౌందర్య జాగ్రత్తలు మరవకండి. మీరు బయటకు వెళ్తారనగా 15 నిమిషాల ముందు సన్‌స్క్రీన్ లోషన్‌ను రాసుకోండి.

మాయిశ్చరైజర్ వాడండి.. మీ ముఖం చూడడానికి డల్‌గా ఉందని మీరు భావిస్తే సాధారణ సమయాల్లో లేత రంగు మాయిశ్చరైజనర్‌ను వాడొచ్చు. ప్రత్యేక సందర్భాల్లో మాత్రం హై కవరేజ్ ఫౌండేషన్స్‌ను వాడితే సరిపోతుంది.

**నిమ్మరసం తాగండి..** ఉదయమే గోరు వెచ్చని నీటిలో నిమ్మ రసం కలుపుకొని తాగండి. దీనివల్ల శరీరంలోని విషపదార్థాలు తొలగిపోతాయి. ఫలితంగా మీ చర్మానికి నిగారింపు వస్తుంది.

**ఎక్స్‌ఫోలియేషన్ చేస్తున్నారా ?** చర్మంపై మృత కణాలు, పొలుసులుగా ఉండటం వల్ల మీ ముఖం డల్‌గా కనబడుతుంది. దీనికి ఎక్స్ ఫోలియేషన్ మంచి పరిష్కారం. మీ చర్మం స్వభావాన్ని బట్టి వారానికి రెండు మూడు సార్లు స్క్రబ్‌తో ఎక్స్ ఫోలియేషన్ చేసుకోండి.

**టోనర్ వాడాల్సిందే..** మనం సాధారణంగా టోనర్ వంటివి నిర్లక్ష్యం చేస్తాం. ముఖం కడుక్కున్న తర్వా టోనర్‌ను వాడాలి. ఇలా చేస్తే ముఖంపై పిహెచ్ స్థాయిలు బ్యాలన్స్ అయి చర్మం తాజాగా ఉంటుంది.

**8 గంట నిద్ర తప్పనిసరి....** చర్మం నిగారింపుకి నిద్ర ఎంతగానో తోడ్పడుతుంది. కనీసం ఎనిమిది గంటలు నిద్ర పోవాలి. ఆ సమయంలో మెలటోనిన్ అనే బ్యూటీ హార్మోన్ విడుదల అవుతుంది. వెల్లకిలా పడుకోవడం వల్ల చర్మంపై ముడతలను నివారించొచ్చు.



**నీళ్లు తాగుతున్నారా?** ఓ చర్మం ఆరోగ్యంతో పాటు కోమలంగా, మృదువుగా ఉండాలంటే శరీరంలో కావలసినంత తేమ ఉండాలి. కాబట్టి రోజూ తగినంత మొత్తంలో నీరు తాగండి. ఇలా చేయడం వల్ల చర్మం మృదువుగా ఉండటమే గాక వయసు పైబడిన ఛాయలు దరిచేరవు.

**దంతాలు శుభ్రంగా ఉండాల్సిందే..** ముఖ్యంపై చెరగని చిరునవ్వు మీ అందాన్ని రెట్టింపు చేస్తుంది. కాబట్టి మీ దంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి. రోజుకు రెండుసార్లు బ్రష్ చేయడం మరవద్దు.



**లిప్‌బామ్ వాడుతున్నారా? ..** పెదవులకు కూడా మాయిశ్చరైజింగ్, ఎక్స్ ఫోలియేషన్ అవసరమే. లిప్బామ్ వాడుతూ ఉండండి. ఆలివ్ ఆయిల్ వంటి సహజ నూనెలను కూడా పెదాలపై వాడొచ్చు. వారానికి ఒకసారైనా మీ పెదాలను చేతి వేళ్లతో మసాజ్ చేయండి. మసాజ్‌కు ముందు మీ పెదాలను తడి చేయడం మరవద్దు. ❑



# పిల్లలు ఎత్తు పెరగడం లేదా?

**పిల్లలు తగినంత ఎత్తు** పెరగకపోతే తల్లి దండ్రులు పడే ఆందోళన అంతా ఇంతా కాదు. పిల్లలు సాధారణంగా యుక్తవయస్సు వచ్చే వరకు ఎత్తు పెరుగుతారు. కాబట్టి బాల్యం నుంచే తగినంత ఎత్తు పెరిగేందుకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లలకు పాలు, పాల ఉత్పత్తులతో పాటు తాజా పండ్లు ఇవ్వాలి. పాలలో కాల్షియం ఉంటుంది. ఎసెన్షియల్ మినరల్స్ ఉంటాయి. ఇవి ఎముకల ఎదుగుదలకు బాగా ఉపకరిస్తాయి. పెరుగు, పనీర్, ఛీజ్ వంటివి కూడా రోజూ మెనూలో ఉండేలా చూడాలి. పిల్లలు కార్బోనేటెడ్ డ్రింక్స్, కేఫెన్ ఉన్న డ్రింక్స్ ఎక్కువగా తాగకుండా చూడాలి. వాటికి బుదులుగ ఆరోజూ నీళ్లు ఎక్కువగా తాగేలా చూడాలి. నీళ్లు ఎక్కువగా తాగడం వల్ల బాడీ మెటబాలిజం పెరుగుతుంది. టాక్సిన్స్ పోయి జీర్ణశక్తి పెరుగుతుంది. ఎముకల పెరుగుదల బాగుంటుంది. పిల్లలు రోజూ తగినంత సమయం నిద్రపోయేలా చూడాలి. శరీరానికి సరిపడా నిద్ర లభించినప్పుడు పెరుగుదల ఉంటుంది. కణజాలానికి తగినంత రెస్ట్ లభించినపుడు శరీరంలో పెరుగుదల చోటు చేసుకుంటుంది. పిల్లలు ఎక్కువ ఆటలు ఆడేలా చూడాలి. వ్యాయామం చేసేలా ప్రోత్సహించాలి. క్రికెట్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, టెన్నిస్, స్విమ్మింగ్ వంటి ఆటలు ఆడటం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఆట ఏదైనా ఫిజికల్ యాక్టివిటీ ఉండేలా చూసుకుంటే గ్రోత్ బాగుంటుంది. యోగాసనాలు కూడా పిల్లలు ఎత్తు పెరగడానికి ఉపయోగపడతాయి. ❑

## చెలి చిట్కా

అవసరాన్ని బట్టి బాదం పలుకులు ఎక్కువసేపు నానబెట్టాల్సి వస్తే దానికి బదులుగా పదినిమిషాలు ఉడికిస్తే సరిపోతుంది. ❑



**చర్మానికి సి- విటమిన్ అవసరం చాలా ఉంటుంది.చర్మ ఆరోగ్యమే కాకుండా సౌందర్యానికి ఇది చాలా అవసరం. ఇంతకీ సి-విటమిన్ ఎందులో ఎక్కువ దొరుకుతుంది? సి విటమిన్ ఉండే ఆహారపదార్థాలను సరైన మోతాదులో తీసుకుంటే సరి, నారింజ, నిమ్మ, బెర్రీస్, బ్రోకోలీ తింటే చర్మానికి మంచిది. సి-విటమిన్‌ను శరీరం ఉత్పత్తి చేయలేదు. ఖచితంగా ఆహారం నుంచే తీసుకోవాలి.**

# చర్మానికి మంచి దోస్తీ



సి విటమిన్ వల్ల ఇమ్యూనిటీ వస్తుంది. రక్తపోటు రాకుండా అదుపులో ఉంచుతుంది. గుండె వ్యాధుల సమస్య ఉండదు. సూర్యుని నుంచి వచ్చే అతి నీలిలోహిత కిరణాల వల్ల కణాలు పాడైపోకుండా ఉండటానికి విటమిన్-సి అవసరం ఉంటుంది. అలాగని సన్‌స్క్రీన్‌లా పనిచేయదు. చర్మం మీద ఉండే నల్లమచ్చలు, పొడల్లాంటి హైపర్‌పిగ్మెంటేషన్ సమస్య రాకుండా సి విటమిన్ పనిచేస్తుంది. అంతేకాకుండా చర్మం మెత్తగా, మెరుపువచ్చేందుకు ఇది ఉపయోగపడుతుంది. సాధా రణంగా యాంటీ ఏజింగ్ క్రీమ్స్‌లో సి విటమిన్ ఓ పవర్‌ఫుల్ ఇంగ్రిడియంట్. ఊరికే క్రీములు ముఖానికి రుద్దుకోవటం వల్ల ఉపయోగం లేదు. ఖచ్చితంగా నాణ్యమైన డైట్ పాటించాలి. అప్పుడే మంచి ఫలితాలొస్తాయి. సి విటమిన్ వల్ల కొల్లాజిన్ ఉత్పత్తి అయి చర్మానికి తగిలిన గాయాలు త్వరగా మానిపోతాయి. ఇక స్కిన్‌టోన్‌కు తిరుగి ఉండదు. సిట్రస్ ఉండే పండ్లు నిమ్మ, నారింజ, బెర్రీలోనే సి విటమిన్ ఉంటుంది. వీటితోపాటు కొత్తిమీర, రెడ్ పెప్పర్, బ్రోకోలీ లాంటి వాటిలో సి విటమిన్ అధికశాతం ఉంటుంది. ❑

**తోటపని మానసికా రోగ్యాన్ని పెంపొందిస్తుందని ఓ అధ్యయనం తేల్చింది. మొక్కల పెంపకమే అలవాటు లేని వారిని ఎంపిక చేసిమరీ చేపట్టారీ పరిశోధన. దీని వల్ల వీరంతా ఒత్తిడికి దూరమైనట్లు గుర్తించారు. ఫ్లోరిడా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జరిగిన ఈ అధ్యయనంలో ఏం తేలిందంటే..**



# తోటపని దివ్యౌషధం..

తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతున్నవారు. పలు రకాల సవాళ్లను ఎదుర్కొన్న వారిపై చేసిన ఈ అధ్యయనంలో తోటపనితో వారిలో ఆందోళన, ఒత్తిడి దూరమయ్యాయని గుర్తించారు. ఈ సారి తోటపనివైపు అసలు కన్నెత్తని 26-49 వయోవర్గం నుంచి కొందరిని ఎంపిక చేశారు. వీరంతా పొగాకు. మత్తుపదార్థాల వినియోగం, ఆందోళన, ఒత్తిడి వంటి వాటికి చికిత్సలు పొందుతున్నారు. మానిసికపరమైన చికిత్సలు అందుకుంటున్న వీరిని రెండు గ్రూపులుగా విభజించారు. ఒక గ్రూపును తోటపని నేర్చుకోవడానికి, మిగతా వారిని ఆర్ట్‌లో శిక్షణకు కేటాయించారు. ఈ శిక్షణా తరగతుల్లో వీరందరినీ కొత్త ఆలోచనలను చెప్పడం, సృజనాత్మకతను ప్రదర్శించడం నుంచి ప్రణాళికాబద్ధంగా పని చేసేలా ప్రోత్సహించారు. వారానికి రెండుసార్లుగా, నాలుగు వారాల పాటు ఈ మహిళలందరూ తరగతులకు హాజరయ్యారు వీరి ప్రవర్తనను కూలంకషంగా పరిశీలించడమే కాకుండా వైద్య పరీక్షల ఆధారంగా కూడా వీరి మానసికస్థితిని అంచనా వేశారు.

**తగ్గింది..** తోటపనిలో ఉన్నవారు ఆయా మొక్క బట్టి పెంచే విధానం, విత్తనాలు నాటడం, రెండు రకాల మొక్కలను అంటుకట్టడం, తినదగ్గ మొక్కలను రుచి చూడటం వంటివాటిలో ఉత్సాహంగా కనిపించారు. ఆసక్తి ఉన్న మహిళలు పేపర్, ప్రింట్ మేకింగ్, చిత్రలేఖనం వంటి కళల్లో నైపుణ్యాలను నేర్చుకున్నారు. శిక్షణ ముగిసిన తర్వాత వీరందరిలో ఆందోళన, కుంగుబాటు, ఒత్తిడి, మానసిక స్థితిని పరిశీలించగా, ఇందులో కళలను సాధన చేసిన వారి కన్నా తోట పని చేసిన వారిలో ఒత్తిడి, ఆందోళన వంటివి బాగా తగ్గినట్టు గుర్తించారు. తోటపనిలో మానసికారోగ్యం పెంపొందుతుందని, దీన్నే 'థెరప్యూటిక్ హార్టికల్చర్'గా 19వ శతాబ్దం నుంచి పిలుస్తున్నారని అధ్యయనవేత్తలు చెబుతున్నారు. అంతేకాదు. ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొన్నవారంతా ఇకపై తామ తోట పెంపకాన్ని ప్రారంభించనున్నామని, దీన్నే తమ మనసుకు చికిత్సగా భావిస్తామని చెప్పడం విశేషం. ❑

## ఆధ్యాత్మికం


# సిరులిచ్చే తల్లి లక్ష్మీదేవి

**శ్రావణ మాసంలో** వచ్చే వరలక్ష్మీ వ్రతం ఎంతో వైశిష్ట్యంమైనది. ప్రాముఖ్యమైనది శ్రామణ మాసంలో వచ్చే తొలి శుక్రవారం ఈ పండుగ రావడం విశేషం. వరలక్ష్మి వ్రతం కుల, మతాలకు అతీతంగా జరిగే పండుగ స్త్రీలు సంతోషంతో, ఆనందంగా జరుపుకునే పండుగ ఆ రోజు తలంటు పోసుకొని శుచిగా ఉండాలి. పూజ భక్తి శ్రద్ధలతో చేయాలి లక్ష్మీదేవి పటంకరు కాని, ప్రతిమకు కాని అలంకరణ చేయాలి రక రకాల పూలతో అలంకరించాలి మంచి సువాసన వెదజల్లే అగరుబత్తులు వెలిగించడం వల్ల ఆ ఇంటికి రకాల పూలతో అలంకరించాలి మంచి సువాసన వెదజల్లే ఆగరుబత్తులు వెలిగించడం వల్ల ఆ ఇంటికి శుభం జరుగుతుంది. సువాసనల మాదిరే ఆ గృహం కొత్త శోభను సంతరించుకుంటుంది. నైవేద్యం ఏదయినా పెట్టవచ్చు. కొంతమంది బ్రాహ్మణులతో పూజ చేయించుకుంటే కొంత మంది స్త్రీలు స్వయంగా చేసుకుంటారు. ఎవరు ఏలా చేసినా విశేష ఫలితం ఉంటుంది. సాయంత్రం స్త్రీలను పేరంటానికి పిలిచి వాయునాలు సమర్పించుకుంటారు. కొందరు స్త్రీలు తెలిసిన వారి గృహాలకే వెళ్లి వస్తుంటారు. ఇలా చేయడంలో బాంధవ్యాలు మెరుగుపడతాయి. మనం ఉంటున్న వీధిలో ఏ కులం, మతం వారున్న వారి ఇంటికి వెళ్లి బొట్టు పెట్టి ఫలం, పత్రం ఇవ్వాలి. శ్రీమంతులైతే చీర, జాకెట్టు ఇచ్చే సంప్రదాయం కూడ ఉంది. వెళ్లిన ప్రతి గృహానికి బొట్టు పెడితే ఆ గృహంలో ఉన్న వారికి సర్వ విధాలా మేలు జరుగుతుంది. వ్యాధులు నయమవుతాయి. ఇక్కడ మతాలు పరిగణనలోకి తీసుకోకుండా స్త్రీలను అందరూ గౌరవించాలి. ఒక స్త్రీ ఒక గృహంలో అడుగు పెట్టింది అంటే ఆ గృహ మొత్తానికి శుభం కలుగుతుంది. గృహంలో అడుగు పెట్టిన స్త్రీల ఆత్మలోనే ఆ గృహస్తుల కోసం, వారి ఆరోగ్యం కోసం, వారి ఆర్థిక అవసరం కోసం మనసులోనే లక్ష్మీదేవిని ప్రార్థిస్తుంది. ఇది ప్రతి స్త్రీల చేయవలసిన విధి. వరలక్ష్మి వ్రతం చేసిన స్త్రీ ఏ గృహానికి వెళ్లినా సాదరంగా ఆహ్వానించాలి. అలా చేస్తే ఆయా గృహాలకు మేలు. వరలక్ష్మి అంటేనే కోరిన వారాలిచ్చి, సిరులిచ్చే తల్లి. అందుకే ప్రతి శుక్రవారం లక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో పూజించాలి. సేవించాలి. సిరులిచ్చే లక్ష్మీ ప్రతి గృహంలో సిరులు వెదజల్లును గాక ప్రతి గృహం ఆనందంతో విలసిల్లునుగాక.

**- కనుమ ఎల్లారెడ్డి.**

# భారత్‌లో పెట్టుబడులకు విదేశీ కంపెనీల ఆసక్తి

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** చైనా స్థిరాస్తి సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోంది. మరోవైపు అగ్రరాజ్యం అమెరికా ద్రవ్యోల్బణంతో సతమతమవుతోంది. ఐరోపా దేశాలు ఉక్రెయిన్-రష్యా యుద్ధంతో ఉక్కిరి బిక్కిరవుతున్నాయి. వీటన్నింటితో పోలిస్తే భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం స్థిరంగా ముందుకు సాగుతోంది. అధిక ధరలు ఇక్కడా ఇబ్బందిపెడుతున్నప్పటికీ, ఇతర దేశాలతో పోలిస్తే కొంత అదుపులోనే ఉన్నాయని చెప్పాలి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 8 శాతం వృద్ధి రేటుతో ప్రపంచంలో భారత్ అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా నిలువనున్నట్లు ఇప్పటికే పలు కీలక సంస్థలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు భారత్‌లో తమ పెట్టుబడులను మరింత విస్తరించేందుకు సిద్ధమయ్యాయి. గూగుల్ ప్రముఖ టెలికం సంస్థ భారతీ ఎయిర్‌టెల్‌లో టెక్ దిగ్గజం గూగుల్ ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. దాదాపు 130 కోట్ల జనాభా ఉన్న భారత్‌లో తమ పెట్టుబడులను మరింత విస్తరించేందుకు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. అమెరికాకు చెందిన ప్రముఖ పెట్టుబడుల సంస్థ బ్లాక్‌స్టోన్ భారత అంకుర సంస్థల్లో పెట్టిన పెట్టుబడులపై భారీ ఎత్తున లాభాలు ఆర్జించింది. దీంతో ఈ కంపెనీ మన దేశంలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని




యోచిస్తోంది. భారత దేశంలో గతంలో పెట్టిన 25 బిలియన్ డాలర్ల పెట్టుబడి విలువ ప్రస్తుతం 50 బిలియన్ డాలర్లకు చేరింది. గత దశాబ్ద కాలంలో ఈ కంపెనీ దేశంలోకి 22 బిలియన్ డాలర్ల పెట్టుబడులను మళ్లించింది. భారత విమానయాన రంగం ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన వృద్ధిని నమోదు చేస్తోంది. దీంతో దీన్ని అవకాశంగా మార్చుకునేందుకు అంతర్జాతీయ దిగ్గజ విమాన తయారీ కంపెనీలైన ఎయిర్‌బస్, బోయింగ్ పోటీ పడుతున్నాయి. మైక్రోసాఫ్ట్ కూడా భారత్‌లో పెట్టుబడులకు ఆసక్తి కనబరుస్తోంది. హైదరాబాద్‌లో అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు కంపెనీ 15 వేల కోట్ల రూపాయలు ఇన్వెస్ట్ చేయడానికి సిద్ధమైంది. ఐటి రంగంలో అమెరికా వెబ్ సర్వీసెస్ తర్వాత భారత్‌లోకి వచ్చిన అతిపెద్ద ఎఫ్‌డిఐ ఇదే కావడం విశేషం. వరుసగా మూడేళ్ల నుంచి గణనీయ వృద్ధిని నమోదు చేస్తున్న క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ ఒరాకిల్ భారత్‌లో మరింత విస్తరించేందుకు పావులు కదుపుతోంది.

# 5జి విస్తరణకు మరింత జాప్యం

**ముంబై, ఆగస్టు 2:** దేశ వ్యాప్తంగా 5జి సేవలు అక్టోబర్ నుంచి మొదలు కానున్నాయి. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, పుణె, జామ్ నగర్, హైదరాబాద్ తదితర పట్టణాల్లో తొలుత 5జి సేవలు ప్రారంభమవుతాయి. కానీ 4జి మాదిరిగా దేశవ్యాప్తంగా 5జి కవరేజీ రావాలంటే మరో రెండేళ్లు ఓపిక పట్టాల్సిందే. టెలికం కంపెనీలు 5జి కోసం తాజాగా స్పెక్ట్రమ్ వేలంలో పాల్గొన్నాయి. వీటికి ఈ నెలలోనే స్పెక్ట్రమ్ కేటాయిస్తారు. దీంతో కంపెనీలు తగిన ఏర్పాట్లు, సన్నాహాలు చేసుకోవాల్సి ఉంటుంది. దేశవ్యాప్తంగా ప్రస్తుత టవర్లలో 5జి పరికరాలు అమర్చుకోవాలి. కనుక ఇదంతా జరిగేందుకు ఎంత లేదన్నా రెండేళ్లు పడుతుంది. రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ ఇప్పటికే ముంబై, ఢిల్లీ, జామ్ నగర్, చెన్నై, బెంగళూరు నగరాల్లో 5జి సేవలను పరీక్షించి చూసింది. కనుక ముందుగా ఈ నగరాల్లో సేవలు మొదలు పెట్టనుంది. భారతీఎయిర్‌టెల్ తొలిదశలో అన్ని ముఖ్య నగరాల్లో 5జి సేవలు ప్రారంభించనుంది. తాజా



వేలంలో వొడాఫోన్ ఐడియా నుంచి 5జి స్పెక్ట్రమ్ కొనుగోళ్లు తక్కువగానే ఉన్నాయి. 4జి మాదిరే 5జి సేవలను దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో అందుబాటులోకి తీసుకొస్తామని జియో ప్రకటించింది. 5జి స్పెక్ట్రమ్ కోసం జియో 88 వేల కోట్ల రూపాయలు, ఎయిర్ టెల్ 43 వేల కోట్ల రూపాయలు, వొడాఫోన్ 18,800 కోట్ల రూపాయలు చెల్లించనున్నాయి.

# కస్టమర్లకు టెల్కోలు రీఛార్జ్ షాక్ !

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** దేశీయంగా అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్ సేవల కోసం జరిగిన 5జి స్పెక్ట్రమ్ వేలం ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో టెలికం కంపెనీలు మరోసారి ప్రస్తుత టారిఫ్ ధరలను పెంచవచ్చని పరిశ్రమ విశ్లేషకులు భావిస్తున్నారు. స్పెక్ట్రమ్ కోసం గణనీయమైన పెట్టుబడులు పెట్టిన కంపెనీలు, 5జి ప్రీమియం అవసరమని భావిస్తున్నట్లు నోమురా అంచనా వేసింది. నిజానికి దేశీయ టెలికం కంపెనీలు 4జి ప్లాన్‌లపై ఎక్కువ ప్రీమియం వసూలు చేయలేదు. దీంతో అధిక వేగవంతమైన ఇంటర్నెట్ ఆఫర్ చేస్తుండడం, దీనికి తోడు 5జి కోసం ప్రీమియం వినియోగదారుల నుంచి డిమాండ్ ఉంటుంది కాబట్టి 5జి సేవలపై ఎక్కువ ప్రీమియం వసూలు చేసే అవకాశం ఉంది. 5జి సేవల విషయంలో ధరల వ్యత్యాసాన్ని కొనసాగించవచ్చు. సాధారణంగా 5జి సేవల వినియోగం 4జి టారిఫ్‌ల ప్రీమియంపై ఆధారపడి ఉంటాయి. 2019 డిసెంబర్, 2021 నవంబర్‌లలో రెండు సార్లు భారీగా టారిఫ్ పెంపు నిర్ణయం తీసుకున్న కంపెనీలు 5జి సేవల ధరలను నిర్ణయించే ముందు మరోసారి పెంపు నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో 4జి సేవలపై మరో రౌండ్ ఛార్జీల పెంపు ఉంటుందనే అంచనాలున్నాయని క్రిసిల్ రేటింగ్స్ సీనియర్ డైరెక్టర్ మనీష్ గుప్తా అన్నారు. స్పెక్ట్రమ్ ప్రక్రియ అనంతరం టెలికం కంపెనీలు తమ మొత్తం సబ్‌స్క్రైబర్ బేస్‌పై 4 శాతం పెంపు లేదా, రోజుకు 1.5 జిబి 4జి ప్లాన్లపై 30 శాతం



ధరలను బట్టే కంపెనీల సగటు వినియోగదారు ఆదాయం మెరుగుపడుతుంది. ఈ కారణంగానే ప్రస్తుతం మరో పెంపు నిర్ణయానికి కంపెనీలు సిద్ధమవొచ్చని నోమురా తన నివేదికలో వెల్లడించింది.

# ప్యాసింజర్ వాహనాల సేల్స్ రయ్..రయ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** గడచిన యేడాదిన్నర కాలంలో భారత వాహన పరిశ్రమకు అతిపెద్ద సవాలుగా ఉన్న విడి పరికరాల సరఫరా మెరుగుపడడంతో ఈ యేడాది జులైలో ప్యాసింజర్ వాహనాలు రికార్డు స్థాయిలో



అమ్ముడయ్యాయి. జులైలో 3,42,300 ప్యాసింజర్ వాహనాల హోల్‌సేల్ అమ్మకాలు నమోదయ్యాయి. ఇది గత యేడాది కంటే 16 శాతం పెరిగింది. ఇందులో అత్యధికంగా అతిపెద్ద ప్యాసింజర్ కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి 1,42,850 యూనిట్లను విక్రయించింది. ఇది గత యేడాది కంటే 7 శాతం అధికం. కొన్ని విడిభాగాల కొరత వల్ల ఉత్పత్తిని ఒత్తిడి కనబడిందని, దానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని కంపెనీ తెలిపింది.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | | (Rs. Per Kg) |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 80 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 102 |
| విత్ స్కిన్ | (with skin) | 148 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 168 |

# వాణిజ్యం

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం నుంచి నష్టాల్లో చలించిన సూచీలు చివరి గంటన్నర ముందు లాభాల్లోకి మళ్లినా, మళ్లీ కొనుగోళ్లతో వాటిని నిలబెట్టుకున్నారు. దీంతో చివరకు సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. ఇటీవల భారీ లాభాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు మంగళవారం లాభాల స్వీకరణకు మొగ్గుచూపారు. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లలోనూ ఇదే తీరు కనిపించింది. వీటితో పాటు తైవాన్‌పై అమెరికా, చైనా మాటల యుద్ధం కొత్త భౌగోళిక రాజకీయ వివాదానికి తెరతీసే అవకాశం ఉందన్న విశ్లేషకులు వెలువడుతున్నాయి. సెన్సెక్స్ ఉదయం 58,049.02 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 20.86 పాయింట్లు లాభపడి 58,136.36పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 17,310.15 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 5.40 పాయింట్లు పుంజుకొని 17,345.45పాయింట్ల వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, ఎన్‌టిపిసి, మారుతి సుజుకి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, హిందుస్థాన్ యూని లీవర్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టాటా స్టీల్, భారతీఎయిర్‌టెల్, ఐసిఐసిఐ బ్యాంకు, డాక్టర్ రెడ్డీస్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఎస్ బ్యాంకు షేర్లు వరుసగా రెండోరోజూ కొనసాగింది. అంతర్జాతీయ ప్రముఖసంస్థల నుంచిఈకంపెనీ పెద్దఎత్తున నిధులు సేకరించనుండడమే దీనికి కారణంగా చెప్పవచ్చు.



# తగ్గనున్న విమాన ఛార్జీలు

**ముంబై, ఆగస్టు 2:** విమానంలో ప్రయాణించే ప్రయాణికులకు ప్రభుత్వం నుంచి త్వరలో గుడ్‌న్యూస్ అందనుంది. దేశంలో విమాన ఇంధనం ధరను 12 శాతం తగ్గించినట్లు సమాచారం. ఫలితంగా రానున్న రోజుల్లో తక్కువ ధరకే విమాన సర్వీసులకు అవకాశం ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. విమానయాన సంస్థలు ఎప్పుడైనా ఛార్జీల తగ్గింపును ప్రకటించవచ్చని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధర పతనం కావడంతో ఈ ధర తగ్గింది. అంతకుముందు అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరగడంతో ఎటిఎఫ్ ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఆ తర్వాత చమురు మార్కెటింగ్ కంపెనీల నుంచి విమాన ఇంధనం అంటే ఎటిఎఫ్ కొనుగోలు చేయడానికి అంతర్జాతీయ విమానాలను నడుపుతున్న దేశీయ విమానయాన సంస్థలకు ప్రభుత్వం 11 శాతం ప్రాథమిక ఎక్సైజ్ సుంకం నుంచి ఉపశమనం కల్పించింది. ఢిల్లీలో ఎటిఎఫ్ ధర కిలోకు 16,232.36 రూపాయలు లేదా 11.75 శాతం తగ్గి 121,915.57 రూపాయలకు చేరుకుంది. ఎటిఎఫ్ రేట్ల తగ్గింపు తర్వాత విమాన ఛార్జీలు తగ్గుతాయన్న అంచనాలు పెరిగాయి.



# 27నుంచి దుబాయ్‌లో ఆసియా కప్‌టోర్నీ

**దుబాయ్:** నాలుగేళ్లుగా ఎప్పుడువస్తుందా అని ఎదురుచూస్తున్న ఆసియాకప్ 2022 షెడ్యూల్ విడుదలయింది. టి20 ఫార్మాట్‌లో జరగనున్న ఈటోర్నీ మ్యాచ్ వివరాలను ఆసియా క్రికెట్‌కౌన్సిల్ మంగళవారం ప్రకటించింది. ఈనెల27 నుంచి సెప్టెంబరు 11వరకూ ఈ టోర్నీ జరుగుతుంది. దుబాయ్‌వేదికగానే జరుగుతుంది. మ్యాచ్‌లన్నీ భారత కాలమానం ప్రకారం రాత్రి7.30 గంటలకు ప్రారంభం అవుతాయి. భారత్ తమ తొలి మ్యాచ్‌ను చిరకాలప్రత్యర్థి పాకిస్థాన్‌తో ఈనెల28 ఆదివారం ఆడుతుంది. రెండోమ్యాచ్‌ను క్వాలిఫయర్ జట్టుతో 31న ఆడుతుంది. సెప్టెంబరు3న సూపర్4 మ్యాచ్‌లు ప్రారంభం అవుతాయి. ఫైనల్ సెప్టెంబరు 11న దుబాయ్ వేదికగా జరుగుతుంది. మొత్తం ఆరుజట్లు పాల్గొనే ఈ టోర్నీలోభారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌జట్లు అర్హతసాధించాయి. ఆరోబెర్త్‌కోసం హాంకాంగ్, సింగపూర్, కువైట్, యుఎఇలు క్వాలిఫికేషన్‌రౌండ్‌లో పోటీపడతాయి. ఈ షెడ్యూలును ముందు శ్రీలంకలో నిర్వహించాల్సి ఉన్నప్పటికీ అక్కడిపరిస్థితుల దృష్ట్యా యుఎఇకి మార్చేసారు. టి20 ప్రపంచకప్‌కు ముందు మినీ వరల్డ్‌కప్‌గా సాగనున్న ఈ టోర్నీపై భారీ అంచనా లున్నాయి. 2016తోపాటు 2018లో కూడా భారత జట్టే ఆసియా కప్ విజేతగా నిలిచింది.

# కామన్వెల్త్‌లో ఆసీస్ స్విమ్మర్‌కు 12 పసిడిపతకాలు

**బర్మింగ్‌హామ్:** టోక్యో ఒలింపిక్స్‌లో ఏడుపతకాలు సాధించిన ఆసీస్ స్విమర్ ఎమ్మా మెక్‌కీన్ 2022 కామన్వెల్త్‌గేమ్స్‌లో సత్తా చూపిస్తోంది. గేమ్స్ ఎనిమిది ఈవెంట్లలో ఆమె పతకాలుజోరు కొనసాగిస్తోంది. కామన్‌వెల్త్‌గేమ్స్ 2024లో పారిస్‌లో జరగబోయే ఒలింపిక్స్‌కు ఉపయోగపడతాయని చెపుతోంది. ఆల్‌టైమ్‌లో అత్యంత విజయంతవమైన కామన్వెల్త్ అథ్లెట్‌గా మెక్‌కీన్ నిలిచింది. మహిళల 50 మీటర్ల ఫ్రీస్టైల్‌లో ఆసీస్ స్విప్‌కు నాయకత్వం వహించి రికార్డుస్థాయిలో 12వ బంగారుపతకం సాధించింది. అంతకుముందు ఆసీస్‌కు చెందిన ఇయాన్‌థోర్ప్,సూసీ ఓనీల్, లీసెల్‌జోన్స్, పదిగోల్డ్‌మెడల్స్‌కంటే మరో రెండు బంగారుపతకాలుసాధించి మెక్‌కీన్ రికార్డుసాధించింది. తొలుత మిక్స్‌డ్4 వందమీటర్ల ఫ్రీస్టైల్‌లో గోల్డ్‌సాధించి తర్వాత ఫ్రిస్టైల్ రిలేలోను గోల్డ్‌మెడల్స్‌సాధించింది. తర్వాత 50 మీటర్ల గోల్డ్ రాబట్టింది. తాజాగా 50 మీటర్ల బట్టర్‌ఫ్లైలోకూడా విజయం సాధించింది., కామన్‌వెల్త్‌క్రీడల కెరీర్‌లో తన 17వ పతకం ఆమె ముద్దాడింది. కామన్వెల్త్‌లో అత్యధిక పతకాలు సాధించిన నాలుగో అథ్లెట్‌గా కొనసాగింది. ఆసీస్ షూటర్ ఫిలిప్ ఆడమ్స్, ఇంగ్లీష్ షూటర్‌మిక్‌గాల్ట్, దక్షిణాఫ్రికా స్విమ్మర్ చాడ్‌లే క్లోస్ 18 పతకాలతో అత్యధిక పతకాల లిస్టులో తొలిస్థానంలో ఉన్నారు.






## భారత్ ఖాతాలో నాలుగో పసిడి

# లాన్‌బౌల్స్‌లో భారత్‌కు స్వర్ణం

**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్‌కు నాలుగో పసిడిపతకం దక్కింది. మహిళల లాన్‌బౌల్స్ ఈవెంట్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికా జట్టుతో తలపడిన భారత మహిళల టీమ్ 17:10 తేడాతో విజయం సాధించింది. కామన్వెల్త్‌గేమ్స్ చరిత్రలో భారత్‌కి లాన్‌బౌల్స్‌లో పసిడిపతకం రావడం ఇదే తొలిసారి.మహిళల ఫోర్ టీమ్‌లోని పింకీ, రూపారాణి, నయన్ మోని, లవ్లీచోబీ ఈరోజు ఫైనల్‌లో మంచిఆటతీరుచూపించారు. ఎండ్7 టైమ్‌కే భారత్ 8:2 తో ఆధిక్యంలోకి వచ్చింది. తర్వాత అనూహ్యంగా తడబడింది.

దాంతో ఎండ్ 12కి వచ్చేసరికి 10:10తో స్కోర్లను రెండుజట్లు సమం చేసాయి. ఆజట్టుపుంజుకున్న తీరుతో కాసేపుభారత శిబిరంలోనూ కంగారు కనిపించింది. అయితే చివరిలో భారత్‌టీమ్ పుంజుకుంది. దక్షిణాఫ్రికా తేరుకునేలోపే 17:10తో పసిడిని చేతపట్టేసింది. ఏమాత్రం అంచనాలు లేకుండా పెద్దగా ఎవ్వరికీ పరిచయంలేని ఈ ఈవెంట్‌లో అంచనాలకుమించి భారత్ లాన్‌బౌల్స్‌టీమ్ మూడుసార్లు ఛాంపియన్ అయిన దక్షిణాఫ్రికాను మట్టికరిపించింది. చివరి మూడు రౌండ్లలో భారత జట్టు ఊహించని విధంగా కమ్‌బ్యాక్ అయింది. 13 ఎండ్స్‌ముగిసే సమయానికి 15:10తో చివరి ఎండ్‌ని 17:10 తేడాతోముగించి లాన్‌బౌల్స్‌లో చరిత్ర సృష్టించింది. ఈవిజయంతో భారత్ కాతాలో పది పతకాలు చేరాయి.

వీటిలో నాలుగు స్వర్ణాలు మూడు రజతాలు, మూడు కాంస్యపతకాలున్నాయి. ఇతర ఈవెంట్లలో భారత్‌కు మిశ్రమ ఫలితాలు వచ్చాయి. స్విమ్మింగ్‌లో భారత స్విమ్మర్లు అద్వైత్‌పాగే, కుసాగ్రరావత్‌లకు 1500 మీటర్ల ఈవెంట్‌లో ఫైనల్‌కి అర్హతసాధించారు. అద్వైత్‌ఏడోస్థానంలో నిలిస్తే కుషాగ్ర 8వ స్థానంలోనిలిచాడు. మహిళల షార్ట్‌పుట్‌లో మన్‌ప్రీత్‌కౌర్ 16.78 మీటర్లు దూరం విసిరి ఏడోస్థానంలో నిలిచి ఫైనల్‌కు వెళ్లింది. పురుషుల లాంగ్‌జంప్‌లో పోటీపడిన మహ్మద్ యాహియా, మురళీ శ్రీశంకర్ 7.68 మీటర్లు జంప్‌చేసి ఫైనల్‌కి అర్హతసాధించారు. టేబుల్‌టెన్నిస్‌లో డిఫెండింగ్ చాంపియన్ హోదాలో కామన్‌వెల్త్‌గేమ్స్‌లో అడుగుపెట్టిన భారత పురుషులజట్టు నైజీరియాపై 3:0 తేడాతో విజయం అందుకుని ఫైనల్‌కు చేరింది.



# భారత్ మహిళా సైక్లిస్ట్‌కు తీవ్రగాయాలు

**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌లో భారత మహిళా సైక్లిస్ట్‌కు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. పోటీల్లో పాల్గొన్న భారత వమిళా సైక్లిస్టు మీనాక్షి తీవ్రంగా గాయపడింది. విషయాల్లోకి వెళితేగేమ్స్‌లోభాగంగా సోమవారం సైక్లింగ్‌లో పది కిలోమీటర్లు స్క్రాచ్ రేసు జరిగింది. ఈ పోటీల్లో భారత్‌నుంచి మహిళా సైక్లిస్ట్ మీనాక్షి పాల్గొంది. పోటీప్రారంభం అయిన కాసేపటికే ఈ మీనాక్షి సైకిల్‌పైనుంచి జారిపడి ట్రాక్ అంచుకుచేరుకుంది. అదేసమయంలో న్యూజిలాండ్‌కు చెందిన బ్రయోనీ బోథా సైకిల్ వేగంగా మీనాక్షిపైకి దూసుకువెళ్లింది. దీనితో బోథాకూడా సైకిల్‌పైనుంచి కిందపడిపోయింది ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని రైడర్‌లిద్దరినీ పోటీనుంచి తప్పించారు. మీనాక్షిని అక్కడినుంచి చస్ట్రెచర్‌పై తీసుకెళ్లారు. ఈవెంట్‌లో ఇంగ్లండ్‌కు చెందిన లారా కెన్నీ స్వర్ణపతకం గెలుచుకుంది. మీనాక్షి ప్రమాదానికి గురైన దృశ్యాలు ఇపుడు సోషల్ మీడియాలో హల్‌చల్‌చేసాయి.

IIFL HOME LOAN
iiflhomeloans.com

IIFL గృహ మరియు స్థిరాస్థులపై ఋణాలు కేవలం 25 నిమిషాలలో*!

100% డిజిటల్ ప్రోసెస్
సులభమైన వాయిదాలు




QR కోడ్‌ని స్కాన్ చేయండి లేదా మిస్డ్ కాల్ ఇవ్వండి!

08033094041

*నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయి IIFL హోమ్ ఫైనాన్స్ యొక్క స్వంత అభీష్టానుసారం రుణం

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.